సాహితి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
4-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 32, పేజీలు : 10+4 వెల : 6.50

మేఘాలయ సిఎంగా మరోసారి సంగ్మా 5లో

సమస్యలపై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం: ఆస్కార్ రావు 6లో

# ఎపికి పెట్టుబడుల వరద



## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..
### -లండన్‌లో రాహుల్

**లండన్,మార్చి 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తాను ఇటీవల చేపట్టిన భారత్‌జోడో యాత్రలో ఎదురైన ఓ అనుభవం గురించి సంచలన వ్యాఖ్యలుచేశారు. కాశ్మీర్‌లో పర్యటిస్తున్నపుడు తనకు ఉగ్రవాదులు ఎదురయ్యారని రాహుల్ వెల్లడించారు. 'ఆ సమయంలో వారు నన్ను వారు చంపేసేవారే.. కానీ, అలా చేయలేదు' అన్నారు. లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో '21వ శాతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై ప్రసంగిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర జమ్మూకాశ్మీర్‌లో సాగుతున్నపుడు ఎదురైన పరిస్థితులను రాహుల్ గుర్తు చేసుకున్నారు. 'ఆ ప్రాంతంలో ఉగ్రదాడులు జరిగే ముప్పు ఉందని, అక్కడ పాదయాత్ర చేయొద్దని భద్రతా సిబ్బంది నాకు చెప్పారు. కానీ, నేను మా పార్టీవాళ్లతో మాట్లాడి.. యాత్రలో ముందుకెళ్లేందుకే నిశ్చయించుకున్నా.. అలా నడుస్తున్నపుడు..ఒకసారి ఓ గుర్తు తెలియని వ్యక్తి నా దగ్గరకు వచ్చి నాతో మాట్లాడాలని చెప్పాడు. కాంగ్రెస్ నేతలు నిజంగానే జమ్మూకాశ్మీర్‌కు వచ్చి ఇక్కడి ప్రజల కష్టాలు తెలుసుకోవాలనుకుంటున్నారా.? అని అడిగాడు. ఆ తర్వాత కొంతసేపటికి ఆ వ్యక్తి.. కాస్త దూరంగా ఉన్న కొంతమందిని చూపిస్తూ 'వాళ్లంతా ఉగ్రవాదులు' అని చెప్పాడు. ఆ సమయంలో నేను నిజంగానే సమస్యల్లో ఉన్నానేమో అనిపించింది. ఎందుకంటే అలాంటి పరిస్థితుల్లో ఉగ్రవాదులు నన్ను చంపేసేవారే. కానీ, అలా చేయలేదు. వినడానికి ఉన్న శక్తి అది అని రాహుల్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు వినడానికి ≫2



శుక్రవారం మచిలీపట్నంలో జరిగిన బచ్చుల అంత్యక్రియల్లో పాడె మోస్తున్న చంద్రబాబు, అచ్చెన్న

## ముగిసిన బచ్చుల అంత్యక్రియలు 3లో

### మాజీ మంత్రి నారాయణ దంపతులను
## ఇంటి దగ్గరే విచారించాలి
### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పొంగూరు నారాయణపై నమోదైన అమరావతి ప్రాంత మాస్టర్ ప్లాన్, ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) అలైన్‌మెంట్ కేసు విచారణలో హైకోర్టు కీలకాదేశాలు జారీ చేసింది. నారాయణను, ఆయన భార్య రమాదేవితోపాటు నారాయణ విద్యాసంస్థల ఉద్యోగి ప్రమీలను ఇంటి దగ్గరే విచారించాలని న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అవతవకలకు పాల్పడ్డారని నారాయణ, మరికొందరిపై సీఐడీ కేసులు నమోదు చేసింది. ఇందుకు సంబంధించి నారాయణ, ఆయన భార్య రమాదేవి, విద్యాసంస్థల ≫2



## ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత 3లో

### రూ.13లక్షల కోట్లతో 340 ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనలు
### 6 లక్షలమందికి ఉపాధి అవకాశాలు
### ఎపి అభివృద్ధిలో భాగస్వామి అవుతామన్న ముఖేష్ అంబానీ
### గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ ఘనంగా ఆరంభం



శుక్రవారం విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీతో కలిసి ప్రారంభిస్తున్న సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖ వేదికగా ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్) ప్రారంభమైంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సదస్సును ప్రారంభించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు వాణిజ్య ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబాని, జీఎంఆర్ గ్రూపు అధినేత జి.మల్లికార్జునరావు, సయంట అధినేత మోహన్‌రెడ్డి, ఆదానీ పోర్ట్స్ సీఈవో కరణ్ ఆదానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం, బిర్లా, టాటా గ్రూపు ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ కృష్ణ ఎల్ల, ఎండీ సుచిత్ర ఎల్ల సదస్సుకు హాజరయ్యారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రారంభోత్సవ కార్యక్రమం, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు చర్చాగోష్టులు జరిగాయి. వివిధ రంగాలలో పెట్టుబడి అవకాశాలపై వీరు చర్చించారు. సాయంత్రం 6 గంటలకు బీచ్‌రోడ్డులోని ఎంజీఎం మైదానంలో అతిధులకు రాష్ట్ర ప్రభుత్వం విందు ఏర్పాటు చేసింది. శనివారం ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సదస్సు ముగియనుంది. శుక్రవారం కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని తద్వారా 20 కీలక రంగాలలో లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ముందుగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, కరణ్ ఆదానీ, జీఎంఆర్ ప్రీతారెడ్డి తదిత రులతో కలిసిజ్యోతి ప్రజ్వలనచేసి సమ్మిట్ ప్రారంభించారు. ≫2

### 6 లేన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు గడ్కరీ ఆమోదం

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల సహకరింస్తుందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. నేడు నీరు విద్యుత్ రవాణా కమ్యూనికేషన్ అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తోందన్నారు అదే సమయంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగమిస్తున్నందుకు సంతోషంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మాట్లాడుతూ చాలా కాలంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి 6 లైన్ల వైజాగ్ పోర్ట్ హైవేకు సంబంధించి ఒక ముఖ్యమైన డిమాండ్ నా ముందు ఉంచారు. ఈ రహదారి 55 కిలోమీటర్ల మేర ఉంటుంది. ఖర్చు రూ.6300 కోట్లు అంచనా, అని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేస్తున్నట్లు సభా సమక్షంలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తన సహకారాన్ని అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# విశాఖ నుంచే పాలన!
### బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భావం: గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం జగన్

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్ :** విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా మారుతోందని, ఇక్కడ బలమైన ఆర్థిక కేంద్రం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 సదస్సులో ప్రారంభ ఉపన్యాసం ఇస్తూ పరిశ్రమల స్థాపనకు భౌగోళికంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇక్కడి నుంచే పరిపాలన జరగడంవల్ల మరింత అభివృద్ధి సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు యూనిట్లు పోర్టు ఆధారిత మౌళిక సదుపాయాలు, మెడిటెక్ జోన్, టూరిస్ట్ హాట్ స్పాట్‌లో విశాఖపట్నం దేశంలోనే అత్యంత బలమైన ఆర్థిక కేంద్రంగా ఆవిర్భవించిందని ఆయన అన్నారు. విశాఖలో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించడం ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. విశాఖపట్నం కేవలం పారిశ్రామిక రంగంలో బలమైన నగరమే కాకుండా ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిదని అన్నారు. ఈ సంవత్సరం ఎంతోకీలకమైందని, సెప్టెంబరు నెలలో ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు అనే లక్ష్యంతో జి 20 సదస్సు నిర్వహి స్తున్నామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో ఈ సదస్సు అధ్యక్ష బాధ్యతలు అత్యంత కీలకంగా మరనున్నాయని ఆయన అన్నారు. మార్చి చివరి వారంలో జరిగే జి 20 వర్కింగ్ కమిటీ సమావేశాలకు విశాఖ నగరం కూడా ఆతిథ్యం ఇస్తుందని ఆయన చెప్పారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యవస్థల్లో భారత్ ఒకటని ఆయన వివరించారు. ఈ దేశం తన సమర్థతను చాటుకుని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అగ్రగమ్య స్థానాల్లో ఒకటిగా ఉద్భవించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధ్యాతను ఇచ్చే ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన నాలుగు ప్రధాన అంశాలు ముడిపడి ఉన్నాయని సిఎం వివరించారు. పర్యావరణ సానుకూలత విధానాలు, ఇండస్ట్రియల్-లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డిజిటలైజేషన్, ఎంటర్‌ప్రైజ్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటికి ఉన్నాయని అన్నారు. డీకార్బొనేషన్ అత్యంత ముఖ్యమైనది, అవసరమైనదని, సాంప్రదాయేతర ఇంధనం దిశగా మార్పు చెందడానికి తమ ప్రభుత్వం అత్యంత శ్రద్ద చూపుతోందని వివరించారు. సాంప్రదాయేతర ఇందన వనరులు ఎపీలో పుష్కలంగా ఉన్నాయని, 82 గిగావాట్ల సాంప్రదాయేతర ఇందనం ఉత్పత్తిని సాధించడానికి రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. సోలార్, విండ్, పంప్‌డ్ స్టోరేజీ విధానాలు సంమిళితంగా పొందడానికి అవకాశాలు ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో ఏపీ ఒకటని ఆయన పేర్కొ ≫2



శుక్రవారం విశాఖ గ్లోబల్ సమ్మిట్ వేదికపై సిఎం జగన్ సమక్షంలో ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న దృశ్యం



## 5న 'పోలవరం'పై కీలక సమావేశం
### ప్రాజెక్టు క్షేత్రం వద్దే భేటీ
### హాజరు కానున్న కేంద్ర జలసంఘం ప్రతినిధులు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగనున్నది. అత్యంత ప్రాధాన్యతతో కూడి అంశాలపై ఈ సమావేశంలో నిర్ణయాలు తీసుకుంటారు. ఈ డ్యాంకు సంబంధించిన పలు కీలకంశాలను సమావేశంలో చర్చిస్తారు. ఆయా అంశాలపై అధ్యయనం చేస్తారు. ఆకృతులకు, ఇతరంశాల్లో సాంకేతికంగా ముందుకు సాగేందుకు నిర్ణయాలు వెలువరించే డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ) ఈ నెల 5వ తేదిన ప్రాజెక్టు క్షేత్రం వద్ద సమావేశం కానుంది. ప్రాజెక్టు అథారిటీ ముఖ్యులు, కేంద్ర జలసంఘం ప్రతినిధులు, జలవిద్యుత్తు పరిశోధన సంస్థ, మట్టి పరిశోధనా కేంద్రం, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చిసెంటర్(ఎస్ఈఆర్‌సీ, చెన్నయి). ఐఐటీ డిల్లీ, తిరుపతి నిపుణులు కుడా వస్తున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంతో ≫7





# 14నుంచి అసెంబ్లీ
### అదేరోజు ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగం: నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మార్చి14న జరుగనున్నాయి, ఈ సమావేశాల్లో తొలి రోజునే శాసనసభ, శాసన మండలిలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఇందుకు సంబంధించి రాజ్‌భవన్‌నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్‌ను జారీ చేసారు. అందుబాటులో ఉన్న సమాచారాన్ని అనుసరించి గవర్నర్ ప్రసంగానికి 15వ తేదీన ధన్యవాద తీర్మానం ప్రవేశపెడతారు. అదే రోజున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గవర్నర్ ప్రసంగంపై మాట్లాడతారు. ఉభయ సభలను 10 నుంచి 12రోజుల్లో ముగించే దిశలో కార్యచరణ రూపొందించారు. సమావేశాల్లో కీలకమైన బడ్జెట్‌ను 17వ తేదిన ప్రవేశపెడతారు. సమావేశాలకు ఉగాది సందర్భంగా మార్చి22న, ఆ మరుసటి దినాన శెలవులను ఇచ్చే అవకాశాలున్నాయి. విశాఖలో మార్చి 28,29 తేదీల్లో జీ-20 సదస్సులు జరుగుతాయి. ఆ దృష్ట్యా అసెంబ్లీ సమావేశాలను వాటి కన్నా ముందుగా ముగించే అవకాశం ఉంది.. ఈ సమావేశాల్లో పరిపాలనా వికేంద్రీకరణ, రాజధానుల ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశంగాని, తీర్మానం చేసే అవకాశంగాని లేదంటున్నారు. ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలో ఉన్నందున, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఆ దిశలో చర్చ అనవసరం అని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అయితే విశాఖపట్టణానికి తాను కార్యనిర్వాహణంశాల పరంగా వెళ్ళడం, తన మజిలీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం వంటి అంశాలపై సీఎం జగన్ ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశాలున్నాయని అధికారపార్టీ నేతలుఅంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 29న పదవీకాలం ముగియనున్న శాసనసభనుంచి ఎన్నికైన ఏడుగురి ఎంఎల్‌సీల పదవి కాలం ముగుస్తుంది. ఈ సమావేశాలు జరుగుతుండగానే ఏడుగురి ఎంపిక కోసం ఎన్నికలు జరుగుతాయంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు సచివాలయ ప్రాంగణంలో సీఎం జగన్ అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.

# పెండింగ్ పెట్టు-'లక్షలు' కొట్టు!

**రిజిస్ట్రేషన్‌శాఖలో అవినీతి అధికారులకు వరం 'ఎనీవేర్'**
**కడపలోనే 1000 డాక్యుమెంట్లు పెండింగ్?**
**అక్రమాలపై సిఎంకు ఫిర్యాదు**
**డిఐజికి నివేదిక పంపిన డిఆర్**

**రాజంపేట అర్బన్, మార్చి 3 ప్రభాతవార్త :** రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపు శాఖలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు బరితెగించిన అవినీతి అధికారులకు వరంగా మారాయి. లోకల్‌గా రిజిస్ట్రేషన్ చేసుకొనేం దుకు కొందరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వ ఖజానాకు గండి పడుతుందనే కారణంతో పాటు అభివృద్ధి చెందిన సాంకేతికత దృష్ట్యా ఎక్కడైనా(ఎనీవేర్) రిజిస్ట్రేషన్ చేసుకొనేలా రూపొందించిన ఆప్షన్ వారి అవినీతికి ప్రధాన దారిగా మారింది. ఎనీవేర్ ఆప్షన్‌లో అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసే సబ్‌రిజిస్ట్రార్‌లు కొందరైతే తమ దగ్గరకు వచ్చిన డాక్యుమెంట్లను వివిధ కారణాలతో పెండింగ్ పెట్టి లక్షలాది రూపాయలు అక్రమార్జనకు పాల్పడేవారు మరికొందరు. రాజంపేటలో ప్రభుత్వ భూములు స్థానికంగా కాకుండా తిరుపతిజిల్లా రేణిగుంటలో రిజిస్ట్రేషన్ జరిగి ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లు సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. కడపలో ఏకంగా అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూమినే రాయచోటిలో కాకుండా కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం సంచలనం సృష్టించింది. బదిలీపై వెళుతూ కూడా బాధ్యతలు స్వీకరించే అధికారికి పెండింగ్ డాక్యుమెంట్లు అప్పగించకుండా వెళుతున్నారంటే వారి ధీమా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల సిఎంకు కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయం వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాయచోటి కలెక్టరేట్‌కు కేటాయించిన ప్రభుత్వ భూములు కడపలో రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు వేసి కొద్దిరోజులకే తిరిగి అక్కడే పోస్టింగ్ ఇవ్వడం రిజిస్ట్రేషన్‌శాఖలోనే రికార్డుగా ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే సిఎంకు అక్రమాలపై ఫిర్యాదు చేసిన వారు వివరించినట్లు సమాచారం. కడపజిల్లాలో 1000కి పైబడి పెండింగ్ డాక్యుమెంట్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నట్లు సమాచారం. అనధికారికంగా పెండింగ్ పెట్టి ఒక్కో డాక్యుమెంట్‌కు లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రమైన కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలోనే ఇలా వందలాది డాక్యుమెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. బదిలీ వేటుతో విజయవాడకు వెళ్లిన సమయంలోనే 190 డాక్యు మెంట్లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన అధికారి ఈ విషయం గ్రహించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే తాను మరలా ఇదే కేంద్రానికి వస్తానని, అందుకే అప్పగించలేదని ఆ అధికారి ఉన్నతాధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పెండింగ్ డాక్యుమెంట్ల సంఖ్యఇంకా కొన్ని వందలకు ≫2

# తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చేరుకునే భక్తులు వేలాదిమంది కొండపై ఒకచోట నుంచి మరో చోటుకి సులభంగా చేరవేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఉచిత ధర్మరథాలను నడుపుతోంది. ఈ ఉచిత బస్సుల వల్ల అత్యధిక శాతం మంది భక్తులు తిరుమలకొండపై జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుంచి జిఎన్‌సి, ఏఎన్‌సి, హెచ్‌విసి, అన్నమయ్యవనం, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఏటిసి, అదనపు ఇఒ కార్యాలయం, వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, చివరకు ఆనందనిలయం సమీపంలోనికి చేరుకునేందుకు వీలుగా ఉచితధర్మరథాలు డీజిల్‌తో నడిచేవి ≫7



# ఎపికి పెట్టుబడుల వరద

≫అనంతరం పారిశ్రామిక వేత్తలను ప్రతినిధులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్టానికి సమ్మిట్ వలన 340 పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇన్వెస్టర్లకు సమ్మిట్‌కు విచ్చేసిన మహా దిగ్గజాలకు ఆయన అభినందనలు తెలిపారు. రాజధానిగా మారనున్న విశాఖలో గ్లోబల్ సమ్మిట్ జరగడం గర్వంగా ఉందన్నారు. కొన్ని ఎంవోయులు శనివారం జరుగుతాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖ చిన్న ఏకనామిక్ హబ్‌గా మారుతుందన్నారు. ఇండియాలో అతి కీలకమైన రాష్ట్రంగా ఏపీ అవతరించిందని ఆయన తెలిపారు.

## పెట్టుబడులకు కారణం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్: మంత్రి అమర్నాథ్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ ఇమేజ్ చూసి వచ్చిన పెట్టుబడులు ఇవి అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట వేదిక వద్ద శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబానీ, ఆదానీ, జిందాల్, ఒబెరాయ్, జిఎంఆర్ కృష్ణ ఎల్లా, భజంగా వంటి పారిశ్రామిక ప్రముఖులు రాష్ట్రంలో పారిశ్రామిక రంగంపై ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను గురించి ఎంత ఆజిటివ్‌గా మాట్లాడారు. తెలుగు ప్రజలంతా చూశారని ఇంతకన్నా ఉదాహారణ ఏముంటుందని ప్రశ్నించారు. కరోనా సమయాన్ని కూడా తట్టుకొని నిర్ణీతసమయాన్ని ముందే ఏ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏ విధంగా చొరవ తీసుకుందో పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు కూడా కళ్ళు ఉండి చూడలేని, నోరు ఉండి మాట్లాడలేని వారికి ఏం చెబుతామని మంత్రి అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని పారిశ్రామికవేత్తలు నము ్మతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని సహజ వనరులను వర్క్ ఫోర్స్ ని చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు తరలి వచ్చారని ఆయన చెప్పారు. 14సెక్టర్లలో పెట్టుబడులు వస్తాయని ఆశించామని అవి 20 వరకు పెరగటం తమకు మరింత ఆనందంగా ఉందని అన్నారు. 13 లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులలో కనీసం 90 శాతం గ్రౌండ్ అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించినట్లు మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఒక్కో పరిశ్రమకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి పెట్టుబడులు కార్యరూపం దాల్చిన చూడాలని సీఎం గట్టిగా చెప్పారని ఆయన అన్నారు. పెద్దఎత్తున పారి శ్రామిక సదస్సు విజయవంతంగా జరుగుతున్నా కొంతమంది దీనిపై విమర్శలు చేయడం శోచనీయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌ని దెబ్బతీయడానికి అచ్చెన్నాయుడు ప్రయత్నిస్తున్నారని నేటి సదస్సుకు వచ్చిన పారిశ్రామిక ప్రముఖులను వారు ఎప్పుడైనా చూసారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. 13 లక్షల కోట్లు పెట్టుబడితో 20 రంగాల్లోని 6 లక్షల మందికి ఉపాధితో 340 ప్రతిపాదనలు అందాయని ప్రకటించడం గర్వకారణం. ఈ రోజు మేము 11 లక్షల కోట్లతో 92 ఎంఒయులను అమలు చేస్తాము, మిగిలినవిరేపు అమలుచేయబడతాయని అన్నారు. ఈ సమ్మిట్‌లో మీరు మాకు ముఖ్యమని దేశీయ, అంతర్జాతీయ సమాజానికి తెలియచేయాలనుకుంటున్నాము. రాష్ట్రం అందించే అవకాశాలు, ఆరోగ్యకరమైనపోటీ, దీర్ఘకాలిక భాగస్వామ్యానికి దాని ప్రాధాన్యతను అన్వేషించాలన్నారు. మేము జి.20 హోస్ట్ చేస్తున్నందువల్ల 2023 భారతదేశానికి ముఖ్యమైన సంవత్సరం. మోడీ నేతృత్వంలోని భారతదేశం యొక్క జి20 నాయకత్వం మాకు నిర్ణయాత్మక క్షణం అవుతుందన్నారు. భారతదేధం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలో ఒకటి, విదేశీ ప్రత్యఓపెట్టుబడులకు కూడా ఎపిరాష్ట్రానికి అగ్రగామిగా ఉంది, సుదీర్ఘ తీరప్రాంతంతో సమృద్ధిగా సహజ వనరులను కలిగి ఉంది, ఎపిలో అభివృద్ధి చెందిన ఓడరేవులు, 6 విమానాశ్రయాలు, 3 పారిశ్రామిక కారిడార్లు, వ్యూహాత్మక ప్రదేశం, నైపుణ్యం కలిగిన యువత, విధానఫ్రేమ్‌వర్క్‌తో చురుకైన ప్రభుత్వంతో కూడిన బలమైన ఇన్‌ఫ్రా రాష్ట్రానికి సహాయం చేస్తున్నాయి. ఎపి హెచ్ఎ 11 శాతం కంటే ఎక్కువ సంవత్సరానికి అత్యధిక జిఎస్‌డిపి వృద్ధిని సాధించిందన్నారు. ఎగుమతులుపెరిగాయి, ఎస్‌డిజి లక్ష్యాలతో నీతి అయోగ్ భారతదేశంలో మూడో స్తానంలో నిలిచింది.

**ఎపికి నాలుగ కీలక స్థంభాలు, గ్రీనికేషన్ డీకార్బనైజేషన్, పారిశ్రామిక, లాజిస్టిక్స్‌ఇన్‌ఫ్రా, -తూర్పు నుండి ఇంజా యొక్క పొడవైన తీరరేఖ గేట్‌వే, -డిజిటలైజేషన్, వ్యవస్థాపకత:** భారతదేశంలో అగ్రగామి రాష్ట్రంగా ఎపికి అవకాశం ఉంది. మూడ పారిశ్రామిక కారిడార్లుఉన్న ఏకైక రాష్ట్రం ఇది. దేశీయంగా అంతర్జాతీయ ఆమోదాలకోసం వన్‌స్టాప్ డిజిటల్ ఫ్లాట్‌ఫారమ్ 21 రోజుల్లో అనుమతులు వస్తాయి. వ్యవస్థాపకత ఇది అనుకూలమైన వాతావరనంతో ఉంటుంది. ఇఒడిబిలో రాష్ట్రం స్థిరంగా మొదటి స్థానంలో ఉంది. సర్వేలో 97.89 శాతం. విజయం అనుకూలత గురించి మాట్లాడుతుంది. సంపూర్ణ చట్టాలను రద్దుచేయడంతో రాష్ట్రప్రభుత్వం పరిశ్రమ ప్రమేయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో 26 నైపుణ్య కళాశాలలను కలిగి ఉంది. రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధిని నిర్ధారించడానికి నేను అభినందించాలనుకుంటున్నాను. పునరుద్ఘాటించాలనుకుంటున్నా నన్నారు. ఎపిలోని వివిధ రంగాల సంభావ్యతను పాల్గొని, నిమగ్నమవ్వాలని, అన్వేసించాలని వ్యాపార నాయకులందరినీ మేము కోరుతున్నామన్నారు. మేము ఒక ఫోన్‌కాల్ దూరంలో ఉన్నామని, ఇది మా హామీ అని మేము మీకు హామీ ఇవ్వాలి .మైజాగ్ ఎగ్జిక్యూటవ్ క్యాపిటల్‌గా ఉంటుందని, ఇది ఇఒడిబిలో మాకు సహాయపడుతుందని సిఎం జగన్మోహనరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.



శుక్రవారం విశాఖలో గ్లోబల్ సమ్మిట్ వేదికపై కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని సన్మానిస్తున్న సిఎం జగన్

## గ్లోబల్ సమ్మిట్‌లో పెట్టుబడుల జోరు

**ప్రభాతవార్త, న్యూస్‌నెట్‌వర్క్:** విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్-2023లో దేశీయ. అంతరాజ్తీయ కార్పొరేట్ దిగ్గజాలు పాల్గొన్నాయి. మొదటి రోజు శుక్రవారం పలు సంస్థలు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ఆమోదం తెలిపాయి. కీలక రంగాల్లోఎంవోయులు చేసుకున్నారు. ముఖేష్ అంబానీ స్వయంగా పాల్గొన్న ఈ సమ్మిట్‌లో 10 గిగావాట్ల రెన్యూబుల్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. జిందాల్ గ్రూప్ నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సమీపంలో మూడు మిలియన్ టన్నుల స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేసేందుకు సంస్థ చైర్మన్ జిందాల్ అమోదం తెలిపారు.

| | |
|---|---|
| ఎన్టీపీసా .... | 2.35 లక్షల కోట్లు |
| ఏబీసీ లిమిటెడ్ .... | 1.20 లక్షల కోట్లు |
| రెన్యూ పవర్ .... | 97,550 కోట్లు |
| ఇండోసాల్ .... | 76,033 లక్షల కోట్లు |
| ఏసీఎంఈ .... | 68,976 లక్షల కోట్లు |
| టీఈపీఎస్ఓఎల్ .... | 65,000 లక్షల కోట్లు |
| జేఎస్‌డబ్ల్యూ గ్రూప్.... | 50,632 లక్షల కోట్లు |
| హాంచ్ వెంచర్స్ .... | 50 వేల కోట్లు |
| అవాదా గ్రూప్ .... | 50 వేల కోట్లు |
| గ్రీన్ కో .... | 47 వేల కోట్లు |
| ఓసీఐఓఆర్ .... | 40 వేల కోట్లు |
| హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ .... | 30 వేల కోట్లు |
| వైజాగ్ టెక్ పార్క్.... | 21,844 కోట్లు |
| అదానీ ఎనర్జీ గ్రూప్ .... | 21,820కోట్లు |
| ఎకోరేస్ ఎనర్జీ .... | 15,500కోట్లు |
| సెరంటికా .... | 12,500కోట్లు |
| ఎన్‌హెచ్‌పీసీ .... | 12 వేల కోట్లు |
| అరబిందో గ్రూప్ .... | 10,365 కోట్లు |
| ఓ2పవర్ గ్రూప్ .... | 10 వేల కోట్లు |
| ఏజీపీ సిటీ గ్యాస్ .... | 10 వేల కోట్లు |
| జేసన్ ఇన్‌ఫ్రా .... | 10 వేలకోట్లు |
| ఆదిత్య బిర్లా గ్రూప్ .... | 9,300 కోట్లు |
| జిందాల్ స్టీల్స్ .... | 7,500 కోట్లు |
| టీసీఎల్ .... | 5,500 కోట్లు |
| ఏఎం గ్రీన్ ఎనర్జీ .... | 5 వేల కోట్లు |
| ఉత్కర్ష అల్యూమినియం .... | 4,500 కోట్లు |
| ఐపోసీఎల్ .... | 4,300 కోట్లు |
| వర్షిణి పవర్ .... | 4,200 కోట్లు |
| ఆశ్రయం ఇన్‌ఫ్రా .... | 3,500 కోట్లు |
| మైహోమ్స్ .... | 3,100 కోట్లు |
| వెనికా జల విద్యుత్ .... | 3 వేల కోట్లు |
| డైకిన్ .... | 2,600 కోట్లు |
| సన్నీ ఓపోటెక్ .... | 2,500 కోట్లు |
| భూమి వరల్డ్ .... | 2,500 కోట్లు |
| అల్ట్రాటెక్ .... | 2,500 కోట్లు |
| ఆంధ్రా పేపర్ .... | 2 వేల కోట్లు |
| మోండాలెజ్ .... | 1,600 కోట్లు |
| అంప్లస్ ఎనర్జీ .... | 1,500 కోట్లు |
| గ్రిడ్ ఎడ్జ్ వర్క్స్ .... | 1,500 కోట్లు |
| టీవీఎస్ .... | 1,500 కోట్లు |
| హైజెన్‌కో .... | 1,500 కోట్లు |
| వెల్స్‌పన్ .... | 1,500 కోట్లు |
| ఒబెరాయ్ గ్రూప్ .... | 1,350 కోట్లు |
| దేవభూమి రోప్‌వేస్ .... | 1,250 కోట్లు |
| సాగర్ పవర్ .... | 1,250 కోట్లు |
| లారస్ గ్రూప్ .... | 1,210 కోట్లు |
| ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్స్ .... | 1,113 కోట్లు |
| డెక్కన్ ఫైన్ కెమికల్స్ .... | 1,110 కోట్లు |
| డ్రీమ్ వ్యాలీ .... | 1,080 కోట్లు |
| భ్రమరాంబ గ్రూప్ .... | 1,038 కోట్లు |
| మంజీరా హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఏస్ అర్బన్ డెవలపర్స్ .... | వెయ్యి కోట్లు |
| శారదా మెటల్స్ .... | వెయ్యి కోట్లు |
| ఎంఆర్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్స్ .... | వెయ్యి కోట్లు |
| సెల్‌కాన్ .... | వెయ్యి కోట్లు |
| తుని హోటల్స్ .... | వెయ్యి కోట్లు |
| విష్ణు కెమికల్స్ .... | వెయ్యి కోట్లు |



విశాఖలో శుక్రవారం ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్‌కు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులు



పారిశ్రామికవేత్త జిఎంఆర్‌ను సన్మానిస్తున్న సిఎం జగన్

## ఇంటి దగ్గరే విచారించాలి

≫ ఉద్యోగి ప్రమీలను ఈ నెల ఆరున విచారణకు హాజరు కావాలని సీఐడీ ఆదేశించింది. దీనిపై నారా యణ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన తరపున హైకోర్టులో మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. మహిళలను ఇంటి దగ్గరే విచారించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు లున్నాయని దమ్మాలపాటి కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలను పరిగణనలోకి తీసుకుని పిటిషనర్లును ఇంటి దగ్గరే విచారించాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:03/03/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 135784
2nd Prize Rs.7000/- 46309
3rd Prize Rs.3500/-
15636 17216 20582 22097 30807
46849 48306 59542 85173 87644
4th Prize Rs.200/-
1863 1951 3493 5364 6425 7618 7651
7760 9222 9261
5th Prize Rs.100/-
2202 2844 2931 3733 4884 5254 6205
7464 7912 9944
6th Prize Rs.50/-
0068 1589 3394 5034 6268 7481 9231
0080 1659 3583 5073 6273 7967 9418
0444 2140 3608 5174 6559 8014 9449
0462 2208 3626 5195 6695 8098 9475
0477 2278 3651 5229 6732 8308 9512
0784 2286 3893 5405 6925 8436 9690
0903 2357 4090 5457 6947 8443 9767
0922 2461 4123 5538 7062 8500 9917
1093 2596 4261 5982 7083 8541 9959
1201 2933 4554 5995 7155 8563 9984
1209 2964 4688 6005 7220 8676
1219 3265 4738 6027 7243 8712
1251 3294 4818 6056 7264 8734
1335 3345 4954 6201 7384 9005
1395 3391 4971 6226 7404 9115

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 842135
2nd Prize Rs.7000/- 13405
3rd Prize Rs.3500/-
17460 20470 44076 44278 45901
49953 55661 64767 70406 97066
4th Prize Rs.200/-
1666 2410 3559 3561 5776 6030 6032
6979 7137 9096
5th Prize Rs.100/-
0587 2852 4268 4887 5421 6975 7181
7873 7876 8500
6th Prize Rs.50/-
0146 1386 2713 4402 5856 7139 8846
0257 1466 2749 4538 5886 7293 8860
0533 1786 2774 4655 6104 7331 9027
0562 1805 2786 4703 6111 7588 9092
0597 1973 3374 4710 6115 7788 9200
0605 2027 3376 4735 6150 7836 9400
0634 2073 3599 4920 6298 7945 9566
0641 2111 3661 4936 6736 8005 9706
0890 2281 3894 4957 6804 8159 9886
1002 2316 3948 5034 6817 8220 9969
1038 2562 4054 5187 6824 8317
1102 2617 4063 5335 7015 8614
1116 2623 4178 5400 7034 8659
1125 2624 4312 5648 7116 8762
1202 2676 4391 5849 7133 8831

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:03/03/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 352467
2nd Prize Rs.7000/- 26466
3rd Prize Rs.3500/-
09484 10023 24995 30787 37010
54256 67623 75052 81599 82987
4th Prize Rs.200/-
0216 1536 3280 3355 4546 5969 6069
7047 7092 9058
5th Prize Rs.100/-
0290 0683 1638 2551 3013 5472 5543
7565 8933 8942
6th Prize Rs.50/-
0061 1250 1923 3793 5755 7702 9150
0123 1394 1961 3802 5848 7939 9192
0125 1397 2052 3944 6014 7941 9305
0221 1497 2127 4076 6060 7985 9325
0360 1517 2257 4259 6286 8025 9405
0463 1531 2502 4348 6596 8040 9467
0480 1549 2548 4443 6709 8094 9551
0663 1679 2641 4481 6739 8293 9701
0737 1745 2914 4742 6894 8401 9811
0824 1783 3017 4808 7076 8429 9958
0869 1804 3063 4913 7102 8461
0975 1830 3349 4975 7251 8838
1158 1858 3378 5060 7301 8988
1162 1889 3516 5328 7442 9003
1170 1909 3748 5471 7580 9023

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 528526
2nd Prize Rs.7000/- 32649
3rd Prize Rs.3500/-
02537 02881 29200 32302 38512
41801 46140 54534 87370 88024
4th Prize Rs.200/-
0282 0893 2174 2833 3246 4906 6310
7920 7928 8126
5th Prize Rs.100/-
1482 2168 2480 4025 4648 4779 5083
5504 7410 7573
6th Prize Rs.50/-
0078 1213 3211 4835 5896 7112 8388
0235 1395 3408 4874 5915 7155 8422
0443 1528 3512 4960 5973 7244 8511
0465 1657 3713 5112 5994 7259 8855
0474 1723 3895 5139 6107 7266 8948
0610 1762 4005 5143 6202 7651 8954
0657 1854 4013 5148 6303 7712 8983
0828 2422 4151 5202 6410 7931 9401
0841 2466 4317 5213 6427 7933 9754
0966 2749 4448 5215 6693 7942 9909
0968 2753 4455 5570 6710 7999
1100 2781 4533 5694 6747 8010
1119 2989 4543 5702 6879 8029
1196 3046 4580 5765 7094 8130
1199 3114 4701 5844 7107 8246

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 727359
2nd Prize Rs.7000/- 68309
3rd Prize Rs.3500/-
09568 18952 27415 50648 60532
64388 71779 80441 82800 95867
4th Prize Rs.200/-
0036 2033 3690 5113 5126 7433 8999
9412 9827 9974
5th Prize Rs.100/-
0024 1190 2367 2905 3464 3558 6171
7045 7809 7981
6th Prize Rs.50/-
0162 2431 3365 4753 6149 7426 9072
0376 2485 3381 4807 6154 7658 9224
1012 2595 3470 4842 6268 7778 9447
1060 2680 3485 5099 6483 7959 9504
1063 2726 3517 5118 6504 8033 9515
1066 2759 3712 5342 6639 8111 9572
1193 2781 3892 5523 6707 8115 9597
1414 2802 4069 5558 6753 8154 9693
1599 2819 4159 5597 7033 8201 9863
1881 2931 4167 5781 7042 8211 9867
1957 3249 4368 5942 7048 8577
2065 3259 4489 6006 7084 8749
2078 3268 4531 6085 7105 8820
2110 3303 4606 6115 7142 8903
2133 3355 4710 6148 7158 9014

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 417893
2nd Prize Rs.7000/- 95915
3rd Prize Rs.3500/-
06514 24097 24545 30039 41197
41873 51676 53118 64708 92540
4th Prize Rs.200/-
0219 2869 3487 6009 6042 6605 6917
7512 7735 9547
5th Prize Rs.100/-
0117 1529 2038 2088 4433 5941 6271
6690 6831 9099
6th Prize Rs.50/-
0399 2101 3627 4594 5591 6488 8711
0514 2398 3733 4664 5594 6568 8734
0695 2514 3776 4699 5599 6650 9174
0947 2562 3784 4720 5849 6899 9451
1032 2594 3808 4871 5870 6903 9531
1044 2809 4187 4918 5886 7354 9763
1094 2829 4256 4990 6002 7427 9787
1133 2913 4261 5068 6049 7508 9849
1402 2947 4315 5128 6125 7561 9886
1552 2960 4390 5217 6189 7933 9942
1580 3005 4507 5227 6246 8087
1656 3082 4510 5450 6258 8339
1717 3160 4526 5510 6294 8465
1829 3231 4542 5520 6377 8580
1932 3254 4582 5530 6400 8645

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 667235
2nd Prize Rs.7000/- 05031
3rd Prize Rs.3500/-
12315 19494 20391 33822 62652
65660 67795 69750 74361 92511
4th Prize Rs.200/-
0239 2306 2800 4251 5293 5400 6879
6884 9233 9508
5th Prize Rs.100/-
0217 2212 2639 2829 3039 3417 7384
8026 9470 9876
6th Prize Rs.50/-
0065 1643 2807 4519 6145 7247 8799
0161 1666 2921 4603 6220 7268 8922
0210 1783 2979 4655 6227 7708 9021
0342 1789 3020 4812 6258 7931 9320
0496 1820 3537 4904 6334 7938 9325
0562 1982 3632 5181 6385 7939 9407
0697 2018 3677 5229 6434 7961 9418
0773 2032 3683 5317 6510 8065 9700
0799 2058 3790 5335 6524 8178 9886
0880 2105 4124 5373 6624 8355 9936
1135 2257 4176 5692 6831 8385
1265 2324 4241 5774 7078 8592
1273 2551 4371 5800 7080 8599
1286 2591 4459 5835 7177 8663
1543 2677 4504 6038 7197 8779

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 943240
2nd Prize Rs.7000/- 73355
3rd Prize Rs.3500/-
05986 11457 14752 27440 28803
39896 41229 47736 56177 91942
4th Prize Rs.200/-
1237 3152 3749 5139 5252 6451 6708
7087 7388 9566
5th Prize Rs.100/-
0831 1029 2923 3311 4932 5135 6622
7969 8850 9889
6th Prize Rs.50/-
0001 1865 3556 4794 6094 7914 9133
0179 2091 3589 4854 6172 8030 9215
0296 2137 3635 5086 6429 8080 9226
0501 2167 3997 5255 6532 8081 9313
0716 2169 4026 5266 6584 8353 9318
0746 2264 4159 5358 6643 8371 9467
0797 2278 4169 5434 6905 8390 9625
0849 2298 4193 5465 6926 8619 9688
0871 2358 4208 5493 6964 8644 9885
1231 2732 4348 5726 7303 8887 9903
1541 2895 4596 5740 7370 8929
1543 2930 4608 5890 7402 8951
1599 3401 4640 5957 7442 9054
1614 3520 4654 5977 7529 9090
1698 3545 4699 6004 7549 9104

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:03/03/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 632716
2nd Prize Rs.7000/- 54823
3rd Prize Rs.3500/-
14659 16124 16375 16913 19854
41447 50215 61337 68832 83359
4th Prize Rs.200/-
1722 2809 3135 4851 5723 6749 7100
8116 8851 9084
5th Prize Rs.100/-
3176 3273 4116 5496 6326 7032 7315
7449 7525 7670
6th Prize Rs.50/-
0116 2325 3557 5192 6672 7488 8884
0439 2399 3606 5251 6753 7502 8987
0628 2471 3634 5368 6766 7769 9095
0748 2479 3694 5851 6879 7773 9153
0859 2524 3722 6074 6880 7856 9162
1006 2554 3941 6241 6935 7937 9322
1235 2658 4059 6267 6937 7998 9705
1375 2950 4167 6372 6995 8086 9741
1472 3079 4255 6428 7021 8111 9758
1697 3228 4519 6447 7023 8150 9763
1762 3268 4569 6456 7035 8184
1828 3307 4637 6501 7137 8293
1855 3336 4725 6545 7271 8549
1865 3428 4760 6613 7364 8582
2185 3546 4838 6627 7396 8776

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 434938
2nd Prize Rs.7000/- 73917
3rd Prize Rs.3500/-
00467 11371 12319 19607 26221
67977 74059 77972 93284 97770
4th Prize Rs.200/-
0903 1421 4234 4750 4970 5341 5932
7799 8284 8699
5th Prize Rs.100/-
3364 5085 5413 5415 5456 5570 5779
7045 7488 8942
6th Prize Rs.50/-
0063 1354 2781 3960 5267 7222 9245
0262 1672 3023 3978 5351 7245 9427
0269 1930 3104 4084 5702 7443 9434
0310 1973 3114 4123 5943 7623 9440
0335 2013 3156 4140 6062 7831 9474
0345 2026 3225 4199 6076 8046 9576
0456 2125 3302 4576 6096 8058 9597
0466 2136 3332 4605 6435 8127 9733
0478 2158 3537 4744 6500 8186 9781
0482 2176 3617 4767 6719 8756 9939
0528 2357 3724 4780 6731 9000
0740 2465 3770 5096 6768 9099
0931 2661 3784 5155 7020 9163
1054 2692 3905 5178 7067 9178
1311 2754 3942 5215 7079 9183

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:03/03/23

SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 237303
2nd Prize Rs.7000/- 94803
3rd Prize Rs.3500/-
15563 26494 37569 48440 48984
59658 61197 61579 72631 83642
4th Prize Rs.200/-
0700 0908 2359 2913 5881 7002 7205
7890 8594 9699
5th Prize Rs.100/-
0172 1018 1235 1581 3185 4447 5353
6806 9111 9439
6th Prize Rs.50/-
0003 1597 3495 4987 6637 7797 9166
0098 1661 3635 5349 6702 8265 9170
0143 1783 3741 5408 6710 8267 9212
0183 1860 3760 5601 6742 8279 9291
0278 1897 3853 5622 6762 8284 9430
0525 1951 3875 5679 6821 8332 9564
0921 2155 3964 5702 7147 8435 9573
1021 2182 4041 5752 7276 8500 9598
1073 2279 4241 5813 7307 8508 9644
1081 2455 4249 6013 7321 8587 9869
1130 2707 4317 6093 7473 8632
1190 2931 4736 6151 7563 8713
1427 3000 4755 6299 7609 8993
1518 3028 4811 6454 7676 9018
1591 3454 4961 6630 7706 9060

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 647803
2nd Prize Rs.7000/- 71952
3rd Prize Rs.3500/-
14438 14781 25320 36330 36924
58663 69700 71520 82770 93739
4th Prize Rs.200/-
1510 1803 1930 2296 2632 3417 4165
4368 6104 7843
5th Prize Rs.100/-
0714 1733 1857 2291 3316 4303 4635
5567 7177 8944
6th Prize Rs.50/-
0137 1228 2847 4181 6223 7238 9090
0140 1453 2899 4249 6269 7284 9299
0172 1529 2906 4377 6438 7301 9301
0186 1657 2925 4432 6589 7567 9333
0201 1728 2944 4552 6661 7790 9561
0411 1798 3038 4617 6694 7899 9610
0455 1933 3214 4647 6716 7965 9835
0537 1958 3475 4659 6820 8005 9901
0544 1997 3543 4689 7020 8035 9925
0634 2032 3640 4732 7051 8037 9943
0736 2408 3820 4765 7096 8086
0932 2613 3822 4980 7116 8524
1013 2650 3857 5281 7118 8535
1094 2800 3992 5653 7141 8628
1206 2841 4092 5819 7157 9018

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పర్యాటక వైభవం: ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, మార్చి 3, ప్రభాతవార్త:** విశాఖలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరుగుతున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో మొదటి రోజు వివిధ రంగాలతో పాటు పర్యాటక రంగంలోనూ పెట్టుబడులు వెల్లువెత్తాయని రాజ్యసభ సభ్యులు వైకాపాజాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శుక్రవారం గ్లోబల్‌క్ష ఇన్వెస్టర్స్ సమ్మిట్ కి సంబంధించి ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఒక్క పర్యాటక రంగంలోనే 21050.86కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆ రంగానికి చెందిన దిగ్గజ సంస్థలు, ఒబెరాయ్, తాజ్, గ్యారీ సన్ గ్రూప్స్ ముందుకు వచ్చాయని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు స్టార్ హోటల్ వచ్చాయిని అన్నారు. కన్వెన్షన్ సెంటర్లు,స్టార్ హోటళ్ళు, వాటర్ స్పోర్ట్స్ వంటి 122 పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు పారి శ్రామిక దిగ్గజాలు సిద్ధపడినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెట్టుబడుల ద్వారా 39000 మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తామని పరోక్షంగా వేల మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. **చరిత్ర సృష్టించిన విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్:** గ్లోబల్ ఎన్విస్టర్ స్ సమ్మిట్ విశాఖ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని విజయసాయిరెడ్డి అన్నారు. సమ్మిట్ లో 25దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారని 46మంది దౌత్యవేత్తలు పాల్గొన్నారని అన్నారు. అలాగే 30మంది గ్లోబల్ బిజినెస్ లీడర్లు పాల్గొన్నారని అన్నారు. 15ఫోకస్ సెక్టార్ సెస్సన్స్ నిర్వహించినట్లు తెలిపారు. పలువురు పారిశ్రామిక దిగ్గజాలు ఎంవోయూలపై సంతకాలు చేసినట్లు తెలిపారు. 1400 మందికిపైగా ప్రతినిధులు హాజరయ్యారని తెలిపారు. సమ్మిట్ మొదటి రోజే పెద్ద ఎత్తున విజయవంతంమై చరిత్ర సృష్టించిందని ఆయన అన్నారు.

## విశాఖ నుంచే పాలన!

≫ న్నారు. ఈ ప్రాజెక్టులు ప్రారంభించడానికి అవసరమైన భూప్రాంతాలను కూడా ప్రభుత్వం గుర్తించదని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక భౌగోళిక లక్షణాలు ఉన్నా యని, 34 గిగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టలకు అవకాశం ఉందని, అతి పెద్దదైన తీర ప్రాంతాన్ని వినియోగించుకుని గ్రీన్ హైడ్రోజన్ విని యోగం, ఉత్పత్తి, ఎగుమతులకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. దేశంలో మూడు పారిశ్రామిక కారిడార్లు ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని సిఎం జగన్ అన్నారు. విశాఖ - చెన్నయ్ పారిశ్రామిక వాడ, చెన్నయ్ - బెంగళూరు పారిశ్రామిక వాడ, హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక వాడలు రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. డిమాండ్ ఉన్న ప్రాంతాలకు ఈ కారిడార్లు సమీపంలో ఉన్నాయని, వీటికి పోర్టులతో అద్భుత రవాణా అనుసంధానం కూడా ఉందని చెప్పారు. ఈ పారిశ్రామిక కారిడార్లలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న టెన్ నోడ్స్ ఇండస్ట్రియల్ హబ్‌లుగా తయారు అవుతున్నాయని ఆయన వివరించారు సరుకు రవాణా సమయంలో ఖర్చులను ఆదా చేయడానికి రాష్ట్రంలోని వ్యూహాత్మక ప్రాంతాల్లో 5 మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. సముద్ర ఉత్పత్తులను పెంచడానికి, ప్రాసెసింగ్‌ల కోసం కొత్తగా 9 హార్బర్ల నిర్మాణం చేపట్టినట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వివిధ పారిశ్రామిక రంగాలకు సంబంధించి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు కూడా రాష్ట్రంలో ఉన్నాయని ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు సంబంధించి నిర్థిష్టంగా క్లస్టర్లు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇవి చక్కటి మౌళిక సదుపాయాలను నిపుణులైన మానవ వనరులను అందిస్తాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు.



శుక్రవారం విశాఖలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

## పెండింగ్ పెట్టు- 'లక్షలు' కొట్టు!

≫ చేరినట్లు సమాచారం. గతనెల జిల్లాస్థాయి సబ్‌రిజిస్ట్రార్ సమావేశంలో ఇదే విషయాన్ని కడపజిల్లా రిజిస్ట్రార్ ప్రశ్నించినట్లు తెలిసింది. అంతేగాకుండా పెండింగ్ డాక్యుమెంట్ల సమస్య బయటపడితే ఎక ్కడ సమస్య తనకు చిక్కుకుంటుందోనన్న భయంతో డిఆర్ ఇటీవలే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి ప్రత్యేక నివేదిక పంపినట్లు తెలిసింది. పెండింగ్ డాక్యుమెంట్లలో లోకల్ డాక్యుమెంట్లకంటే ఎనీవేర్ ఆప్షన్‌లో వచ్చినవే ఎక్కువ అని తెలుస్తోంది. ప్రధానంగా నిషేదిత భూములకు సంబంధించినవే అధికంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అసలు విషయానికి వస్తే రిజిస్ట్రేషన్‌శాఖ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ కోసం కార్యాల యానికి వచ్చిన ఏ డాక్యుమెంట్ అయినా అకౌంట్ ఎలో నమోదు పరచాలి. పెండింగ్ పెట్టాల్సి వస్తే కారణం పేర్కొంటూ మినిట్ బుక్‌లో నమోదు చేయాలి. ఈ అకౌంట్‌లన్ని ప్రతిరోజు క్లోజ్ చేయాల్సిందే. అయితే శాఖాపరంగా అవినీతి తారాస్థాయికి చేరి ఉన్నతస్థాయిలో అజమాయిషి కొరవడిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే పెండింగ్ డాక్యుమెంట్‌లు పెరిగిపోతున్నాయి. కడప రూరల్ సబ్‌రిజిస్ట్రార్ శ్యామలాదేవిని పెండింగ్ డాక్యుమెంట్లపై వివరణ కోరగా గతంలో పనిచేసిన సబ్‌రిజిస్ట్రార్ సుబ్బరాయుడు పెండింగ్ పెట్టి వెళ్లారని, ప్రస్తుతం ఏమీ లేవని అన్నీ తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై డిఐజికి కడప జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవరెడ్డిని గత 2 రోజులుగా వివరణ కోరేందుకు ప్రయత్నించినా స్పందించలేదు. ఏది ఏమైనా రిజిస్ట్రేషన్‌శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉన్నతస్థాయిలో అందుబాటులో ఉన్న ఆడిటింగ్ వ్యవస్థకు దిశా నిర్ధేశం చేసి వ్యవస్థను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అందుకే ఉగ్రవాదులు నన్ను చంపలేదు..

≫ వెళ్లానన్న కారణంతోనే వాళ్లు తనపై దాడి చేయలేదని రాహుల్ అన్నారు. రాహుల్ గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడు లోని కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్రను ప్రారంభించి 12 రాష్ట్రాల మీదుగా కొనసాగించి, ఈ యేడాది జనవరి 30న కాశ్మీర్‌లో యాత్రను ముగించిన విషయం తెలిసిందే. కాశ్మీర్‌లోకి జోడో యాత్ర ప్రవేశించినపుడుభద్రతాపరమైన సమస్యలు ఎదురయ్యాయి. ఆ సందర్భాన్నే తాజాగా రాహుల్ తన కేంబ్రిడ్జి ప్రసంగంలో గుర్తు చేశారు.

### వారం - వర్జ్యం

4-3-2023 శనివారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
ద్వాదశి ఉ.11-46; పుష్యమి సా.06-52
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ సమస్యలుంటాయి. ఉన్నతాధికారులను కలుస్తారు.

**వృషభం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం. సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** భోజన సౌఖ్యం. పనులు పూర్తి చేస్తారు. వాహన యోగం.

**సింహం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఖర్చులు అధికంగా వుంటాయి.

**కన్య:** కంటి సమస్యలుంటాయి. స్త్రీల వల్ల సమస్యలుంటాయి.

**తుల:** మనస్పర్థలుంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**ధనుస్సు:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. అసహనంగా ఉంటుంది.

**మకరం:** వ్యాపారం నెమ్మదిస్తుంది. ఇతరులకు సామాన్య ధన లాభం.

**కుంభం:** పనులు పూర్తవుతాయి. అధిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** మానసిక ప్రశాంతత కరువవుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కాలినడక భక్తులకు త్వరలో 'దివ్యదర్శనం'టోకెన్లు!

## వీలైనంత త్వరగా కాషన్ డిపాజిట్ జమచేసేలా చర్యలు

## 'డయల్ యువర్ ఇఒ'లో ధర్మారెడ్డి



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి కాలినడకన వచ్చే భక్తులకు వీలైనంత త్వరగా "దివ్యదర్శనం"టోకెన్లు జారీకి ఏర్పాట్లు చేస్తామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. టోకెన్ల జారీపై సమగ్ర నివేదిక త యారుచేసి, విధివిధానాలు ఖరారు చేస్తామ న్నారు. ఎలాంటి దర్శనం టిక్కెట్లు, టోకెన్లు లేకుండా తిరుమలకు వచ్చేభక్తులకే ఈ టోకెన్లు జారీచేసేలా యాప్‌లో సాఫ్ట్‌వేర్ రూ పొందిస్తామన్నారు. ఇష్టదైవమ్ దర్శనార్థమ్ తిరుమలకు వచ్చిన భక్తులు అద్దె గదులు పొందే సమయంలో వసూలుచేస్తున్న కాషన్ డిపాజిట్ నగదు త్వరగా భక్తుల అకౌంట్‌కు జమ అయ్యేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. ఎవరికైనా సాంకేతిక కారణా లతో డిపాజిట్ తిరిగి రావడం ఆలస్యమైతే వసతికల్పన విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. అంతేగాక భక్తులకు తక్కువ అద్దె గదుల కేటాయింపు సమయంలో 500 రూపాయలు, వెయ్యిరూపాయలు వసూలు చేస్తున్న కాషన్ డిపాజిట్‌ను వీలైనంత త్వరగా రీఫండ్ జరిగేలా కూడా చూస్తామ న్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్న మయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం జరిగింది. దేశం నలుమూలల నుంచి పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలు, సలహాలు, సూచనలపై ఇఒ ధర్మారెడ్డి సావధానంగా మాట్లాడారు. హిందూపురం నుంచి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడిచి వచ్చే భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు జారీచేయాలనికోరారు. ఈ ప్రశ్నకు సమా ధానంగా ఇఒ విధివిధానాలు ఖరారుచేసి త్వరలో అమలుచేస్తామన్నారు. పులివెందుల నుంచి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తిరుమలకు వచ్చామని, వసతి కోసం తీసుకున్న గదికి కాషన్ డిపాజిట్ చెల్లించా మని,అయితే మూడునెలలుగా డిపాజిట్ జమకాలేదని తెలిపారు. దీనిపై స్పందించిన ఇఒ క్రెడిట్,డెబిట్ కార్డుద్వారా డిపాజిట్ చెల్లించిఉంటే మూడురోజులలో అదే అకౌం ట్‌కు డబ్బులు జమ అవుతాయన్నారు. వసతి కల్పన విభాగం అధికారులు మీ విష యం పరిశీలిస్తారని ఆయన చెప్పారు. విశా ఖపట్నంకు చెందిన పవన్‌కుమార్ మాట్లా డుతూ కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చామని, వెంకన్న ఆలయంలోనికి ప్రవే శించే సమయంలో, దర్శనానంతరం వెలు పలకు వచ్చేటపుడు తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. ఈ సమాధానంగా ఆలయంలో భక్తుల మధ్య తోపులాట లేకుం డా చూస్తామన్నారు.

మహబూబ్ నగర్‌నుంచి వినయ్ మాట్లాడ ుతూ తిరుమలలో జలప్రసాదిని నీరు బాగా ఉండటం లేదని, ప్లాస్టిక్ సీసాలు నిషేధిం చడంతో భక్తులు తాగునీటికి ఇబ్బందిప డుతున్నారని అన్నారు. దీనిపై స్పందించిన ఇఒధర్మారెడ్డి ప్రతిరోజూ జలప్రసాదిని నీటిని పరీక్షిస్తామని డ్యామ్‌లోని నీటిని కూడా పరీక్షించిన తరువాతే సరఫరా చేస్తు న్నామ న్నారు.గదుల కేటాయింపుకౌంటర్ల వద్ద తక్కువ ధరకు టప్పర్‌వేర్, రాగి సీసాలను అందుబాటులో ఉంచుతామని వివరించారు.

దువ్వాడ నుంచి హరిబాబు, కడప నుంచి భాస్కర్ మాట్లా డుతూ మార్చినెలలో గది బుకింగ్‌కు యుపిఐ పేమెంట్ చేశామన్నారు. కానీ రశీదు రాలే దని, గదులు ఖాళీ చేసే సమయంలో కొందరు డబ్బులు అడుగుతు న్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందిం చిన ఆయన భక్తులు ఎవరూ ఎవరికీ డబ్బు లు ఇవ్వకండని, విజి లెన్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

హైదరాబాద్ నుంచి మాలతి మాట్లాడుతూ అంగప్రదక్షిణ టోకెన్లు ఆఫ్‌లైన్‌లో కూడా తిరుమలలో పునఃప్రవేశపెట్టండని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా తిరుమలకు వస్తున్న భక్తులు అంగప్రదక్షణ టోకెన్లకు గంటలు క్యూలో వేచివుండాల్సి వస్తోందని, భక్తుల విజ్ఞప్తి మేరకే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నామన్నారు.

విజయవాడ నుంచి విజయరామారావు మాట్లాడుతూ ఆర్జితసేవల ధరలు కనీసం 500రూపాయలు చేశారని, ఆర్జిత బ్రహ్మో త్సవం, వసంతోత్సవం టిక్కెట్లను కూడా పెంచారన్నారు. దర్శనం టిక్కెట్ 300 రూపాయలని, సేవల్లో కూర్చు నేందుకు 200 రూపాయలు గా నిర్ణయిం చాము. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీ మాట్లా డుతూ తిరుమలలో 100 రూపాయలు అద్దె గదికి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ తీసు కుంటున్నారని, సామాన్యభక్తులకు ఇబ్బం దిగా ఉందన్నారు. ఇందుకు ఇఒ స్పందిస్తూ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ భాస్కర్,వింగ్ విజిఒ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేశుని దర్శించుకుంటే మనసు ప్రశాంతత

### తెలంగాణ సిఎస్ శాంతకుమారి



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ప్రశాంతత కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులతో రెట్టింపు ఉత్సాహం వస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంత కుమారి విశ్వాసం వ్యక్తం చేశారు. శుక్రవా రం ఉదయం కుటుంబంతో కలసి ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆమె వెంక న్నను దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పవిత్ర పుష్కరిణిలో కన్నులపండువగా మొదలైన తిరుమలేశుని తెప్పోత్సవాలు

### తొలిరోజు సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా దర్శనం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో ఏడుకొండల వెంకటేశ్వరునికి సాయంసంధ్యవేళ సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా మొదలయ్యాయి. తొలిరోజు శుక్రవారం సాయంత్రం దేవదేవుడి ఉత్సవ మూర్తి మలయప్పస్వామి సీతాలక్ష్మణసమేత ఆంజనేయశ్రీరామచంద్రమూర్తిగా అలంకా రంలో ఆలయమహద్వారం నుండి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ, భక్తజనా రంతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉద్యానవనవిభాగం ఎంతో అందంగా తీర్చిదిద్దిన శ్రీవారి ప్రతిరూప చిత్రం ఉత్సవమూర్తులకు స్వాగతం పలికేలా చేశారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రో చ్ఛారణ నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. గుమ్మడికాయ దిష్టి తీసి తెప్పను ఆలయఅర్చకులు, ఇంజనీరింగ్‌విభాగం, ఆటివి,వాటర్‌వర్క్స్ విభాగం సిబ్బంది మెల్ల గా కదిలించారు. భక్తుల గోవిందనామస్మరణల నడుమ తెప్ప పుష్క రిణిలో మూడుప్ర దక్షణలు చేసింది. భక్తులు ఏడుకొండల వాడా గోవిందా అంటూ రెండుచేతులెత్తి తమను ఆశీర్వదించాలని మొక్కారు. పుష్కరిణి చుట్టూ దశావతారాలా విద్యుత్‌దీప కటౌట్లుభక్తులనుఆకట్టుకున్నాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ పి. హరీంద్రనాథ్,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ గిరిధర్, బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏవిఎస్ఒలు సురేంద్ర,సాయిగిరిధర్, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## ఎస్వీబిసి ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ఎస్వీబిసి ట్రస్ట్‌కు దాత 10లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. తమిళనాడు చెన్నై కేంద్రంగా రోహిణీ ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ ప్రతినిధి రాఘవేంద్ర ఈ విరాళాల డిడిని శుక్రవారం అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి,జెఇఒ సదా భార్గవి,ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్‌కు అందజేశారు.

## ముగిసిన బచ్చుల అర్జునుడి అంత్యక్రియలు

### పాడె మోసిన చంద్రబాబు, అచ్చెన్న

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ టీడీపీ నేత బచ్చుల అర్జునుడు అంత్యక్రియలు ఆయన సొంతూరు మచిలీపట్టణంలో ముగిసాయి. ఆయన భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్న నాయుడు నివాళులర్పించారు. అర్జునుడి భౌతి కకాయానికి నివాళి అర్పించే సందర్భంలో చంద్రబాబు బావోద్వేగానికి గుర



శుక్రవారం మచిలీపట్నంలో బచ్చుల కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

య్యారు. బచ్చుల అర్జునుడు అంతిమ యాత్రలో పాల్గొన్న చంద్రబాబు, అచ్చెన్నలు స్వయంగా ఆయన పాడె మోసారు.ప్రభుత్వ లాంచనంతో అర్జునుడి అంత్యక్రియలు జరిగాయి. ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర,దేవినేని ఉమామ హేశ్వరరావు,మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ ఇతర తెలుగుదేశం నాయకులు బచ్చుల అంతిమ యాత్రలో పాల్గొన్నారు.అర్జునుడు వంటి నిస్వార్థ పార్టీ నాయ కుడు,అంకితభావం కలిగిన వ్యక్తి మరణించడం పార్టీకి తీరని లోటని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కమిట్‌మెంట్‌తో ఆయన పార్టీ కోసం పనిచేసా ర న్నారు.ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో బచ్చుల అంత్యక్రియలను నిర్వహించారు. జనవరి26న ఆయన హృదయ సంబంధ వ్యాధికి గురయ్యారు.అప్పటి నుంచి విజ యవాడలోని ఓప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్న మరణించారు. ఆయన అంత్యక్రియలో భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, పార్టీలకతీతంగా అభిమా నులు, సన్నిహితులు పాల్గొన్నారు.

## 22న తిరుమలలో శోభకృత్ నామ ఉగాది ఆస్థానం, 30న శ్రీరామనవమి ఆస్థానం

### ఇబ్బందికర రోగుల నుంచి అవయవదానం చేయాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 22వతేదీ శోభకృత్ తెలుగునూతన నామసంవత్సరం సందర్భంగా దేవదేవుని ఆలయంలో ఉగాది ఆస్థానం ఆగమోక్తంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి, శాస్త్రోక్తంగా బంగారువాకిలిలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అలాగే ఈనెల 30తేదీ ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టా భిషేకం ఆస్థానం నిర్వహిస్తారన్నారు. ఈ రెండు పర్వదినాల్లో ఆర్జితసేవలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. తీవ్ర జబ్బులతో బాధపడుతూ,బ్రెయిన్ డెడ్ అయిన రోగుల కుటుంబసభ్యులు అవయవదానంలో గుండె దానం చేయడానికి ముందుకు వస్తే, మరో చిన్నారికి ప్రాణం పోసినట్లు అవుతుం దన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం అనంతరం పలు అంశాలపై మీడియాప్రతినిధులతో మాట్లాడారు. తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో నెలరో జుల్లో రెండు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిం చామన్నారు. బ్రెయిన్‌డెడ్ అయిన వారి గుండెను దానం చేయడానికి వారి కుటుంబసభ్యులు ముందుకు రావాలని, మరో చిన్నారికి ప్రాణం పోసిన వారవుతారని ఇఒ తెలిపారు. గుండె దానం చేయాలనుకున్న వాళ్లు ముం దుగా టిటిడికి తెలియజేస్తే వైద్యబృందం సకాలంలో వచ్చి గుండె సేకరించి దాన్ని సకాలంలో మరో చిన్నారికి అమర్చి ప్రాణాలు కాపాడగలిగిన వారమవుతామన్నారు. తిరుమలలో గదుల కేటాయింపు ,డిపాజిట్ తిరిగి చెల్లించే ప్రక్రియలో మార్చి 1నుంచి ప్రయోగాత్మకంగా ముఖగుర్తింపు సాంకేతికత అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. తిరుమలలోని గోకులం అతిధిగృహం కార్యాలయంలో శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు రోజుకు 400 ఆఫ్‌లైన్‌లోపునరుద్దరించామన్నారు. భక్తులు ఆధార్‌కార్డుతో నేరుగా తిరుమ లకు వస్తే 10,500 రూపాయలు చెల్లించి శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు పొందవచ్చున్నారు.తిరుమలకు వచ్చిన భక్తుల పాదరక్షలు భద్రపరిచేందుకు 11చోట్ల కౌంటర్లను ఏప్రిల్ రెండవ వారంలో ఏర్పాటు చేస్తున్నామని ఇఒ తెలిపారు. మార్చి 7వతేదీ మంగళవారం కుమారధారతీర్థ ముక్కోటి ఏర్పాట్లు చేశామని,18నతిరుమలలో అన్నమాచార్య వర్ధంతి ఘనంగా నిర్వహిస్తామ న్నారు. తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో వైద్యసేవలు క్యాన్సర్ రోగులకు వైద్యస లహాలు,సూచనలు ఇవ్వడంతోబాటు ఎప్పటికప్పుడు చికిత్సకు సంబంధిం చిన విషయాలు తెలియజేయడంకోసం క్యాన్సర్‌కేర్‌ట్రాకర్ యాప్‌ను ప్రారం భించామని,దేశంలోనే ఈ యాప్‌ను మొట్టమొదటగా స్విమ్స్‌లోనే ప్రారంభిం చడం జరిగిందన్నారు. తిరుమలలో భక్తులు ప్రియంగా పవిత్రంగా స్వీకరించే అన్నప్రసాదాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి అసహనం, ఆవేదన వెలిబుచ్చారు. గత ఫిబ్రవరి నెలలో వెంకన్నను 18.42లక్షలమంది భక్తులు దర్శనం చేసుకోగా, కానుకలద్వారా 114.29కోట్లు రూపాయలు ఆదాయం లభించిందన్నారు. 92.96లక్షల లడ్డూలు విక్రయించడం జరి గిందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ సదా భార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఐటి జిఎం సం దీప్‌రెడ్డి, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలో గుర్తుకురాని పారిశ్రామిక వేత్తలు ఇప్పుడు కనిపించారా?

### ఎన్నికల స్టంట్ అన్న టిడిపి ఎమ్మెల్యే నిమ్మల



**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగుసంవత్సరాలలో పెట్టుబడులు పెడతా మని, పరిశ్రమలు నెలకొల్పు తామని ముం దుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను పంపేసి, ఎన్నికల ముందు సిఎం జగన్ ప్రజలను మోస గించేలా కొత్త మోసపు మాటలు మాట్లాడుతు న్నారని టిడిపి ఎమ్మెల్యే, అసెంబ్లీ ఉపనా యకుడు నిమ్మల రామానాయుడు ధ్వజమె త్తారు. విశాఖపట్నంలో సమ్మిట్ పెట్టి ఏమి సాధిస్తారని, పరిశ్రమలను పెట్టే వాళ్ళు వస్తారా?లేక కాలక్షేపం కోసం నిర్వహించుకుంటారా అని ఎద్దేవాచేశారు. నెలలో 10వతేదీ దాటినా ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిలో ఉన్న జగన్ ప్రభుత్వంపై ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు తిరగబడుతుంటే ప్రజలను పక్కదారిపట్టిం చడానికి ఇలా మోసపు కార్యక్రమాలకు పూనుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాలుగేళ్ళుగా రాని పరిశ్రమలను ఇప్పుడు ఏమి తీసుకువస్తారు,ఎవరికి రాష్ట్రాన్ని తాకట్టుపెడతారు? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఏడాదిలో వైసిపి ప్రభుత్వం పోవడం ఖాయమని, మళ్లీ ప్రజలు చంద్రబాబు నాయకత్వంలో టిడిపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారని ఆందోళన చెందారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకుని ఈ రాష్ట్రం బాగుపడాలంటే టిడిపికి మంచిరోజులు తీసుకురావాలని ప్రార్థించానన్నారు.

## వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ ఆత్మహాత్యాయత్నం

### కావలి తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**కావలి(నెల్లూరు), మార్చి 3 ప్రభాతవార్త:** వికలాంగుల కాలనీకి రక్షణ కల్పించాలని, వైసిపి నేతల చొరబాటు, దౌర్జన్యాలు అడ్డుకోవాలని వికలాం గుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల



పెట్రోలు పోసుకుంటున్న మండవ దివ్యాంగుల కాలనీలో అక్రమ నిర్మాణాలు

కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు పెట్రోలు పోసుకొని ఆత్మహ త్యాయ త్నానికి పాల్పడిన సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. తీవ్ర సంచల నం సృష్టించింది. పోలీసులు రంగప్రవేశం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి తహాశీల్దార్ కార్యాలయం వద్దకు శుక్రవారం వికలాంగ హక్కుల వేదిక జాతీయ నేత మండవ, వికలాంగ నేతలు వెళ్లారు. తహాశీల్దార్ మాధవరెడ్డి బయటకు వచ్చి తమ గోడును వినాలని,దివ్యాంగుల కాలనీలో వైసిపి నేతల అక్రమ నిర్మాణాల అరాచకాల్ని అడ్డుకోవాలని నినాదాలు చేశారు. తహాశీల్దార్ మాధవరెడ్డి బయటకు రాకపోవడం, కార్యాలయ తలుపులు వేయించి లోపల కూర్చోవడంతో మండిపడ్డ వికలాంగ నేత మం డవ వెంకట్రావు వున్నపళంగా పెట్రోలు వంటి మీద పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వికలాంగులు, అక్కడ వున్న జనం కేకలు వేయడం, నిప్పు అంటించుకోకుండా అడ్డుపడటం జరిగింది. ఆకస్మిక పరిణా మంతో వేసిన కేకలు తహాశీల్దార్ కార్యాలయ ఆవరణం ఉద్రిక్తత వాతావరణానికి గురైంది. సంఘటన సమీపంలో వున్న రూరల్ ఎస్ఐ వెంకట్రావు, టు టౌన్ ఎస్ఐ మాల్యాద్రిలు పోలీస్ సిబ్బందితో పరు గులు తీశారు. ఎటువంటి ఉపద్రవాలు చోటుచేసుకుండా ఆత్మహత్యాయ త్నానికి పాల్పడ్డ వెంకట్రావుపై నీళ్ళు పోశారు. తహాశీల్దార్ కార్యాలయంలోకి మండవను పోలీస్ అధికారులు తీసు కెళ్లారు.చర్చలుజరి పారు. ఈ సందర్భంగా మీడియాతో మండవ వెంకట్రావు మాట్లాడారు. దశల వారీ పోరాటాల ఫలితంగా కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో ప్రత్యేకంగా దివ్యాంగుల కాలనీని నిర్మించుకోవడం జరి గిందన్నారు. అయితే ఈ కాలనీలోకి వైసిపి నేతలు జొరబడి స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నించినం దుకు తప్పుడు కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. ముసునూరు లోని దివ్యాంగుల కాలనీని రక్షించాలని, వైసిపి నేతల అక్రమ చొరబాటుపై తహాశీల్దార్, వీఆర్వోలకు ఫిర్యాదులు చేయడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ అధికారులు తమ మొర ఆలకించకుండా ఆక్రమణ దారులకు మద్దతు ఇస్తున్నారని మండవ వాపోయారు. ఇక చేసేదేమి లేక తహాశీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం జరిగిందని మండవ ఆవేదన వ్యక్తం చేశారు. వికలాంగులకు, వికలాంగుల కాలనీకి రక్షణ కరవైందని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతా ధికారులు వెంటనే స్పందించి దివ్యాంగుల కాలనీలోని స్థలాల్ని ఆక్రమిం చుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వైసిపి నేతలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన 17 మంది విద్యార్థినిలు

**అంబాజీపేట,మార్చి3, ప్రభాతవార్త:** 'ఖేలో ఇండియా' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలు విద్యార్థుల ప్రాణాలమీదకు వచ్చింది.దీనికి బాధ్యులం మేము కాదంటే..మేము కాదు.. అంటూ ప్రధానోపా ధ్యాయుడుతో పాటు తోటి ఉపాధ్యాయులు తప్పించుకోజూసారు. ఫలితం వస్తే అందరికీ..వికటిస్తే ఒక్కరికే..అనేలా ఉన్న ఉపాధ్యాయుల తీరును చూసిన పలు వురు ముక్కున వేలేసుకున్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు ( బాలికలు) శుక్రవారం ఉదయం గం: 11:30లు దాటిన సమయంలో మండు టెండలో 600 మీటర్ల పరుగు పరీక్ష నిర్వహించారు.అప్పటికే కొన్ని పరీక్షలలో పాల్గొన్న 25 మంది విద్యార్థినులు బాగా అలసిపోయి ఉండడంతో ఎండ వేడిమిని తట్టుకోలేక 17 మంది కళ్ళు తిరిగి సొమ్మసిల్లిపోయారు.వీరిలో కొంతమందికి శ్వాస తీసుకోవడంలో ఉబ్బందులు,ఆయాసం,వాంతులు వంటి లక్షణాలతో బాధపడు తున్న విద్యార్థినుల పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కబురు పంపడంతో వైద్య సిబ్బంది



అంబాజీపేట జెడ్పీహైస్కూల్ విద్యార్థినిలకు చికిత్సనందిస్తున్న వైద్యులు,విద్యార్థినిని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న వైద్యురాలు గౌతమి

వచ్చి విద్యార్థినులను పీహెచ్‌సీకి తరలించారు.పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తన వైద్య సిబ్బందితో కలిసి సకాలంలో చికిత్సనందించడంతో త్వరగా కోలుకున్నారు. బాగా నీరసించిన నలుగురు విద్యార్థులు ఎన్.నవ్యశ్రీ,ఆకుల అభినయ శ్రీమహాలక్ష్మి,అడబాల తనూజ,ఎం.మరియమ్మలకు సెలైన్‌ను ఎక్కించారు.వీరంతా సకాలంలో కోలుకోవడంతో ప్రధానోపాధ్యాయులు బీర హనుమంతరావు, ఉపాధ్యాయులు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్ళారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు,అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

**చికిత్స ఆలస్యం అయితే ప్రమాదమే: పీహెచ్‌సీ వైద్యురాలు గౌతమి :** అంబాజీపేట జెడ్పీహైస్కూల్లో విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన సంఘటనలో వైద్య చికిత్స అందిచండంలో ఆలస్యం అయితే ప్రమాదం జరిగేదని పీహెచ్‌సీ వైద్యురాలు వి.గౌతమి తెలిపారు. వేసవికాలం ప్రారంభం కావడంతో ఎండలు బాగా పెరిగా యని, కొంతమంది విద్యార్థినులు ఉదయం అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వచ్చి ఎండలో పరుగు పెట్టడం వలన సొమ్మసిల్లి పడిపోయారన్నారు. సకాలంలో వైద్య సేవలు అందడంతో ప్రమాదం తప్పిందన్నారు.

**విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే, అధికారులు :** అంబాజీపేట జెడ్పీహై స్కూల్లో సొమ్మసిల్లి పడిపోయిన విద్యార్థినులను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,డీఎంఅండ్ హెచ్ఓ ఎం.దుర్గారావుదొర, కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, తహాశీల్దారు తోరం మంగతాయారు,ఇన్‌చార్జి ఎంపీడీఓ ఐ.రత్నంరాజు,ఎంఈఓ జయంతి వెంకట కనకదుర్గ,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యు రాలు బూడిద వరలక్ష్మిలు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

## శివదీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్

### శిష్యరికం ఆమోదించిన స్వామినాధన్ గురుకుల్

### స్వామి అమ్మవార్ల అభిషేకాలకు మరో గురుకుల్

**శ్రీకాళహస్తి,మార్చి 3 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టులకు అభిషేకం చేయటానికి మరో గురుకుల్‌కు దీక్ష ఇచ్చారు. మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా స్థానిక సం ప్రదా యబద్ధంగా జరిగిన కార్యక్రమాల్లో శుక్రవారం ఆలయంలో సురేష్ దం పతులకు కలశస్థానం చేయించారు.

**మూడు రోజులుగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భరద్వాజగోత్రికులు స్వామి అమ్మవార్ల సేవల్లో తరిస్తున్నారు. వారే స్వామి అమ్మవార్ల మూల విరాట్టులను తాకి అభిషేకాలు నిర్వహిస్తారు.ఇది తరతరాలుగా వస్తున్న ఆచారం.ఈ నేపథ్యంలో ఈ ఆలయంలో పురాతన కాలం నుంచి వెంకటేశ్వ రగురుకుల్, సదాశివ గురుకుల్, బాబూ గురుకుల్స్ భరద్వాజ గోత్రీకులుగా మిరాసిదారులుగా ఇక్కడి ఆలయాన్ని పరిరక్షిస్తూ సంప్రదాయంప్రకారం పూ జలు,అభిషేకాలు నిర్వహించేవారు.అయితే 1983 తరువాత మిరాశి రద్దు అయిన తరువాత కొంత కాలానికి వారు ఉద్యోగస్తులుగా మారారు. అప్పటి నుంచి కొత్తతరం పూజలకు సిద్దమయ్యారు. ప్రస్తుతం అభిషేకాలను నిర్వ హించుటకు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, వరదా గురుకుల్, రాజేష్ గురు కుల్, నిరంజన్ గురుకుల్స్ ఉన్నారు.వారే అభిషేకాలు జరపాలి. అంతేకాక వారే స్వామి అలంకరించే నవగ్రహకవచాన్ని తొలగించాలి దర్శన భాగ్యం కల్గించాలి. వీరేకాకుండా ఇటీవల తమిళనాడుకుచెందిన ఓ పూజారికి కూడా దీక్ష ఇచ్చారు.

**శాస్త్రోక్తంగా పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అలంకార గురుకుల్‌గా ఉంటూ స్వామి అమ్మవార్లను ఎంతో ఆకర్షణీయంగా అందంగా తీర్చి దిద్దుతూ ప్రజల మన్ననలను అందుకుంటున్న సురేష్ గురుకుల్ అనే సూరి గురుకుల్‌కు ప్రస్తుతం దీక్షను తీసుకోవటానికి శిష్యరికానికి ఎంపిక చేసారు. సురేష్ దంపతులను తేరువీధిలోని ఇంటి నుంచి ఆలయం మర్యా దలతోపల్లకిలో ఆలయానికి చేర్చారు. యాగశాల వద్ద కలశ స్థాపన చేసారు. యాగశాలలో హోమాలు ఏర్పాటు చేసారు. డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ప్రధానార్చకులు సంబంధం,కరుణాకర్ గురుకుల్స్ సారధ్యంలో పౌరోహితులు అర్ధగిరి యాగశాల పూజలను హోమాలను జరిపించారు. రాత్రి ఆలయ ఆవరణలోనే సురేష్ దంపతులు నిద్రించారు. వారికి ఏర్పాట్లను దేవస్థానం పర్యవేక్షించింది. శుక్రవారం ఉదయం నుంచి ఆలయంలో పూజలు యాగశాలలో ఏర్పాటుచేసిన కలశాలను ఉద్వాసన జరి పారు ఊరేగింపుగా ఆ కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకిం చారు. అలాగే ఆ నీటితోనే సురేష్ దంపతులకు స్నానమాచరింపజేసారు.

**శిష్యరికం :** జ్యోతి గోచరులు భరాద్వాజ వంశ పరంపర స్థలపతులు స్థానికులు మిరాశిదారులు తొండమండలం ఆది-శైవా చార్యులకు గురుస్థానం అయిన వైదికాగమ పీఠాధిపతులు శివచార్యులు తర్పురుష శివగురువులు డాక్టర్ ఎస్.ఎం.కె స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో కార్యక్రమాలు నిర్వ హించారు.ఈ కార్యక్రమాల్లో భరద్వాజ వంశపరంపర స్థలపతులు, స్థానికులు,మికాశిదారులు ఎస్ఎంకె స్వానినాధన్ గురుకుల్,ఎస్ఎంకె శాంతమ్మ, ఎస్ఎంకె శ్రీకాళహస్తీశ్వర గురుకుల్,ఎస్ఎంకె కృష్ణమూర్తి గురు కుల్, ఎస్ఎంకె పరశురాం గురుకుల్స్ పాల్గొన్నారు.శుక్రవారం సాయంత్రం నుంచి సురేష్ గురుకుల్ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు జరిపించారు.ఈ కార్యక్రమాలను టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, వెంకటముని,రాజా, దాములు పర్యవేక్షించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దీక్ష తీసుకున్న సురేష్ గురుకుల్‌తో చైర్మెన్ శ్రీనివాసులు

## ప్రముఖ రచయిత్రి కె.రామలక్ష్మి ఆరుద్ర కన్నుమూత

**హైదరాబాద్ (మలక్‌పేట), మార్చి 3 ప్రభాతవార్త :** ఆరుద్ర సతీమణి రచయిత్రి, కవి కె.రామలక్ష్మి (92) వయోభారంతో మృతి చెందారు. మలక్‌పేట అస్మాన్‌ఘడ్‌లో నివసిస్తున్న ఆమె శుక్రవారం మృతి చెందారు. మొదటి మహిళా జర్నలిస్ట్‌గా పేరు గాంచిన ఆమె జీవనజ్యోతి, గోరింటాకు సినిమాలకుగాను నంది అవార్డును అందు కున్నారు. అదే విధంగా పలు అవార్డులను ఆమె అందుకున్నారు. 1978లో ఉత్తమ జర్నలిస్టుగా రామానాయుడు అవార్డును అందుకున్నారు. 1930 డిసెంబర్ 31న కోట నందూరులో జన్మించిన ఆమె మద్రాసు విశ్వ విద్యాలయంనుండి బిఎ పట్టా పొందారు. 1951నుంచి రచనలు ప్రారంభించారు. ఆంగ్ల, ఆంధ్ర సాహిత్యం, ప్రాచీ నాంధ్ర సాహిత్యం అభ్యసించారు. తెలుగు స్వతంత్రలో ఇంగ్లీష్ విభాగానికి ఉప సంపా దకులుగా పని చేసారు. స్త్రీ సంక్షేమ సంస్థ విధులు నిర్వర్తించారు. 1954లో కవి, సాహిత్య విమర్శకుడు ఆరుద్రతో రామలక్ష్మికి వివాహం జరిగింది. అనంతరం 'రామలక్ష్మి ఆరుద్ర' కలం పేరుతో రచనలు సాగించారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రచయితగా సుమారు 100కు పైగా పుస్తకాలు రచించారు. పలు సినిమాలకు సైతం ఆమె కథలు అందించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె తన నివాసంలో కన్నుమూసారు. రచయిత్రి రామలక్ష్మిఆరుద్ర మృతి పట్ల పలువురు తమ సంతాపాన్ని తెలియజేశారు.

## చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు గల్లంతు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా పెనమలూరు మండలం చోడవరం ఏటిపాయ వద్ద ముగ్గురు యువకులు నీళ్ళలో గల్లంతయ్యారు,ముగ్గురు యువకులు ఏటిపాయలో కొట్టుకుని పోతుండగా సమీప ప్రజలు వారిని రక్షించే ప్రయత్నం చేసారు.ప్రకృత్తి విపత్తుల నియంత్రణ అధికారులకు,పోలీసులకు సమా చారం అందించారు.స్థానికులు చేసారు.ప్రకృత్తి విపత్తుల నియంత్రణ అధికారులు, పోలీసులు, గజ ఈతగాళ్ళు ఏటి పాయలో గల్లంతైన యువకుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.ముగ్గురిలో యువకుడి మృతదేహం గాలింపు చర్యల్లో లభ్యమైంది.మిగిలిన ఇద్దరికోసం గాలింపు చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వీరంతా విజయవాడ మొగలరాజపురానికి చెందిన వారిగా గుర్తించారు. ఈ ఘట నకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

వార్త

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.

-బెంజమిన్ డిజ్రాయలి

# కొండెక్కిన ధరలు!

సన్నాయి నొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల నియంత్రణ విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపు ఆజ్ఞాలేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారుదారులపై ఉక్కుపాదం మోపుతాం అంటూ పాలకులు పదేపదే చెబుతున్నా ఆచరణలో ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలో ఎవరున్నా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.స్వరంమారుతున్నదే తప్ప పాట మాత్రం పాతదేనన్నట్లుగా ఉంది.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళన వ్యక్తం చేసి రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారంలోకి రాగానే మాట మార్చేస్తున్నారు. జీవితం అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్నివర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు.ప్రజల అవసరాలను ముందుగానే పసికట్టి కృత్రిమ కొరతను సృష్టించి ఇష్టానుసారంగానే ధరలను పెంచుకుంటున్నారు. ఒకరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడం లేదు. ఒక పట్టణంలో ఉన్న ధర మరో నగరంలో ఉండడంలేదు. ఈ ధరలు ఇలా కొండెక్కడానికి కారకులెవరో?కారణాలు ఏమిటి? ఎవరికి చెప్పుకోవాలో? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతో పాటు మధ్యతరగతి కుటుంబాలు కూడా కొట్టుమిట్టాడుతున్నాయి.తాజాగా కేంద్రపెద్దలు మళ్లీ గ్యాస్‌ధర పెంచారు. 2014లో మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.414 ఉంటే ఇప్పుడది రూ.1155లకు చేరుకుంది. ఇక వాణిజ్య సిలిండర్ ధరకు అదుపే లేదని చెప్పొచ్చు. ఆనాడు రూ.752 ఉండగా అది ప్రస్తుతం రూ.2325కు చేరింది. దాదాపు మూడింతలకుపైగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. అయితే వాణిజ్య సిలిండర్ ధర వ్యాపారులకు మాత్రమే వర్తిస్తుందని పెద్దలు చెప్పే మాట వినడానికి సొంపుగా ఉన్నా కానీ చివరికి ఈ భారం అంతా మోయాల్సింది వినియోగదారులనే విషయం పెద్దలు విస్మరించకూడదు. పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా భారత రాష్ట్రసమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత రెండు రోజులుగా నిరసనలు జరుగుతున్నాయి. గ్యాస్ సిలిండర్లతో రోడ్లపైకివచ్చి అక్కడే కట్టెల పొయ్యిపై వంటావార్పు లాంటికార్యక్రమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరోకపక్క పెట్రోలు, డీజిల్ ధరలు ఇప్పటికే పెరిగి పోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడిసరుకు క్రూడా యిల్ ధరలు తగ్గినా ఇక్కడ మాత్రం తగ్గే అవకాశాలే కన్పించవు. జిఎస్టీ అన్నా మరోకటయినా అన్నింటిని మోయాల్సింది వినియోగదారుడే. పోని ఉత్పత్తి చేస్తున్న రైతులకు గిట్టుబాటుధర వస్తున్నదంటే అదీ లేదు. అక్కడ పెట్టుబడులు పెరుగుతున్నాయి. గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అల్లాడిపోతున్నారు. రైతుల వద్దపంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా పడిపోతున్నాయి. వారి వద్ద నుంచి ప్రైవేట్‌వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పుడు కొత్తగా చెప్పడంలేదు.ఎప్పటి నుంచో జరుగుతున్నది.రానురాను పెరిగిపోతున్నది. తాజాగా ఉల్లిధరల పరిస్థితే ఇందుకు ఉదహరించవచ్చు. ఉల్లిధరలు రెండు,మూడు నెలల క్రితంవరకు కిలో డెబ్బై, ఎనభై రూపాయలకుపైగా ఉన్నాయి. పంటలు దిగుబడులు వచ్చి రైతులు అమ్ముకుందామనేసరికి ధరలు లోయలోకి పడిపోయాయి. మహారాష్ట్రలో రెండు, మూడు రూపాయలకు కూడా కొనే వారు లేకపోవడంతో రైతులపరిస్థితి వర్ణనాతీతంగాఉంది. ఇవన్నీ రైతుల నుంచి తరలిపోయిన తర్వాత కొరతసృష్టించి రేట్లు పెంచుతున్నారు. కొందరు దళారులు కమీషన్ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తు న్నారు. ఇలా దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధరఇప్పించి వినియోగదారులకు సరైనధరలకు నిత్యావసర వస్తువులను అందించడంలో కీలకపాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు ఇటు రైతులు, అటు వినియోగదారులకు భక్షక కంపెనీలుగా తయారయ్యాయి. తాజాగా ఖమ్మం మార్కెట్లో మిర్చిరైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొందరి దళారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దురదృష్టపరిస్థితులుఏర్పడ్డాయి. ఇందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అంటూ వేదికలెక్కి ఉపన్యాసాలు ఇచ్చే పెద్దలే మార్కెట్ కమిటీ విషయంలో అదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేశారు. నామినేషన్ పద్ధతిని ఎప్పుడు,ఎవరు ఎందుకు ప్రవేశపెట్టారో కానీ ఈమార్కెట్ కమిటీలు రైతులపాలిట శాపాలుగా పరిణమించాయి.ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికకావాల్సిన ప్రజాప్రతినిధులు రైతు ప్రతినిధులకు బదులుగా రాజకీయ కార్యకర్తలను ఈ కమిటీల్లో నియమించుకుంటున్నారు.రాజకీయాలు పునరావాసాలుగా రూపాంతరం చెందాయి. చాలాచోట్ల దళారుల సంక్షేమానికే పని చేస్తున్నాయేమోననిపిస్తున్నాయి. డీజిల్, పెట్రోల్ పెరుగుదల ప్రత్యక్షంగా దేశంలో కోట్లాది మంది వాహనాలపై పడినా పరోక్షంగా వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పెట్టుబడి పెరగడానికి ఇదికూడా ఒక ప్రధాన కారణమైంది. ఒక్క విషయం మాత్రం వాస్తవం.అదుపులేకుండా పెరిగిపోతున్న ఈ ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేదవర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రానురాను ఈవర్గాల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది.ఈసమస్యను ఇలాగే నిర్లక్ష్యంచేస్తే భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించక తప్పదు.

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనజాలదు.



నెహ్రూ

ప్రతీకారాన్ని తీర్చుకుంటే ప్రతి వ్యక్తి తన శత్రువుతో సమానుడే. కాని దాన్ని వదులుకుంటే అతనికన్నా గొప్పవాడవుతాడు.



బేకన్

## ప్రజావాక్కు

### రాష్ట్రానికి గంజాయి ముప్పు!

రాష్ట్రంలో గంజాయిరవాణా,వినియోగం గణనీయంగా పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది. ఈ గంజాయి అక్రమ రవాణా,అమ్మకాల్లో పలువురు అధికారపార్టీ నేతలు పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. మరోవైపు ఇలా పట్టుబడిన గంజాయి, రవాణా వాహనాలు పోలీసు అధికారులు దుర్వినియోగంచేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో తగినంత మంది పోలీసు సిబ్బంది లేకపోవడం, ఉన్నసిబ్బంది రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపనిచేయడంతో అసాంఘిక, అక్రమ, చట్టవిరుద్ధ కార్యక్రమాలను అదుపు చేయడం, సాధ్యంకాదని స్పష్టమవుతుంది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లేక యువత పెడదారి పట్టడం కూడా సమస్యను తీవ్రం చేస్తున్న వైనం పాలకులు గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బలవుతున్న సామాన్యులు

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగావేసి తమ సమీపప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజాబలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు ఇప్పటికైనా మేలుకోకపోతే శాశ్వతంగా కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-ఆర్.బి.రెడ్డి, వెంపల్లి

### హింసావాదం వద్దు

ఇటీవలకాలంలో మనదేశంలో కొన్నిప్రాంతాల్లో పట్టపగలు హత్యలు జరుగుతున్నాయి. కారణాలు ఏవైనా, కారకులు ఎవరైనా హింసావాదం తగదు. బుద్ధుడు, మహాత్మాగాంధీ అహింసయే పరమధర్మంఅన్నారు. హింసావాదం మంచిది కాదు.జాతస్యమరణం ధృవంప్రతిజీవి ఎప్పుడో ఒకప్పుడు మరణించాలి. కానీ అది ప్రశాంతంగా వెళ్లిపోవాలి. చేతనైతే ప్రాణం పోయాలి. ప్రాణం తీయరాదు. మంచి చేయకున్నాపర్వాలేదు. చెడు చేయరాదు. పభుత్వాలు ప్రజలకు దిశ, నిర్దేశనం చేయాలి.

-ఎస్. రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### మైక్రో రుణాల ఉచ్చులో యువత

తెలుగు రాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువవడ్డీ, ఎలాంటి షూరిటీ అవసరం లేకుండా సులభతర విధానంలోక్షణాలలో రుణాలమంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులో పడిపోతున్నారు. మొబైల్‌ల ద్వారా కనీసం నిబంధనలు, షరతులు చదవకుండా అంగీకారం తెలపడంతో యువత మరీ తొందరపాటు ప్రదర్శిస్తున్నారు. దీనికి అలుసుగా చేసుకొని, రుణాలను మంజూరు చేశాక,అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలు చేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే ఫోన్లు చేసి అసభ్యకర విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం, మీడియా ఈ సులభతర రుణాల ఉచ్చులో పడవద్దని ఎంతగాప్రచారం చేస్తున్నా, పాకెట్‌మనీ సులభంగా అందివస్తుండడంతో కనీసం తల్లిదండ్రులు, బంధువుల సలహా కూడా తీసుకోకపోవడం వలనఉచ్చులో పడిపోతున్నారు.బ్యాంకు అకౌంటు, ఆధార్ నెంబర్, పాన్‌కార్డు నెంబర్లు వంటి వ్యక్తిగత డేటా అంతా యాప్ల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### నత్తనడకన సాగుతున్న ప్రాజెక్టులు

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు సక్రమంగానిధులు కేటాయించకపోవడం వలన ఏఒక్క ప్రాజెక్టు పనులు పూర్తికావడం లేదు.కేంద్రప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందేగాని సత్వరం పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించకుండా జాప్యం చేయడం వలన ఎక్కడికక్కడ పనులు ఆగిపోయి నిర్వాసితులకు సైతం పరిహారం అందడం లేదు. ఇక గోరుచుట్టు మీద రోకలిపోటులా కేంద్రప్రభుత్వం అప్పర్ భద్రాలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 5,300 కోట్ల రూపాయల నిధులుకేటాయించి ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనాలకువిఘాతం కలిగించేలా నిర్ణయంతీసుకోవడం బాధాకరం.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకివచ్చారు. పార్టీలు పెట్టారుఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు,గూండాలు,అవినీతిపరులు,నేర చరితగలవారు కోటీశ్వరులను గెలిపించారు.వారి చేతులకి అధికారాన్నిఅందించారు.ఇలాచేసిప్రజలుచాలాపెద్దతప్పు చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పాదయాత్రలతో ప్రజాభిమానం సాధ్యమా?

**ప్రజలెప్పుడూ చైతన్యవంతులే. ప్రజావసరాలు, సమస్యలు ఏమిటో నాయకులకు కూడా తెలియందికాదు. ప్రజలు విపత్తుల బారినపడినప్పుడో లేక ఇతర కష్టాల్లో ఉన్నప్పుడో వారి దగ్గరకు పోవాలి. వారి బాధలు తీర్చినా, తీర్చకపోయినా ఓపికగా వినాలి. ఆపదలో ఉన్నప్పుడు మా గోడు వినేందుకు ఒకరున్నారనే నమ్మకం వారిలో కలిగించాలి. అంతేకానీ ఓట్ల కోసం, సీట్ల కోసం అవసరం ఉన్నప్పుడే పాదయాత్రల పేరుతో ప్రజల దగ్గరకు వెళ్లితే ఏం ప్రయోజనం ఉంటుందో గతంలో ఎన్నోసార్లు రుజువు అయింది. ప్రజల అంతరంగాలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించే నాయకులే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు తప్ప పాదయాత్రలు, సైకిల్,బస్సు యాత్రలతో కాదు.**

దామెర్ల సాయిబాబా

కావడి ఎన్నివంకలు తిరిగినా చివరకు ఇంటికి చేరాల్సిందే నన్నట్లు రాజకీయ నేతలు ఎంతఎత్తుకు ఎదిగినా, ఎన్ని విన్యాసాలుచేసినా ఎన్నికలు అనేసరికి ప్రజలవద్దకు వెళ్లకతప్పదు. ఓటర్లను ఆకర్షించేందుకు సర్వశక్తులు ఒడ్డాల్సిందే. సమావేశాలు పెట్టి ఉపన్యాసాలు ఇవ్వడంలేక రోడ్‌షోలతోనో ఆకర్షించే ప్రయత్నాలతోపాటు,ఏమిచేస్తే తమవైపు మొగ్గుతారో, ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి సమస్యలను అర్థం చేసుకొని హామీల వర్షం కురిపిస్తుంటారు.ఇటీవలకాలంలో పాదయాత్రలతో ప్రజలమనసులో చోటు సంపాదించుకోవచ్చని ఆశలు పెరిగిపోతున్నాయి. పాదయాత్రలు కొందరి జీవితాల్లో ఊహించని మలుపుతీసుకువచ్చింది. అధికారపీఠంవైపు నడిపించాయనేది కొంతవరకు వాస్తవమే కావచ్చు. మండల స్థాయినేతల నుండి, రాష్ట్ర,కేంద్ర స్థాయి నేతల వరకు పాదయాత్ర చేయాలనే ఉబలాటం ఎక్కువైపోతున్నది. వారివారి స్థాయిని బట్టి కొందరు మండలస్థాయిలో చేస్తే, కొందరు నియోజకవర్గ స్థాయిలో, మరికొందరు జిల్లాస్థాయిలో, ఇంకొందరు రాష్ట్రస్థాయిలో యాత్రలు చేసేందుకు ఆరాటపడుతున్నారు. కాలి నడకన చేసే ఈ పాదయాత్రలు ఇప్పటికిప్పుడు ప్రారంభమైనవి కావు. ఏనాటినుంచో ఉన్నాయి. పురాణాల్లో వీటి ప్రస్తావన ఉంది. పాదయాత్ర అని పేరు పెట్టకపోయినా కారణాలు, లక్ష్యం వేరైనా అయోధ్య నుండి శ్రీలంకవరకు శ్రీరాముడు సతి, సోదరుడితోసహా కాలినడకనే ప్రయాణించారు. ఆ నడకద్వారానే అడవుల్లో ఉండే వానరులు, రుషులతో పరిచయం, సాన్నిహిత్యం పెంచుకొని వారి సహాయ సహకారాలతోనే లంకపై విజయం జయించారు.అలాగే పాండవులు అరణ్యవాసం అంతా కాలినడకతోనే సాగింది. వనవాస కాల అనుభవాలను తరువాత జరిగిన కురుక్షేత్రయుద్ధంలో ఉపయోగించుకొన్నారు. రాజుల కాలంలో కూడా కాలినడక ప్రస్తావన ఉంది.ఆధ్యాత్మికవేత్తలు,పీఠాధిపతులు మరెందరో స్వామీజీలు పాదయాత్రలు చేశారు.మానవకళ్యాణం శ్రేయస్సు,శాంతి సౌభాగ్యాలే లక్ష్యాలుగా ఆ పాదయాత్రలు కొనసాగాయి. సనాతన సంప్రదాయాలను విస్తరింపచేయడానికి మానవత్వమే దైవత్వమని చాటి చెప్పడానికి మహోన్నత జ్ఞానసంపదను అందరికి పంచిపెట్టడానికి ఆదిశంకరాచార్యుల్లాగానే చంద్రశేఖర సరస్వతిస్వామి 1918 నుంచి 1939వరకు 21 సంవత్సరాలపాటు భారతదేశమంతాపాదయాత్ర చేశారు.ఇక భూమిలేని నిరుపేదలకు, వ్యవసాయకూలీల సమస్యల గురించి పోరాటంచేయాలనే ఆలోచనలో భాగంగా భూదానోద్యమాన్ని ప్రారంభించిన వినోబాభావే తెలంగాణలోని భూదాన పోచంపల్లి గ్రామం నుండి ప్రారంభమై ఆంధ్రప్రదేశ్‌లో అనేక గ్రామాల్లో కాలి నడకన కలియతిరిగారు.ఎందరో భూస్వాములు స్వచ్ఛందంగా వందలాది ఎకరాలకొద్దీ భూములను దానం చేశారు. స్వాతంత్ర్య సమరంలో భాగంగా మహాత్ముడు చేపట్టిన దండీయాత్ర ఎంతో ప్రభావం చూపింది. 1930మార్చి 12న సబర్మతీ ఆశ్రమం నుండి ప్రారంభమైన ఈ పాదయాత్ర నవ్సారీ జిల్లాలోని దండీ ప్రాంతం వరకు 386 కిలోమీటర్లు కొనసాగింది.కానీ ఇప్పుడు జరుగుతున్న పాదయాత్రల లక్ష్యాలు వేరు.అధికారం కోసం, పదవుల కోసం ఈ పాదయాత్రలు జరుగుతున్నాయని చెప్పొచ్చు. 1983లో మాజీ ప్రధాని చంద్రశేఖర్ కన్యాకుమారి నుంచి ఢిల్లీలో రాజ్‌ఘాట్‌వరకు దాదాపు 4,260 కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి అప్పుడప్పుడు స్థానిక సమస్యలపై చిన్న చిన్న పాదయాత్రలు జరిగినా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రకు అప్పట్లో ప్రాచుర్యం లభించింది.దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ వైభవాన్ని కోల్పోయి అధికారానికి దూరమై ఉనికి కోల్పోతుందేమోనన్న దశలో రాజశేఖర్ రెడ్డి పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి అధికారాన్ని కైవసం చేసుకునే లక్ష్యంగా ఈపాదయాత్రసాగింది. ప్రధానంగా వరుస కరవులతో సాగునీటికి, మంచినీటికి అల్లాడుతున్నగ్రామీణం అంతకంటే అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతల అన్నం దొరక్క, అప్పుపుట్టక ఆత్మాభిమానం చంపుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి. ఒకపక్క కన్నవారిని,ఉన్నఊరిని వదిలి కడుపు చేతపట్టుకొని వలసపోతున్న కూలన్నలు మరొకపక్క,మొత్తం గ్రామీణరంగమే అస్తవ్యస్తమైపోతున్న తరుణంలో రాజశేఖర్‌రెడ్డి జరిపిన పాదయాత్ర గ్రామీణులకు ఆశాజనకంగా కన్పించింది.ఆయన తమకేదోచేస్తారని, తమ బాధలన్నీ పోగొడతారని విశ్వాసం లేకపోయినా తమ గోడు వినేవారు ఒకరున్నారనే భావన ఏర్పడింది.మండుటెండలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నుంచి ప్రారంభించిన ఆయాత్రకు నాలుగైదు రోజుల్లోనే మంచి స్పందన లభించింది. ఒక ఊరి నుంచి మరో

### ఒక్క మాట

ఊరివరకు పార్టీలకు అతీతంగా సామాన్యజనాలు కూడాఆయనతో పాటునడిచారు.అందుకే అప్పట్లో వైఎస్ పాదయాత్ర పట్ల ప్రారంభంలో పెదవి విరిచిన రాజకీయ పెద్దలు ఆ తర్వాత ప్రశంసల వర్షంకురిపించారు.జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. కాంగ్రెస్ పార్టీతోపాటు వైఎస్ వ్యక్తిగతప్రతిష్ట కూడా పెరిగింది. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు 2012 అక్టోబరు రెండున హిందూపురం వద్ద ప్రారంభించి దాదాపు 208 రోజుల పాటు 2,800 కిలోమీటర్లు నడిచి 2013 ఏప్రిల్ 27న విశాఖపట్నం వద్ద ముగించారు.కాంగ్రెస్‌పార్టీకి జీవంపోసిన తన తండ్రి రాజశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ మరో ప్రస్థానం పేరుతో రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల వైఎస్సార్ జిల్లాల్లోని ఇడుపులపాయంవద్ద 2012అక్టోబరు 18నుండి ప్రారంభించినా అనారోగ్య కారణాలతో డాక్టర్లసలహామేరకు తాత్కాలికంగా పాదయాత్రకు ఫుల్‌స్టాప్‌పెట్టి తిరిగి 2013ఫిబ్రవరి ఆరు నుంచి230 రోజుల పాటు 3,112 కిలోమీటర్లు కొనసాగించి 2013 ఆగస్టు 4న ఇచ్ఛాపురంలో ముగించారు. మళ్లీ ఇప్పుడు ఆమె తెలంగాణాలో మొదలుపెట్టిన పాదయాత్ర పోలీసుల అడ్డంకుల మధ్య కొనసాగుతున్నది. ఇక ప్రజాసంకల్పయాత్ర పేరుతో వైఎస్ కుమారుడు జగన్మోహన్‌రెడ్డి అప్పటి ప్రతిపక్షనేతగా 2017 నవంబరు ఆరున ఇడుపులపాయలోనే ప్రారంభమైన యాత్ర 3,648 కిలోమీటర్లు కొనసాగి ఇచ్ఛాపురం వద్ద ముగిసింది. తండ్రిసానుభూతితోపాటు ఆయన చేసిన వాగ్దానాలు, ప్రత్యర్థిపార్టీపై ఉన్న వ్యతిరేకత కలిసివచ్చాయి. ఇవేకాక అడపాదడపా రాష్ట్ర జిల్లానాయకులు కొన్ని సందర్భాల్లో పాదయాత్ర చేసినా అవి అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. ఇక తాజాగా కాంగ్రెస్‌పార్టీ ప్రతిష్టాకరంగా నిర్వహించిన భారత్‌జోడో యాత్ర విజయవంతమైంది.ఆ పార్టీ అగ్రనేతరాహుల్ గాంధీ వెంట వివిధ రాష్ట్రాల నుంచి 117 మంది కాంగ్రెస్‌నేతలు నడకసాగించారు. కన్యాకుమారిలో ఆరంభమై జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్ వరకు కొనసాగింది.పన్నెండు రాష్ట్రాలు,రెండు కేంద్రపాలిత ప్రాంతాల మీదుగా ఈ పర్యటన కొనసాగింది. మళ్లీ రెండోదశ పాదయాత్రకు ఆయన సంసిద్ధమవుతున్నట్లు వార్తలు అందుతున్నాయి.తెలంగాణలో ఎన్నికలు మరో ఏడెనిమిది నెలలు ఉండడంతో ఇప్పటి నుండే పాదయాత్రల హడావుడి ప్రారంభమైంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ పాదయాత్రలకు గత ఆగస్టులోనే శ్రీకారం చుట్టారు. దశలవారీగా పాదయాత్రలు కొనసాగిస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపాదయాత్ర కొనసాగుతున్నది. మరికొందరు రాజకీయ నేతలు కూడా వారి వారి నియోజకవర్గాల్లో పాదయాత్రలు చేసేందుకు ఉబలాటపడుతున్నారు.కానీ అందుకు అయ్యేఖర్చు,తమ పాదయాత్రలో ప్రజలు ఏమేరకు పాల్గొంటారు, ఒకవేళ జనం రాకపోతే పరిస్థితి ఏమిటనే భయం కూడా వారిని వెంటాడుతున్నది. పాదయాత్రలపై అన్ని స్థాయిల్లోనూ చర్చజరుగుతున్నది.అసలు రాజకీయాల్లో ఎదగాలనే వారికి, గుర్తింపు పొందాలనుకునేవారికి పాదయాత్రలు సర్వరోగ నివారిణిగా తయారైంది. ప్రజలను కలుసుకునే పేరుతో యాత్రలు నిర్వహించడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. అన్నింటిలోనూ పాదయాత్ర ప్రజలకుమరింత చేరువలోకి తీసుకువెళ్తుందనే వాదనలో కొంతమేరకు వాస్తవంఉండవచ్చు. పాదయాత్రలు చేసే నాయకుడు ఎంతోకొంత సానుభూతి గడించుకోగలగడనే విషయంకూడా నిజమే కావచ్చు.కానీ పాదయాత్రలకు సమయం,సందర్భం ఉండాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అవసరాలునప్పుడు దుర్భినికి కూడా దొరకని కొందరు నేతలు ఇప్పుడు పాదయాత్రలతో ప్రజలకు దగ్గరవుతామనుకుంటే సాధ్యమవుతుందా?ప్రజాసమస్యలు తెలుసుకోవడంతోపాటు వారినిచైతన్యవంతులను చేసేందుకుతాము పాదయాత్రలు చేస్తున్నామని కొందరు నేతలు ఉపన్యాసాలిస్తున్నారు. దేశస్థాయిలో ఉన్న నేతలుదేశంలోని మారుమూల ప్రాంతాల్లో పర్యటిస్తే వారికి ఆయా ప్రాంతాల ప్రజల సమస్యలు, కష్టాలు అవగాహన అయ్యే అవకాశాలుంటాయి. కానీ స్థానిక నాయకులకు స్థానిక ప్రజల సమస్యలు తెలియవా?పాదయాత్రలు మాత్రమే విజయానికి బాటలు వేయలేవు. ప్రజల దగ్గరకు చేరుకోవడానికి ఇవి ఒక మెట్టుమాత్రమే. ప్రజలెప్పుడూ చైతన్యవంతులే. ప్రజావసరాలు, సమస్యలు ఏమిటో నాయకులకు కూడా తెలియందికాదు. ప్రజలు విపత్తుల బారినపడినప్పుడో లేక ఇతర కష్టాల్లో ఉన్నప్పుడో వారి దగ్గరకుపోవాలి. వారి బాధలు తీర్చినా, తీర్చకపోయినా ఓపికగావినాలి.ఆపదలో ఉన్నప్పుడు మా గోడు వినేందుకు ఒకరున్నారనే నమ్మకం వారిలో కలిగించాలి. అంతేకానీ ఓట్లకోసం,సీట్లకోసం అవసరం ఉన్నప్పుడేపాదయాత్రల పేరుతోప్రజల దగ్గరకు వెళ్లితే ఏం ప్రయోజనం ఉంటుందో గతంలో ఎన్నోసార్లు రుజువు అయింది. ప్రజల అంతరంగాలను తెలుసుకొని సమస్యలను పరిష్కరించే నాయకులే ప్రజల హృదయాల్లో నిలిచిపోతారు తప్ప పాదయాత్రలు, సైకిల్,బస్సు యాత్రలతో కాదు. ●

# దేశ భవిష్యత్తుకు పెను సవాలుగా డ్రగ్స్

రావుశ్రీ

ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశంగా భారత్ విరాజిల్లుతోంది. వివిధరంగాల్లో అభివృద్ధి అనేది యువత మీదనే ఆధారపడి ఉంటుంది అనేది వాస్తవం. నూతన పరిశోధనలకు, ఆవిష్కరణలకు నేటి యువత కృషి చేయాల్సి ఉంటుంది. ఆ విధంగా యువత పురోగతి సాధించాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ విద్య,వైద్యం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో ప్రతీ ఒక్కరూ సమాన అవకాశాలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలి. ఇటువంటి మహా సంకల్పం సాధించడానికి ప్రభుత్వాలు తమ ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంతోపాటు కుటుంబ సభ్యులు ముఖ్యంగా తల్లిదండ్రుల పాత్ర కీలకం అని గ్రహించాలి. మొక్కై వంగనిది మ్రానై ఒంగునా అని పెద్దలు చెబుతారు. అనగా చిన్ననాటి నుంచి పిల్లలకు చదువు,సంస్కారం మంచి అలవాట్లు, ప్రవర్తన నేర్పాలి.అప్పుడు మాత్రమే కుటుంబాలకు, దేశానికి మంచి తరాలను అందించగలం. అయితే ఇటీవల కాలంలో దేశంలో యువతలో చాలా మంది అనేక చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతూ అటు కుటుంబానికి, ఇటు దేశానికి అభివృద్ధి నిరోధకులుగా, సమాజానికి చీడ పురుగులుగా పరిణమిస్తూ వివిధ సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.హత్యలు, మానభంగాలు, ప్రేమ కార్యక్రమాలు, కాదంటే యాసిడ్‌దాడులు, మత్తులకు బానిసలు, సామాజిక మాధ్యమాల్లో విహరించడం, అక్రమ సంబంధాలు, సైబర్ నేరాలు ఇలా అనేకవిధాలుగా మునిగి తేలుతూ ఉంటున్నారు. ముఖ్యంగా యువత, మద్యం, డ్రగ్స్ మత్తులో ఊగిపోతూ మునిగిపోతున్నారు. మనదేశంలోకి డ్రగ్స్ ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల నుంచి ఎక్కువ మోతాదులో చేరుతున్నాయి. పాక్, మయన్మార్ సరిహద్దు ప్రాంతాల నుంచి ఈ డ్రగ్స్ కుప్పలు తెప్పలుగా దేశం నలుమూలల నుంచి వచ్చి చేరుతూ యువతను అన్నివిధాలా నాశనం చేస్తున్నాయి. మయన్మార్‌లోని పర్వత ప్రాంతాల్లో పండిస్తున్న గంజాయి ముఖ్యంగా నల్లమందు అసోం,నాగాలాండ్, మణిపూర్, మిజోరం మీదుగా దేశంలో ప్రవేశిస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. 2018 లో జరిపిన ఒకసర్వేలో దేశంలో 23.2కోట్ల మంది డ్రగ్స్‌కు బానిసయ్యారు అని తెలిపింది. వీరిలో 10-17 సంవత్సరం వయస్సుగల వారు సుమారు 1.5 కోట్ల మంది ఉన్నారు అని తెలిపింది. ఐక్యరాజ్యసమితి యు.ఎన్.ఓ.డి.సి కూడా భారత్ యువతలోని మత్తులకు బానిసలు అవటంపట్ల తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది. 2022 ఫిబ్రవరిలో నాటికి ఒక్క అసోం రాష్ట్రంలోనే 2,878 కేసులు నమోదు చేసి, 4691 మందిని అరెస్టుచేశారు అంటే ఎంతదారుణంగా ఈ దందా కొనసాగుతుందో అర్థంచేసుకోవచ్చు. ఇక 2023, ఫిబ్రవరి 20వ తేదీ నాటికి 1273.65కోట్ల విలువైన డ్రగ్స్‌స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా మత్తు దందాలకు గోల్డెన్ ట్రయాంగల్‌గా పేరు పొందిన ఈసరిహద్దు ప్రాంతాలు దేశ యువతకు డెత్ ట్రయాంగల్‌గా మారుతోంది. ఇక మనదేశంలో హై స్కూల్ స్థాయి నుంచి కళాశాల విద్యార్థుల వరకూ పల్లెటూరు నుంచి పట్టణం వరకు ఈ డ్రగ్స్ మహమ్మారి కరోనా వైరస్ కంటే వేగంగా, విస్తృతంగా వ్యాప్తిచెందుతూ దేశ యువతను కబళిస్తున్నవేళ అందరూ అప్రమత్తంగాఉండాలి.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ వహించాలి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. డ్రగ్ పెడ్లర్స్‌పై ఉక్కుపాదం మోపాలి. సరిహద్దుల్లో నిఘా పెంచాలి. ●

# ఒప్పందాలు అమలు జరపని పామాయిల్ కంపెనీలు!

బొల్లిముంత సాంబశివరావు

ఇండోనేషియాలోని గిరిజన జాతులను పామాయిల్ కంపెనీలు దారుణంగా దోపిడీ చేస్తున్నాయి. వారి భూములను మోసపు వాగ్దానాలతో స్వాధీనం చేసుకుంటున్నాయి. మోసపోయి భూములు కోల్పోయిన గిరిజనులు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వంటనూనెల వాడకంలో పామాయిల్ అత్యధికంగా ఉంది. పామాయిల్ సాగు,ఉత్పత్తిలో ఇండోనేషియా అగ్రస్థానంలోఉంది. విదేశీకంపెనీలు పామాయిల్ వ్యాపారం ద్వారా వేలకోట్ల రూపాయలు లాభాలు పొందుతుంటే పామాయిల్ తోటలకు కేంద్రంగా ఉన్న గిరిజన తెగల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు.భూములు కోల్పోయిన గిరిజనప్రజలకు ఉపాధి సమస్యగా మారటమే కారణం. సంచార తెగలలో ఒరాంగ్ రింబా తెగకు చెందినవాడు. ఈతెగకు చెందినవారు సుమత్రా ద్వీపంలోని అడవిలో నివసిస్తున్నారు.రబ్బరు పండించడం, వేటాడటం, పండ్లను సేకరించడం వారి ప్రధానవృత్తి.1990 ఒక పామాయిల్ కంపెనీ డబ్బులు ఇస్తామని అభివృద్ధి చేస్తామంటూ మారుమూల ప్రాంతమైన టెబింగ టింగికి వచ్చింది. మాయమాటలతో పూర్వీకుల నుంచి హక్కుగా పొందిన వారి భూములను స్వాధీనం చేసుకుంది.భూముల్లో పామాయిల్ మొక్కలునాటింది.స్థానికుల నుంచి వ్యతిరేకత రాకుండా చేసుకునేందుకు ఆప్రాంత ఆర్థికాభివృద్ధికి హామీ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి పెట్టుబడి సమకూర్చుకునేందుకు ప్లాస్మా (అభివృద్ధిచేసిన భూమిలో ఇచ్చేవాటా భూమి) అని పిలిచే ప్లాట్లతో స్థానికులకు భాగం కల్పిస్తామని చెప్పింది. 2008 ఇండోనేషియా చట్టంప్రకారం కంపెనీలు కొత్తగా ప్లాంటేషన్ మొదలు పెడితే అందులో ఐదోవంతు కమ్యూనిటీలకు ఇవ్వాలి. ఇంకా అనేక కంపెనీలు ఇలాంటి వాగ్దానాలుచేశాయి. కంపెనీలన్నీ ఇచ్చిన హామీలను అమలు జరపలేదు. చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చలేదు.ఇండోనేషియాలో గిరిజన తెగల ప్రజల సమస్యల తీవ్రతను తెలుసుకోవడానికి గత రెండు సంవత్సరాలుగా 'ది గెక్కో ప్రాజెక్టు, పర్యావరణ వార్తల సైట్ మొంగాబెతో ఒక బృందంగా కూడా బిబిసి పనిచేసింది. ఈబృందం పరిశోధన ప్రకారం ఒక్క సెంట్రల్ కాలి మంతన్ ప్రావిన్స్‌లోనే ప్లాస్మారూపంలో స్థానికులకు ఇవ్వాల్సిన భూమి 2.5లక్షల ఎకరాలను కంపెనీలు ఇవ్వలేదు. ఈ భూముల విస్తీర్ణత లాస్ ఎంజల్స్ నగరమంతా ఉంది. ఇవన్నీ ప్రభుత్వ డాక్యుమెంట్లతో వెల్లడైన వివరాలే. పామాయిల్ నుండి లభించే లాభాలను కొలిచే సాంప్రదాయ ప్రమాణాల ప్రకారం స్థానిక తెగలు ప్రతిసంవత్సరం 90 మిలియన్ల డాలర్లు (667 కోట్లు) నష్టపోయారు. ఇండోనేషియాలో కార్పొరేట్ కంపెనీల మొత్తం పామాయిల్ సాగులో ఈ ప్రాంతంలోనే ఐదవవంతు ఉంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ డేటాను పరిశీలించినప్పుడు ఇతర ప్రాంతాల్లోని పామాయిల్ తోటల్లో కూడా కంపెనీలు



ఒప్పందాలను అమలు జరపలేదు. ఇండోనేషియా వ్యాప్తంగా ప్రతియేటా వందల మిలియన్ డాలర్లు స్థానిక తెగలు నష్టపోతున్నారు.తమ ప్లాంటేషన్లను స్థానిక కమ్యూనిటీలతో పంచుకోవడానికి చేసిన వాగ్దానాలను, చట్టపరమైన హక్కులను నెరవేర్చటంలో విఫలమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 13 కంపెనీల డేటాను ఐక్యబృందం రూపొందించింది. అందులో కోల్‌గేట్, పామోలివ్, రెకిట్ లాంటి సంస్థలున్నాయి. జాన్సన్ అండ్ జాన్సన్ కెల్లాగ్స్ కంపెనీలు సలీమ్ గ్రూప్ నుంచి పామాయిల్‌ను కొనుగోలు చేస్తాయి.సలీమ్ కంపెనీకి ఒరాంగ్‌రింబా భూమిలో తోటలున్నాయి. ప్లాస్మా నిబంధనలు పాటించడంలో విఫలమై నిషేధాలు ఎదుర్కొంటున్న అనేక కంపెనీలకు సరఫరా జరుగుతూనే ఉంది.అలా సరఫరా అవుతున్న కంపెనీల్లో జాన్సన్ అండ్ జాన్సన్, కెల్లాగ్, మోండెల్జ్ ఉన్నాయి. పామాయిల్ తోటల పెంపకంతో కంపెనీలకు డబ్బుల వర్షం కురిసింది. పెద్దఎత్తున పంట మిల్లుకు చేరింది. సలీమ్ గ్రూప్‌సంస్థ మిలియన్ డాలర్ల ఎడిబుల్ ఆయిల్ ఉత్పత్తి చేసింది. కార్పొరేట్ కంపెనీలు అత్యాశతో ఉన్నాయని అటవీరంగాన్ని పర్యవేక్షిస్తున్న ఇండోనేషియా ఎంపి డేనియాల్ జోహన్‌చెప్పారు.పామాయిల్ కంపెనీలు ఒప్పందాలను అమలు జరపని ఫలితంగా ప్రజలు తీవ్రంగా ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. పామాయిల్ కంపెనీలు ప్లాస్మాను, ఒప్పందాలను అమలు జరపకపోవడంతో భూములు కోల్పోయిన గిరిజనులు గత ఆరు సంవత్సరాలుగా ప్రతినెల ఫిర్యాదులతో నిరసన ఆందోళనలు కొనసాగిస్తున్నారు. వాటిని నిర్బంధంతో అణచివేతకు ప్రభుత్వం పూనుకుంటున్నది. వివాద పరిష్కారానికి 2015లో స్థానిక రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వం వహించిన ఒప్పందంలో సలీమ్ గ్రూప్ ప్లాస్మాను అందచేస్తానని వాగ్దానంచేసి కొత్త ఒప్పందంపై సంతకం చేసింది. అయినా ఒప్పందం అమలు జరగలేదు. ఒప్పందాలు అమలు చేయని సలీమ్ గ్రూప్‌పై ప్రజలు ఆగ్రహం చెందివారి తోటలను ఆక్రమించారు. ప్రజలు అన్నివిధాల కంపెనీ దోపిడీ, దౌర్జన్యాలను ప్రతిఘటించారు. సమస్యకి ఎటువంటి పరిష్కారం లభించలేదు. వ్యవస్థ విఫలమైతే ఇందుకు కారణమని ఇండోనేషియా ఎంపి డేనియల్ జోహన్ అన్నారు. ప్రజల నిరసనల తర్వాత ఒరాంగ్‌రింబా తెగ పూర్వీకుల భూమిని తిరిగివ్వాలని పార్లమెంటరీ కమిషన్ సలీమ్ గ్రూప్‌ని కోరింది. సలీమ్ గ్రూప్ పార్లమెంటరీ కమిషన్ సూచనను పట్టించుకోలేదు. ఇండోనేషియా ప్రభుత్వానికి సలీమ్ గ్రూప్ లాంటి కంపెనీలపై చర్యలు తీసుకునే ధైర్యంలేదు. కారణం వాటి ప్రయోజనమే పాలకులకు ముఖ్యం కాబట్టి. తమ భూములకోసం ఒప్పందాల అమలుకోసం పోరాడుతున్న గిరిజన ప్రజలను నిర్బంధం ద్వారా అణచివేసే విధానాలు అనుసరిస్తున్న ఇండోనేషియా ప్రభుత్వంపామాయిల్ కంపెనీల ప్రయోజనాల కోసం ఎడిబుల్ ఆయిల్ విదేశాలకు ఎగుమతులపై నిషేధాన్ని తొలగించింది. ప్రపంచవ్యాప్తంగా ఆయిల్‌ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో పామాయిల్ కంపెనీలకు బాగా లాభాలు పెరిగి వాటి అధిపతులు బిలియనీర్లుగా మారారు. తమ భూముల కోసం, హక్కుల కోసం పామాయిల్ కంపెనీలకు వ్యతిరేకంగా గిరిజన తెగల ప్రజలు చేసే పోరాటం న్యాయమైనది. ●

# మేఘాలయ సిఎంగా రెండోసారి కాన్రాడ్ సంగ్మా



## గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానన్న సంగ్మా


## 7న ప్రమాణస్వీకారం, హాజరు కానున్న ప్రధాని మోడీ

**షిల్లాంగ్, మార్చి 3:** మేఘాలయలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా తెలిపారు. శుక్రవారం ఆయన ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్‌ను కలిసి రాజీనామా సమర్పించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన బలం ఉన్నదని గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఈ నెల 7న ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఉంటుందని సంగ్మా వెల్లడించారు. ప్రధాని కూడా ఆ కార్యక్రమానికి హాజరవుతారని సంగ్మా తెలిపారు. గురువారం వెల్లడైన ఫలితాల్లో సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ(ఎన్‌పిపి)కి 26 సీట్లు వచ్చాయి. మొత్తం 60 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 31 స్థానాల బలం ఉండాలి. అయితే, ఓ అభ్యర్థి మరణంతో ఓ స్థానానికి ఎన్నిక వాయిదా పడింది. దాంతో, 59 స్థానాలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. తనకు 32మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని సంగ్మా తెలిపారు. తనకు 2 స్థానాలున్న బిజెపితోపాటు ఇద్దరు ఇండెపెండెంట్ సభ్యులు, ఇద్దరు హెచ్‌ఎస్‌పిడిపి సభ్యులు కూడా మద్దతు ఇస్తున్నట్లు సంగ్మా తెలిపారు. 2018 ఎన్నికల్లో బిజెపితో కూటమి ద్వారానే సంగ్మా విజయం సాధించారు. ఈసారి ఈ రెండు పార్టీల మధ్య ఎన్నికల ముందు విభేదాలు తలెత్తడంతో ఒంటరిగా బరిలోకి దిగాయి.

అయితే, సంగ్మా పార్టీకి గత ఎన్నికలకన్నా ఏడు సీట్లు అధికంగానే వచ్చాయి. గత ఎన్నికల్లో మరో మిత్రపక్షంగా ఉన్న యుడిపికి ఈసారి 11 సీట్లు వచ్చాయి. ఈసారి కూడా ఈ పార్టీ సంగ్మా ప్రభుత్వంలో భాగస్వామి అవుతుందా..? లేదా..? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. మరోవైపు టిఎంసి, కాంగ్రెస్ కూడా చెరో ఐదు స్థానాల్లో గెలిచాయి.

# నాపై గూఢచర్యానికి కేంద్రం పెగాసస్ వాడింది: రాహుల్

## కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఆరోపణలు



**కేంబ్రిడ్జ్, మార్చి 3:** లండన్‌లోని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ వేదికగా భారత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. భారత ప్రజాస్వామ్య మూల స్వరూపం ప్రమాదంలో పడిందని ధ్వజమెత్తారు. తనపై నిఘా పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పెగాసస్ ఉపయోగించిందని దుయ్యబట్టారు. లండన్ పర్యటనలో ఉన్న రాహుల్ శుక్రవారం కేంబ్రిడ్జ్ యూనివర్సిటీలో ఎంబిఎ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగించి తనపై గూఢచర్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. '21వ శతాబ్దంలో లెర్నింగ్ టు లిజన్' అనే అంశంపై మాట్లాడిన ఆయన, నరేంద్రమోడీ సర్కారుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.'నా ఫోన్లోకి పెగాసస్ జొప్పించారు. చాలా మంది రాజకీయ నాయకుల ఫోన్లపైనా ఇలాగే నిఘా పెట్టారు. దీనిపై కొందరు ఇంటెలిజెన్స్ అధికారులు నాకు కాల్ చేసి, మీరు ఫోన్లో మాట్లాడేప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండండి. మీ మాటలను రికార్డ్ చేస్తున్నాం అని హెచ్చరించారు. గత కొన్నేళ్లుగా మేం ఇలాంటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాం. ఇక ప్రతిపక్షాలపైన కేసులు సరేసరి. క్రిమినల్ చట్టాల పరిధిలోకి రాని ఎన్నో అంశాల ఆధారంగా నాపైనా కేసులు పెడుతున్నారు' అని మోడీ ప్రభుత్వంపై రాహుల్ మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్యం ఒత్తిడిలో ఉందని, దానిపై దాడి జరుగుతోందని అందరికీ తెలుసు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాల్లాంటి పార్లమెంట్, స్వేచ్ఛాయుత మీడియా, న్యాయవ్యవస్థ వంటి వాటిని నిర్బంధిస్తున్నారు. దీంతో ప్రజాస్వామ్య మూల స్వరూపం ప్రమాదంలో పడుతోంది' అని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమీపంలో పోలీసులు తనను అరెస్టు చేసినప్పటి ఓ ఫోటోను ప్రదర్శించిన రాహుల్, కేంద్రంపై ధ్వజమెత్తారు. 'పార్లమెంట్ హౌజ్ ముందు ప్రతి పక్ష నేతలంతా నిలబడి ఏదో ఒక విషయంపై చర్చించినందుకు వారందరినీ తీసుకెళ్లి జైల్లో పెట్టారు. ఇటువంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. కొన్ని హింసాత్మకంగా మారుతున్నాయి కూడా' అని రాహుల్ దుయ్యబట్టారు. వారం రోజుల పర్యటన నిమిత్తం రాహుల్ ఇటీవల లండన్ వెళ్లారు. కేంబ్రిడ్జ్ యూనివర్శిటీలో ఆయన బిగ్ డేటా, భారత్-చైనా సంబంధాలపైనా ప్రసంగాలు చేయనున్నారు. వారాంతంలో ప్రవాస భారతీయుల సదస్సులో పాల్గొని ప్రసంగించనున్నారు.

# మళ్లీ గరిట తిప్పిన బిల్‌గేట్స్



**న్యూఢిల్లీ, మార్చి 3:** టెక్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ మరోసారి చెఫ్‌గా మారారు. భారత్‌లో పర్యటిస్తున్న ఆయన, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీతో కలిసి గరిట తిప్పారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన సలహా మేరకు, ఈ సారి తృణధాన్యాలతో వంటకం చేసి దాన్ని రుచిచూశారు. గేట్స్ ఫౌండేషన్ ఇండియా ట్రస్టీ, సహ చైర్మన్ అయిన బిల్ గేట్స్, భారత్‌లో జరుగుతున్న 'పోషణతో సాధికారత' ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి స్మృతి ఇరానీతో కలిసి 'శ్రీ అన్న (తృణధాన్యాలు) కిచిడీ' తయారు చేశారు. ఆ కిచిడీని రుచి చూసిన బిల్‌గేట్స్, దాన్ని కొంతమంది చిన్నారులకు స్వయంగా తినిపించారు. ఈ విడియో, ఫోటోలను స్మృతి ఇరానీ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బిల్ గేట్స్‌తో కలిసి ప్రముఖ సెలబ్రిటీ చెఫ్ ఐటన్ బెర్నాత్ చేసిన ఓ కుకరీ విడియో వైరల్ అయిన విషయం విదితమే. అందులో గేట్స్, భారతీయ వంటకమైన రోటీని తయారుచేసి వంటలో తన నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఆ విడియోను చూసిన ప్రధాని మోడీ గేట్స్‌పై ప్రశంసలు కురిపించారు. అంతేనా' ఇప్పుడు భారత్‌లో మిల్లెట్స్ ట్రెండ్ నడుస్తోంది. అని ఆరోగ్యానికి ఎంతో మంచివి. తృణధాన్యాలతోనూ ఎన్నో వంటకాలు చేయొచ్చు. వాటిని కూడా ట్రై చేయండి' అంటూ సలహా ఇచ్చారు. ఇక జీ-20 సదస్సు నిమిత్తం బిల్ గేట్స్ ఇటీవల భారత్‌కు వచ్చారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే మొదటిసారి. పర్యటనలో భాగంగా ఆయన ప్రముఖ పారిశ్రామికవేత్తలు రతన్ టాటా, ఆనంద్ మహీంద్రా, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌ను కలిశారు.

# వేర్వేరు మతాల ప్రేమికులను లవ్‌జిహాద్‌గా చూడలేం బాంబే హైకోర్టు

**ముంబై, మార్చి 3:** ప్రేమలో ఉన్న ఇద్దరు యువతీయువకులు వేర్వేరు మతాలకు చెందినవారన్న ఒకే ఒక్క కారణంతో దానిని 'లవ్ జిహాద్'గా పరిగణించలేమని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ స్పష్టం చేసింది. ముస్లిం యువతి, ఆమె కుటుంబసభ్యులకు బెయిల్ మంజూరు చేసింది. వారికి బెయిల్ నిరాకరిస్తూ ఫిబ్రవరి 26న స్థానిక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను జస్టిస్ విభా కన్కవాడి, జస్టిస్ అభయన వాఘ్వాసేలతో కూడిన డివిజన్ బెంచ్ రద్దు చేసింది. మాజీ ప్రేయసి, ఆమె కుటుంబసభ్యులు యువకుడిని ఇస్లాంలోకి మారమన్నారని, సున్తీ చేయించుకోమన్నారని యువకుడి తరపు న్యాయవాది ఆరోపించాడు. కాబట్టి యువతి, ఆమె కుటుంబ సభ్యులు పెట్టుకున్న ముందస్తు బెయిలు దరఖాస్తును తిరస్కరించాలని అభ్యర్థించారు. అంతేకాకుండా, దీనిని' లవ్ జిహాద్' కేసుగా అభివర్ణించారు. అయితే ఆయన వాదనను కోర్టు కొట్టివేసింది. ఎఫ్ఐఆర్ ప్రకారం, యువకుడు ఆమెతో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని, ఆ తర్వాత పలు అవకాశాలు వచ్చినప్పటికీ ఆమెతో అతడు తెగదెంపులు చేసుకోలేదని కోర్టు ఎత్తివేసింది. ఇప్పుడు దీనికి లవ్ జిహాద్ రంగ పులిమే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రేమను అంగీకరించినప్పుడు అతడు ఇరుక్కుపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయని వ్యాఖ్యానించింది. యువతీ యువకులు ఇద్దరూ మార్చి 2018 నుంచి రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ఆ విషయాన్ని ఆమెతో ఎప్పుడూ పంచుకోలేదు. ఇస్లాంలోకి మారి తనను పెళ్లి చేసుకోవాలంటూ యువకుడిని ఆమె బలవంతం చేసినప్పుడు మాత్రమే అతడు తన కులాన్ని బయటపెట్టాడు. అయినప్పటికీ అమ్మాయి తల్లిదండ్రులు అతడిని వ్యతిరేకించలేదు సరికదా ఆమెను కూడా ఒప్పించారు. అయితే ఆ తర్వాత ఇద్దరి మధ్య చెడడంతో కేసులు పెట్టుకోవడం వరకు వెళ్లింది. యువతి, ఆమె కుటుంబసభ్యులకు బెయిల్ మంజూరు చేసిన కోర్టు, దర్యాప్తు దాదాపు ముగిసింది, కాబట్టి కస్టడీ అవసరం లేదని తేల్చి చెప్పింది.

# పాక్ నెత్తిన మరో టైంబాంబ్!



**ఇస్లామాబాద్, మార్చి 3:** ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో అతలాకుతలమవుతున్న పాక్‌కి మరో భారీ షాక్ తగిలే అవకాశాలున్నాయి. దాదాపు 18 బిలియన్ డాలర్లను జరిమానా రూపంలో ఇరాన్‌కు చెల్లించాల్సి రావచ్చు. ఓ గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణం సకాలంలో పూర్తిచేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇటీవల పాకిస్థాన్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ నూర్ ఆలమ్ ఖాన్ ఓ సమావేశంలో ఈ విషయాన్ని చర్చించారు. గ్యాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ సెస్సు రూపంలో సమీకరించిన 4 బిలియన్ డాలర్లను వినియోగించుకోని విషయాన్ని ప్రస్తావించారు. వాస్తవానికి ఈ నిధులను ఇరాన్ నుంచి పైప్‌లైన్‌ల ద్వారా గ్యాస్ దిగుమతి చేసుకోవడానికి మూడు మెగా ప్రాజెక్టులు నిర్మించేందుకు వినియోగించాల్సి ఉంది. కానీ ఆ ప్రాజెక్టులు నిలిచిపోవడంతో నిధులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. అయితే ఈ పైప్‌లైన్ ప్రాజెక్టు కనుక పాకిస్థాన్ సకాలంలో పూర్తి చేయకపోతే ఇరాన్‌కు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు ఇరాన్‌పై ఆంక్షలు ఉన్నసమయంలో పైప్‌లైన్ నిర్మించి గ్యాస్ దిగుమతి చేసుకొంటే అమెరికా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని పాక్ భయపడుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు అమెరికా మినహాయింపునిచ్చేలా ఒప్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తికాకపోతే ఇరాన్ దాదాపు 18 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో దాదాపు రూ.1.4 లక్షల కోట్లు జరిమానా విధించే అవకాశం ఉందని పాక్ పెట్రోలియం శాఖ కార్యదర్శి వెల్లడించారు. ఈ నేపథ్యంలో తాము అమెరికా రాయబారితో చర్చించామని వెల్లడించారు. ప్రాజెక్టుకు అమెరికా మినహాయింపులు ఇవ్వని పక్షంలో ఇరాన్‌కు చెల్లించాల్సిన జరిమానా సొమ్మును అయినా ఇవ్వాలని కోరామన్నారు. తాజాగా పాక్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కూడా ఇదే రకంగా స్పందించారు. విదేశాంగ శాఖ అధికారులు అమెరికా రాయబారితో మాట్లాడి పరిస్థితి తీవ్రతను వివరించాలని సూచించారు. దీంతోపాటు పెట్రోలియం శాఖ ఇచ్చిన రెండు ఆప్షన్లను కూడా వివరించాలని సూచించారు. వాస్తవానికి ఈ గ్యాస్ ప్రాజెక్టుపై కొన్నేళ్ల క్రితమే ఇరాన్-పాకిస్థాన్ చర్చించాయి. భారత్ కూడా ఈ పైప్‌లైన్ ప్రాజెక్టులో భాగమైంది. కానీ ఆ తర్వాత వివిధ కారణాలతో ప్రాజెక్టు నుంచి వైదొలగింది. ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ అప్పు కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. రుణం ఇవ్వడానికై అంతర్జాతీయ ద్రవ్యనిధి విధించిన షరతులకు ఇటీవలే తలొగ్గింది. రుణ వడ్డీ రేటును 17శాతం నుంచి 19శాతం పెంచడానికి అంగీకరించింది. దీంతో 6.5 బిలియన్ డాలర్ల ఉద్దీపన ప్యాకేజీ నుంచి 1.1 బిలియన్ డాలర్ల అత్యవసర రుణం మంజూరుకు మార్గం సుగమమైంది. ఇలాంటి సమయంలో ఇరాన్‌కు ఏకంగా 18 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి వస్తే, పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది.

# ఎమ్మెల్యే తనయుడి తీగలాగితే..నోట్ల గుట్టలు

**బెంగళూరు, మార్చి 3:** ముడి వస్తువుల కొనుగోలుకు టెండరు ఇప్పిస్తానంటూ ఒక గుత్తేదారు నుంచి రూ.40 లక్షలు లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయాడు ఓ ఎమ్మెల్యే తనయుడు. ఇప్పుడు అతడి ఇంట్లో సోదాలు చేపట్టిన అధికారులు భారీ సొమ్మును గుర్తించారు. సుమారు రూ.6 కోట్ల నోట్ల గుట్టలను గుర్తించినట్లు శుక్రవారం వెల్లడించారు. కర్ణాటకలోని దావణగెరె జిల్లా చెన్నగిరి శాసనసభ్యుడు మాడాళు విరూపాక్షప్ప తనయుడు ప్రశాంత్. ముడివస్తువుల కొనుగోలుకు టెండరు ఇప్పిస్తానంటూ ఒక గుత్తేదారు నుంచి రూ.40 లక్షలు లంచం తీసుకుంటూ గురువారం రాత్రి లోకాయుక్త అధికారులకు దొరికిపోయిన విషయం విదితమే. బెంగళూరు జలమండలిలో చీఫ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ప్రశాంత్, ఈ టెండరు విషయంలో రూ.80 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారనేది ప్రధాన ఆరోపణ. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు లోకాయుక్త అధికారులకు ఉప్పందించడంతో వారు ప్రశాంత్



కార్యాలయంపై ఆకస్మిక దాడి చేశారు. ఇక్కడ లంచం డబ్బులు స్వాధీనం చేసుకున్న అధికారులు అతడి నివాసానికి వెళ్లి సోదాలు నిర్వహించారు. మైసూర్ శాండల్ సబ్బును తయారు చేసే ప్రభుత్వ ఆధీనంలోని కర్ణాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్‌కు విరూపాక్షప్ప చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గురువారం ప్రశాంత్‌ను అధికారులు ఈ కేఎస్‌డిఎల్ కార్యాలయంలోనే అరెస్టు చేశారు. మూడు బ్యాగుల్లో రూ.1.7 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. తాజాగా ఆయన ఇంట్లో రూ.6 కోట్లు గుర్తించినట్లు చెప్పారు. కర్ణాటకలో బిజెపి అధికారంలో ఉంది. త్వరలో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే సిఎంతో సహా అక్కడి నేతలపై తీవ్ర అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో తాజా ఘటన బిజెపిని ఇరకాటంలో పడేసేదే.


# ప్రపంచ నేతల్లోనే మోడీ అత్యంత ప్రియమైన వ్యక్తి: ఇటలీ పిఎం



**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ పర్యటనకు వచ్చిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ప్రధాని మోడీపై ప్రశంసలు కురిపించారు. ఆయన ప్రపంచంలోనే అత్యంత ప్రియమైన నేత అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజామోదం పొందిన మోడీ,ం ప్రపంచ నేతల్లోనే అత్యంత ప్రియమైన వ్యక్తి' అని వ్యాఖ్యానించారు. డిప్యూటీ ప్రధానీ, విదేశాంగ మంత్రి, ఇతర బృందంతో కలిసి ఇటలీ ప్రధాని భారత్‌కు వచ్చారు.

మోడీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం మీడియాతో మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోనే ఆయన కీలక నేత అని నిరూపణ అయిందని, అందుకు ఆయనకు అభినందనలన్నారు.

# మంటల్లో చిక్కుకున్న 42 అంతస్తుల భవనం



## ఒక్కసారిగా వీధుల్లో నిప్పుల వర్షం

**హాంకాంగ్, మార్చి 3:** ఓ భారీ ఆకాశహర్మం మంటల్లో చిక్కుకుంది. దీంతో ఒక్కసారిగా వీధుల్లోకి నిప్పుల వర్షం కురిసింది. ఈ ఘటన హాంకాంగ్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, హాంకాంగ్‌లోని సిమ్ సా సుయ్‌లో 42 అంతస్తుల భారీ ఆకాశహర్మంలో గురువారం అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో నిర్మాణం లోపల ఏవో పెద్ద పెద్దగా పేలుళ్ల శబ్దాలతో అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. దీంతో వెంటనే రంగంలో దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు యత్నించగా, వీధుల్లో కుప్పలు కుప్పలుగా కాలిపోతున్న చెత్తచెదారం ఏదో ఎర్రటి నిప్పుల వర్షం మాదిరి కనిపించాయి. ఈ ఘటన ముందు ఇద్దరు అగంతకులు ఇదే భవనంలోని క్వీన్ ఎలిజబెత్ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చినట్లు స్థానిక స్థలం 1967లో హాంకాంగ్ గవర్నర్ డేవిడ్ ట్రెంచ్ చేత ప్రారంభించబడిన మెరైనర్స్ అనే ఓ క్లబ్ ఉండేది. అయితే ఈ పాత భవనం 2018లో కూల్చివేసి దాని స్థానంలో ఈ 42 అంతస్తుల కింప్టన్ హోటల్‌ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది మంటల్లో పూర్తిగా దెబ్బతింది. దీన్ని సుమారు మూడు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించినట్లు సమాచారం. ఇందులో సుమారు 500కిపైగా గదులు ఉంటాయని అంచనా.

# ఒక్కరోజులో కరోనా కేసులు 283

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,87,162

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 283కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,87,162కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,865 మంది కోలుకోగా 2525 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,710కి చేరగా,79,89,065 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,896కి చేరింది.అందులో 67,57,938మంది కోలుకున్నారు.71,587మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,966కి చేరింది.అందులో 40,33,338 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,921కి చేరింది.అందులో 35,56,764 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# వేల కిలోమీటర్ల దూరంలోని ఇరాక్, అఫ్ఘానిస్థాన్‌లపై దాడులు జరిపిన అమెరికాను ప్రశ్నించరేం?

## రష్యా విదేశాంగమంత్రి సెర్గీలావ్రోవ్

**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలకు అమెరికా, దాని మిత్ర దేశాలే కారణమని రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్రోవ్ విమర్శించారు. ఉక్రెయిన్‌పై తాము జరుపుతోన్న సైనిక చర్యను ఎవరూ తప్పు పట్టేందుకు వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. యుద్ధానికి ముందు ఉక్రెయిన్‌కు పాశ్చాత్య దేశాలు ఆయుధాలు అందించాయని ఆయన అన్నారు. ఢిల్లీలో శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అమెరికా చేసిన యుద్ధాల గురించి మాట్లాడరేమని ఆయన ప్రశ్నించారు.' తమ దేశం నుంచి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇరాక్, అఫ్ఘానిస్థాన్, యుగోస్లావియా, సిరియాపై అమెరికా జరిపిన దాడులపై ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు..? తమ దేశ ప్రయోజనాలకు ముప్పని ప్రకటిస్తూ అమెరికా యుద్ధాల్లో పాల్గొన్నది. వారినెందుకు ఈ విషయంలో ప్రశ్నించరు..? ఇరాక్‌లో అమెరికా చేపట్టిన చర్యలను ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్నదానితో పోల్చకూడదు. స్వతంత్ర దేశంపై అమెరికా రాత్రికిరాత్రే దాడికి దిగింది. కానీ, మేం 10 సంవత్సరాలుగా హెచ్చరికలు చేశాం. వారు చేస్తోన్న చర్యలు తగవని తెలిపాం. ఇవన్నీ ఎక్కడో సముద్రంలో కాదు. శతాబ్దాలుగా రష్యన్లు నివసిస్తున్న సరిహద్దుల్లో జరిగాయ్ని అని లావ్రోవ్ అన్నారు. అలాగే అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, నాటో చీఫ్..రష్యాను వ్యూహాత్మకంగా యుద్ధ క్షేత్రంలో ఓడించాలని చూస్తున్నారని లావ్రోవ్ విమర్శించారు. చర్చలకు ముందుకు రావడంలేదన్న విమర్శలనూ లావ్రోవ్ తిప్పికొట్టారు. గతేడాది సెప్టెంబర్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ..రష్యాకు పుతిన్ అధ్యక్షుడిగా ఉన్నంతకాలం చర్చలు జరపబోమని అన్న



విషయాన్ని లావ్రోవ్ గుర్తు చేశారు. చర్చల విషయంలో ప్రశ్నించాల్సింది తమని కాదని, జెలెన్‌స్కీనని ఆయన ఎదురు దాడి చేశారు. అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో లావ్రోవ్ 10 నిమిషాలపాటు భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మొదలైన తర్వాత వారిద్దరు సమావేశం కావడం ఇదే మొదటిసారి. దురాక్రమణకు ముగింపు పలకాలని, న్యూస్టార్ట్ ఒప్పందంలోకి తిరిగి రావాలని బ్లింకెన్..లావ్రోవ్‌కు సూచించారు. వీరిద్దరూ చివరిగా 2022 జనవరిలో జెనీవాలో సమావేశమయ్యారు. స్టార్ట్ అంటే వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందమని అర్థం. ఫిబ్రవరి 20న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఉక్రెయిన్‌కు వెళ్లి జెలెన్‌స్కీకి సంఘీభావం తెలపడం పట్ల రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ తర్వాత న్యూస్టార్ట్ నుంచి వైదొలుగుతున్నట్లు రష్యా ప్రకటించింది.

# 2035 నాటికి ప్రపంచ జనాభాలో సగానికిపైగా ఊబకాయం సమస్య : వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్

న్యూఢిల్లీ, మార్చి 3 : తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే 2035 వరకెల్లా ప్రపంచ జనాభాలో సగానికిపైగా(51 శాతం) ఊబకాయం, అధిక బరువుతో బాధపడ్తారని వరల్డ్ ఒబెసిటీ ఫెడరేషన్ (డబ్ల్యూఒఎఫ్) హెచ్చరించింది. మరో 12



యేళ్లలో ప్రపంచంలోని 400 కోట్లకుపైగా ఈ సమస్యతో బాధపడ్తారని తాజా నివేదిక పేర్కొన్నది. ప్రస్తుతం ప్రపంచంలోని 38 శాతానికిపైగా జనాభా ఈ సమస్యతో బాధపడుతున్నారని లెక్కలు వేసింది. ఆఫ్రికా, ఆసియాలోని తక్కువ, మధ్య ఆదాయ దేశాల్లో ఈ సమస్య భారీగా పెరుగుతోందని తెలిపింది. ముఖ్యంగా బాలబాలికల్లో సమస్య అధికమవుతోందని నివేదిక పేర్కొన్నది. 'బాలబాలికల్లో ఊబకాయం రేట్లు 2002తో పోలిస్తే 2035నాటికి రెట్టింపు అవుతాయి. ఈ సమస్య వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై యేటా 4 ట్రిలియన్ డాలర్లకుపైగా భారం పడుతుంది. ఇది ప్రపంచ జిడిపిలో దాదాపు 3 శాతానికి సమానం. ఈ సమస్య ఎక్కువగా నమోదవుతున్నదని అంచనా వేసిన 10 దేశాల్లో తొమ్మిది..ఆఫ్రికా, ఆసియాలోని తక్కువ లేదా మధ్య ఆదాయ దేశాల్లే అని డబ్ల్యూఒఎఫ్ నివేదిక పేర్కొంది. బాడీమాస్ ఇండెక్స్(బిఎంఐ) ఆధారంగా ఈ నివేదికను రూపొందించినట్లు డబ్ల్యూఒఎఫ్ తెలిపింది. శారీరక శ్రమ తగ్గడం, ఆహార సరఫరా విధానాల్లో లోపాల వల్ల ప్రాసెస్ చేసిన ఆహారాన్ని అతిగా తీసుకోవడం, సరైన ఆరోగ్య విద్యలేని కారణంగా బరువును నియంత్రించుకోవడంలో వైఫల్యం..ఈ సమస్యకు కారణమవుతున్నాయని నివేదికలో పేర్కొన్నారు. ఊబకాయంపై ప్రపంచ దేశాలు ఇప్పుడే మేల్కొని, తగిన చర్యలు చేపట్టాలని, లేదంటే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని డబ్ల్యూఒఎఫ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ లూయిస్ బౌర్ తెలిపారు. మార్చి 4ను 'వరల్డ్ ఒబెసిటీ డే'గా పాటిస్తారు. ఈ సందర్భంగా ఊబకాయం సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారం నిర్వహిస్తారు.

# స్విస్ మహిళ పట్ల అసభ్య ప్రవర్తన రైల్వే కానిస్టేబుల్ అరెస్ట్

**లక్నో, మార్చి 3 :** స్విట్జర్లాండ్‌కు చెందిన ఓ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన రైల్వే కానిస్టేబుల్‌ను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీ నుంచి లఖ్నో వెళ్తున్న తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ ఘటన జరిగింది. జితేంద్రసింగ్ అనే ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్ స్విస్ మహిళను లైంగికంగా వేధించడమే గాక, ఆమెపై భౌతిక దాడికి యత్నించాడు. పక్కనే ఆమె కాబోయే భర్త ఉన్నా పట్టించు కోలేదు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో.. కాన్పూర్‌లో రైల్వే కానిస్టేబుల్‌ను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. గత యేడాదిన్నరగా జితేంద్రసింగ్ యూపి ఫిరోజాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ప్రయాణీకుల రక్షణ కోసం రైల్వేశాఖలో ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. రక్షణ కల్పించాల్సిన వ్యక్తే ఇలా ఓ విదేశీ మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడం పట్ల ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# స్వరాజ్యానికి అర్థం చెప్పే విధంగా ప్రభుత్వపాలన

- ఇంటింటికి వెళ్తున్నాం, సంక్షేమఫలాలు అందని వారిని గుర్తించి, అర్హత కల్పిస్తున్నాం
- సామాజిక తారతమ్యాల నుంచి ప్రజలు బయటపడేందుకే సంక్షేమ కార్యక్రమాలు
- అవినీతిలేని పారదర్శక వ్యవస్థ ప్రభుత్వ లక్ష్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**విజయవాడ.మార్చి3.ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ స్వరాజ్యానికి అర్ధం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అనా న్నరు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులపై సీఎం జగన్ పూర్తి స్థాయి అధికారులనుంచి తాజా అప్డేట్స్ తీసుకుంటారు.ఆయన ఇందుకు సంబంధించి సమాచార నివేదికలను తెప్పించుకుని తదనుగుణంగా మార్గ దర్శనం చేసారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అందించిన సమా చారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులకు సంక్షేమంపై ఎప్పటికప్పుడు పనులు పురోగతిని గమనించి, ప్రగతి నివేదికలను పరిశీలిచి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తారు,ఈ సందర ్భంగా అధికారులు క్షేత్ర స్థాయి సచివాలయ సిబ్బంది అందిస్తున్న సహకారం ఇప్పటి వరకు పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెసో ్టను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఎఎన్ఎంలు చేసిన కృషి గొప ్పదన్నారు.ఇంటింటి సర్వే చేసి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి దిశ పోలీసు స్టేషన్ పరిధిలోను అత్యధికంగా మహిళా పోలీసు ఉదో ్యగులనే ఏర్పాటు చేసామన్నారు.దిశ యాప్ ద్వారా ఎక్కడ మహిళలపై దాడులు,ఇబ ్బందులు కలిగినట్లు్ల సమాచారం అందితే అక్కడికి పోలీసు సిబ్బంది చేరుకుని,నేరస్తులపై చర్యలు తీసుకుంటున్నారన్నారు.కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టపరిధిలో కేసులను విచారించేందుకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఏర్పాటు చేసామనా న్నరు.పోరెన్సిక్ ల్యాబ్లతో సహా నేర నిరూపణ సాంకేతికంశాలు అందుబాటులో ఉంచామన్నారు.81వేల మంది ,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్దిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా 43లక్షల మంది తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు.విద్యా దీవెన కార్యక్రమం కింద రూ.నాలుగువేల కోట్ల మొత్తాన్ని ఫీజు రీఎంబర్సుమెంటుగా జమచేసామన్నారు.వాహనమిత్ర, రైతుభరోసా, పింఛను కానుక, సున్నావడ్డీ,లా నేస్తం, నేతన్న నేస ్తం, మత్స్యకార భరోసా, అమ్మఒడి, ఆరోగ్యశ్రీ, ఆరోగ ్య ఆసరా,వసతి దీవెన, విద్యాదీవెన,చోదుడు,కాపు నేస్తం,గోరుముద్ద,30లక్షల పట్టాలు,కంటివెలుగు,, పాఠశాలలు, అంగన్వాడీలు,ఆస్పత్రుల్లో ్లను "ూనాడు,నేడు" ఏ ప్రభుత్వ పథకాన్ని తీసుకున్నా పేదరికం నుంచి,సామాజిక తారతమా ్యల నుంచి బయటపడేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నది తమ సంకల్పం అన్నారు.బీసీల కోసం శాశ్వత కమిషన్ను ఏర్పాటు చేస్తూ చట్టం చేసామన్నారు,ఎస్సీ,ఎస్టీలకు విడివిడిగా కమీషన్లు ఏర్పాటు,మాల,మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసామన్నారు.14నెలల్లో అమలు చేసినవి ఎన్ని అమలు కోసం క్యాలెండరు ఇచ్చేసి ప్రారంభానికి సిద్దంగా ఉన్న పథకాలు ఎన్ని అనేవి నిజాయితీగా లెక్క వేస్తే మొత్తం ఇచ్చిన హామీలు 129అన్నారు.వాటిలో83 అమలు చేసామనా న్నరు.ప్రారంభాలకు తేదీలు ఖరారు చేసినవి 30 ఉన్నాయన్నారు.ఇంకా అమలు కావాల్సినవి 16 అన్నారు.మొత్తం 90శాతం వాగ్దానాలు అమలు చేసామన్నారు.మిగిలిన త్వరలో అమలు చేస్తామన్నారు. మద్యనిషేదాన్ని దశల వారి అమలు చేస్తామన్న వాగ్దానానికి అనుగుణంగా అనేక మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గణీయంగా తగ్గాయన్నారు.గతంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం అమ్మకాలను ఉదయం మొదలకుని అర్ధరాత్రుళ్ళు దాటినా చేసే వారన్నారు.గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు దుకాణాలు ఉండేవన్నారు.మనం అధికారంలోకి రాగానే వాటిని పూర్తి నిర్మూలించామన్నారు.ప్రైవేటు రంగంలో లిక్కరు విక్రయాలను నిలిపివేసామన్నారు.మద్యం దుకాణాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తుందన్నారు.గతంలో మాదిరిగా బెల్టు దుకాణాలు లేకుండా చేయగలిగామన్నారు.మద్యం నియంత్రణ కోసం లిక్కరు ధరలు విపరీతంగా పెంచామన్నారు.గతంలో వారానికి అయిదుపసార్లు తాగేవాళ్ళు ఇప్పుడు రెండు సార్లే తాగుతున్నారన్నారు.రాష్ట్రంలో మద్యం శాతం అమ్మకాలు 24శాతం తగ్గాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు.బడుగు,బలహీన వర్గాల, సామాన ్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విదా పరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.



ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచి ్చతంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్థితులను"ూ మనబడి,నాడు,నేడు"తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు.16వైద్యకళాశాలు,మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అయిదు వైద్యకళాశాలలు ఈ ఏడాది నుంచే అందుబాటులోకి వస్తున్నారు.వైద్య ఆరోగ్య వ్యవస్థలో ప్రత్యేక నిపుణత కలిగిన వైద్యులతో పాటు 50వేల వరకు వైద్యులు,నర్సులు ఇతర పారా వైద్యసిబ్బందిని నియమించగలిగామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్ళు అయిన కొద్దికాలంలోనే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల పైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యో గులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఇందులో భాగంగానే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమం ద్వారా ఇంటింటికి ఎంఎల్ఎలు, మంత్రులు,ఇతర స్థానిక సంస్థల ప్రతినిధులను పంపి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తున్నామన్నారు. సంబందిత ఫలితాలు అందని వారికి ఫలాలను కల్పిస్తున్నామన్నారు. ప్రజల మనోభావాలు ఎలా ఉన్నప్పటికి స్ధానిక సంస్థల ప్రతినిధులు సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు.

## గణపతి అనుగ్రహంతోనే లక్షమోదక లక్ష్మీగణపతి హవనము

### స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



కాణిపాకం ఆలయంలో స్వరూపానంద్రేంద్ర సరస్వతి స్వామీజీ

**కాణిపాకం, మార్చి 3 ప్రభాతవార్త:** కాణిపాకం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అతి తక్కువ సమయంలో లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము కార్యక్రమం జరిపించడం ఆగణనాధుని అనుగ్రహమేనని విశాఖ శారదా పీఠాదీశులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనమును ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. తమ పర్యవేక్షణలో జరుగుతున్న ఈకార్యక్రమంను శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాములు శుక్రవారం ఉదయం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా భక్తుల నుదేశించి అనుగ్రహ భాషణ చేశారు. ఈసందర్భంగా చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కాణిపాకం ఆలయంలో మహా గణపతి అనుగ్రహం చేత లక్షమోదక లక్ష్మీగణపతి హవనము హోమం జరుగుతూవుందన్నారు. కాణిపాకం దేవస్థానంలో ఇలాంటి యాగం మొటమొదటి సారిగా జరుగుతోందన్నారు. కొత్తగా కట్టిన కట్టడాలు చాలా అద్భుతంగా నిర్మాణం జరిగిందని తెలిపారు. ఆగమ లోపం లేదు నిర్మాణం అత్యద్భుతంగా జరిగింది అనడానికి అతి తక్కువ సమయంలో లక్ష మోదక లక్ష్మీ గణపతి హవనము యజ్ఞం జరిపించడం ఆగణపతి అనుగ్రహమేనని స్వామీజీ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఆలయ ఛైర్మన్, ఈఓ,పాలక మండలి మూడు రోజుల పాటు ఈయాగాన్ని తమ పర్యవేక్షణలో దిగ్విజయంగా జరగాలని కోరుకుంటున్నారని తెలిపారు. కావున రుషికేష్లో వున్న తాము ఆరోగ్యం సరిగా లేకపోయినా మూడు రోజులు స్వామి సన్నిధిలో జరుగుతున్న లక్ష మోదుక లక్ష్మీ గణపతి మహాయజ్ఞం దివ్యంగా జరగాలి బ్రాహ్మోణోత్తములు చాలా బాగా ప్రశాంతంగా దివ్యంగా చేసి ఈకాణిపాకం గణపతిని దర్శనం చేస్తే ఇంకా గొప్ప ఫలాలు వచ్చేటట్లుగా మీ మంత్ర శక్తిన వుపయోగించి ఈయాగం చేయాలని మనసారా కోరుతున్నట్లు స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

గణనాధుని సేవలో... కాణిపాకం దేవస్థానంలో ఈనెల 3 నుండి 5 వరకు ప్రతిష్టాత్మకంగా జరుగనున్న లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం కార్యక్రమం నిర్వహణకు విచ్చేసిన శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాములు శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. యాగం ప్రారంభానికి ముందు ఛైర్మన్ కార్యాలయ అతిథి గృహంలో బస చేసిన స్వామీజీలు కేరళ, మంగళవాయిద్యాలు నడుమ ప్రత్యేక వాహనంలో ఆలయం వద్దకు చేరుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర ్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామీజీలు స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. వీరి వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్రెడ్డి, సూపరెండెంట్లు కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజినాయుడు, బాబు, మండల వైకాపా కన్వీనర్ బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి ప్రపంచ వన్నెస్డే సంబరాలు

## ఆశ్రమంలో భారీ ఏర్పాట్లు

**వరదయ్యపాళెం,మార్చి 3 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తికి సుమారు 40కిలో మీటర్ల దూరంలోని అమ్మాభగవాన్ ఆశ్రమం,వన్నెస్ ఆలయంలో ఈ నెల 7 నుంచి రెండు రోజుల పాటు"ప్రపంచ వన్నెస్డే' సంబరాలు చేపట్టినట్లు లోకేష్ దాసాజి శుక్రవారం తెలిపారు. ఈ నెల 7 సాయంత్రం ఆరు గంటల నుంచి 8వ తేది రాత్రి ఒంటి గంట వరకు అమ్మాభగవాన్ దర్శనం ఉంటుందని దాసాజి తెలిపారు.శ్రీకాళహస్తికి సమీపంలో వెలసిన అమ్మాభగవాన్ ఆశ్రమం ఏర్పాటు చేసారు.ఇదో ఆధ్యాత్మిక కేంద్రంగా విరాలజిల్లుతుంది.కరొనా కాలంలో రెండేళ్ళ పాటు ధార్మిక కార్యక్రమాలు చేపట్టలేదు.ఇటీవల కాలంలో ఇక్కడ మళ్ళీ అమ్మాభగవాన్ దర్శనాలు ప్రారంభమయ్యాయి. గత నెల నిర్వహించిన సంబరాల్లో లక్షలాది మంది హాజరయ్యారు.దీక్షలు స్వీకరించారు.దేశ విదేశాల నుంచి వేలాది ముఖ్యులు హాజరై దీక్ష తీసుకున్నారు.పూర్వ వైభవం తీసుకువచ్చారు.ప్రపంచ వన్నెస్ డే సంబరాలు: అమ్మాభగవాన్ ఆలయంలో ఈ నెల 7న"ప్రపంచ ఒన్నెస్ డే' సంబరాలను నిర్వహించనున్నట్లు లోకేష్దాసాజివివరించారు.ఇక్కడ రెండు రోజుల పాటు వేలాది మంది అతిధులు హాజరౌతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మాభగవాన్ దర్శనం నిరాటంకంగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రీతాజి, శ్రీకృష్ణాజీలు దీక్షలు తీసుకుంటారని తెలిపారు. ఈ సందర్బంగా మెడిటేషన్ వచ్చిన వారు సంబరాలు జరుపుకొనుటకు ఏర్పాటు చేసారని వివరించారు. ఇదో సంబరాలుగా ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు.

## శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి03,ప్రభాతవార్త** లోక కల్యాణం కొసం దేవస్థానం గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్త్రనామపూజలు,స్వామివారికి సహస్త్రనామార్చన జరిపించబడింది.చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## ఘనంగా ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం ఎస్వీ జూపార్కులో పలు కార్యక్రమాలు

**తిరుపతి ప్రెస్క్లబ్,మార్చి 3 ప్రభాతవార్త:** శుక్రవారం ప్రపంచ వన్యప్రాణుల దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల(ఎస్వీ జూపార్కు) నందు క్యూరేటర్ సెల్వం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు చేపట్టారు.ఇందులో మొదటగా ప్రముఖ కెమెరా సంస్థ అయినో కెనాన్'



ప్రతినిధులు మన రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు, కడప, అనంతపురం, రైల్వేకోడూరు,శ్రీకాళహస్తి తదితర ప్రాంతాల నుండి వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీపై ఆసక్తితో జూ పార్కుకు విచ్చేసిన 30 మంది విద్యార్థులకు ఫోటోగ్రఫీపై శిక్షణ ఇచ్చారు.అనంతరం జూలో పనిచేసే సిబ్బందికి జంతువుల నుండి వ్యాపించే జబ్బుల(జూనోటిక్ డిసీజెస్)గురించి,అలాగే ఆ జబ్బుల బారిన పడకుండా తమను తాము ఎలా రక్షించుకోవాలో"స్విమ్స్' నుండి విచ్చేసిన వైద్యులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా తిరుపతి అకడమిక్ హైట్స్ స్కూల్ విద్యార్థులకు వన్యప్రాణులపై చిత్రలేఖనం,క్విజ్ పోటీలు నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విద్యార్థులకు జూ పార్కు క్యూరేటర్ సెల్వం చేతులమీదుగా బహుమతులతో పాటు సర్టిఫికెట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో జూ పార్కు అసిస్టెంట్ క్యూరేటర్ వి.మాధవరావు,స్విమ్స్ వైరాలజీ డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా॥అంజు వర్మ,డా॥పద్మలత, డా॥నాగరాజ, వెటర్నరీ కన్సల్టెంట్ డా॥మాధవ,పెద్ద సంఖ్యలో జూ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టపగలే మహిళ గొంతుకోసిన దుండగుడు

### శ్మశానవాటికలో బంధించి హత్యాయత్నం

**నాగర్కర్నూల్ ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త:** పట్టపగలే మహిళలను స్మశాన వాటికలో బంధించి గొంతు కోయడంతో ప్రాణాలతో బయటపడిన సంఘటన నాగర్కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... తిమ్మాజిపేటకు చెందిన కొత్త నరసింహ భార్య కొత్త జంగమ్మ అనే మహిళా రైసు మిల్లు సమీపంలోని స్మశాన వాటికలోని మహిళల బాత్రుంలోకి తీసుకెళ్లారు. అక్కడ మహిళాను బంధించి గొంతు కోశాడు. గొంతు కొసిన వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. రక్తస్రావం కావడంతో తట్టుకోలేక తన కట్ల తొలగించుకొని కిలో మీటర్ మేర గ్రామంలోని హుసేని ఆలం దర్గా వరకు వచ్చి అక్కడే పడిపోయింది.


సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ, ప్రజా ప్రతినిధులు నాయకులు బాధితురాలితో మాట్లాడే ప్రయత్నం చేశారు. బాధితురాలిని హుటాహుటిన పోలీసులు, నాయకులు మహబూబ్నగర్లోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తిమ్మాజిపేటకు చెందిన కొత్త జంగమ్మ అనే మహిళాను పథకం ప్రకారం గొంతు కోసి హత్యాయత్నం చేశాడని, అక్కడ జరిగిన సంఘటనలను బట్టి తెలుస్తోంది. స్మశాన వాటిక వైపు ఎవరు వెళ్లరని భావించిన ఆగంతకుడు స్మశాన వాటికలోని మహిళల బాత్రూంలోకి తీసుకెళ్లి అక్కడే కట్టేసి హత్యాయత్నం చేశాడు. మరుగుదొడ్డిలో గొంతు కోయడంతో మరుగుదొడ్డిలో రక్తం పడింది. మరుగుదొడ్డిలో మహిళను కట్టివేసినట్లు అక్కడ ఆధారాలు కనిపిస్తున్నాయి. ఎస్ఐ శంషుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.

సర్పంచ్ వేణుగోపాల్గౌడ్, ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, బహదూర్, జోగు ప్రదీప్, జగన్ రాజు, కొత్త వెంకటేష్, కాళ్ల రాజు, సురేందర్, మహబూబ్ నగర్కు వెళ్లి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. సంఘటకు సంబంధించిన బాధ్యుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# సమస్యలపై పోరాటానికి ఉద్యోగులు సిద్ధం

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆస్కార్రావు

**గుంటూరు విద్య, మార్చి 3,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సమావేశం వ్యవసాయశాఖ సమావేశ మందిరంలో జరిగింది.జిల్లా అధ్యక్షుడు చాంద్బాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కార్రావు ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రాజు,రాష్ట్ర సెక్రటరీ విజయకుమార్,ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ బాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఆస్కార్రావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగులు సమస్యలపై పోరాటానికి సిద్ధమని,ఉద్యోగరీత్యా అన్ని శాఖల ఉద్యోగులు చాలా దయనీయ పరిస్థితిలో ఉన్నారన్నారు.నెలనెలా బకాయిలు వేలకోట్ల రూపాయల మేరకు రోజు రోజుకు మరింత గా పెరుగుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న కాలంలో ఆర్థిక భారం పెరిగితే మనహక్కుగా రావాల్సిన చెల్లింపులు సాధించుకోలేమని ఉద్యోగులకు రావాల్సిన న్యాయపరమైన బకాయిలు,సంవత్సరాలకు పైబడి పెండింగ్లో ఉన్న విషయం దుందృష్ ్టకరమని పేర్కొన్నారు.ఇప్పటికే 14వేల కోట్లు రూపాయలు బకాయి ఉంది.మార్చి నెలాఖరుకు మరింత బకాయిలు పెరిగిపోతే ప్రత్యామ్నాయం మేంటని ప్రశ్నించారు.ప్రభుత్వంపై విపరీతమైన ఆశలు పెట్టుకున్న ఉద్యోగుల నిరాశ నిస్పృహతో కొట్టుమిట్టాడుతున్నారు.ఈ ప్రభుత్వం మాది మనది అని నమ్మి ఏరి కోరి తెచ్చుకున్నామనే భావన కలిగిన ఉద్యోగులు ప్రస్తుత చర్యలపై తీవ్ర ఆవేశ కావేశాలకు లోనై ఉన్నారన్నారు.చాలామంది ఉద్యోగులు జిపిఎఫ్ ఖాతానుంచడి రూ.40వేల నుండి రూ.60వేల వరకు మాయమయ్యాయనే విషయాన్ని సాక్షాత్తు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతరామ్



దృవీకరించారనన్నారు.ఆర్టికల్ 309ఫైనాన్షియల్ కోడ్ 72,జీవో 223 పేమెంట్ ఆఫ్ వేజెస్ యాక్టు 1936 పంజాబ్ రూల ్స 1965ఏపి పేమెంట్ ఆఫ్ శాలరీ సెండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ్ర ఆఫ్ డిస్క్వ క్వాలిఫికేషన్ యాక్టు 1953 ది సుప్రీంకోర్టు జడ్జెస్ శాలరీస్ యాక్టు 1954 అండ్ 1956 ఇవి ఒకటో తారీఖున జడ్జిలకు కార్మికులకు ప్రజాప్రతినిధులకు ఉన్న చట్టాల మాదిరిగా ఏపిలో కూడా 1వ తారీఖున చెల్లింపులకు చట్టంచేయాలని ప్రజా ప్రతినిధులకు ఒకటో తేది చెల్లింపు చట్టం చేయాలని డిమాండ్చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రాజు మాట్లాడుతూ ఎఫ్ఆర్ఎస్ రద్దుచేయాలని పెండింగ్ బకాయిలను చెలి ంచాలని డిమాండ్ చేశారు.గవర్నర్ను ఏపిజిఈఎ సంఘం నాయకులు కలవడం సరైన విధానమేనని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ విలేజ్వార్డు సెక్రటరీలకు 9నెలల జీతం ఇవ్వలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా వింగ్నాయకులు ఎల్ పద్మావతి,లక్ష్మీసామ్రాజ్యం జిల్లా ఆర్గనైజింగ సెక్రటరీ కరీముల్లా షాఖదరి,పట్టణ అధ్యక్షులు వై నాగేశ్వరరావు పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి మహేష్ భరత్కుమార్, శేషారావు,నాగభూషణం,గ్రామవార్డు సచివాలయం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పర్యవేక్షణలో రాజీపడొద్దు

## వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కొత్వాల్ సమీక్ష



వరుస పండగల దృష్ట్యా బందోబస్తు, సిసిటివిల పనితీరుపై కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమావేశమైన కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఈ నెలలో వరుసగా రానున్న హోలి, ఉగాది, శ్రీరామనవమి పండగలకు బందోబస్తుతోపాటు నగరంలో సిసిటివిల నిర్వహణపై సిటీ కొత్వాల్ ఆనంద్ శుక్రవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు, క్రైం అండ్ సిట్ అదనపు పోలీసు కమిషనర్ ఎఆర్ శ్రీనివాస్‌తోపాటు అన్ని జోన్ల డిసిపిలు, అదనపు డిసిపిలు పాల్గొన్న ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఈ నెలలో వరుసగా పండగలు వస్తున్నందున శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎక్కడా రాజీ లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పండగల సందర్భంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడాలని ఆయన కోరా రు. దీంతోపాటు నగరంలో వున్న సిసిటివిలు సవ్యంగా పనిచేసేలా చూడాలని, దీంతోపాటు కొత్త సిసి కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ యన కోరారు. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు కానున్న డి.కాం (డ్రోన్ అండ్ కెమెరాల నిర్వహణ) ప్రాజెక్టు పగడ్బందీగా అమలయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. సిసి టివిల పనితీరుపై థర్డ్ పార్టీ తనిఖీలు నిర్వహిస్తామని, ఈ క్రమంలో ఎక్కడా తేడా రాకుండా ఆయా జోన్ల అధికారులు జాగ్రత్తగా వుండాలని కమిషనర్ ఆదేశించా రు. సిసి టివిల వల్ల నేరాల నివారణ సులభమైనందున వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ ద్వారా లైసెన్స్‌ల కోసం వస్తున్న దరఖా స్తులు పెరిగాయని, ఈ పద్ధతి బాగుందని ఆయన అన్నారు. పోలీసులు ఆరోగ్యంగా వుండేందుకు మరి న్ని ఆరోగ్య పథకాలు అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా నూతన్, సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

# తిరుమలపై విద్యుత్ 'ధర్మ రథాలు'

≫ ఉన్నాయి. ఎ,బి విభాగాలుగా ఈ బస్సులు ఎంతోకాలం నుంచి తిరుగుతున్నాయి. తిరుమలలో పర్యా వరణ పరిరక్షణ, కాలుష్యనియంత్రణకు విద్యుత్‌తో నడిచే బస్సులను విరాళంగా అందించేందుకు ఒలెక్ట్రాసంస్థ ఇప్పటికే టిటిడికి హామీ ఇచ్చింది. ఈ 10 ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే అందజేయడానికి చర్యలు తీసు కుంది. ఈ బస్సులను టిటిడి రవాణా విభాగం జిఎం శేషారెడ్డి,రవాణా విభాగం అధికారులతో కలసి పని తీరును, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఇదివరకు డీజిల్‌తో నడిచే బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెడుతున్నారు. ఈ బస్సులు తీసుకువచ్చే విషయంపై శుక్రవారం తిరుమలలో మీడియాతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పలు అంశాలు వెల్లడించారు. తెల్లవారుజామున 3గంటల నుంచి అర్ధరాత్రి 1గంట వరకు తిరుమ లలో అనేక చోట్లకు ఈ ధర్మరథాలు తిరుగుతున్నాయి. లక్షలాదిమంది భక్తులను గమ్యస్థానాలకు ఉచితంగా చేరవేస్తున్నాయి. ఈ స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి. ఇవి ఎంతగానో భక్తులకు ఉపయోగకరంగా మారనుందని ఇఒ తెలిపారు. అంతేగాక ఉచిత ధర్మరథాల బస్సులకు ఇంధనం ఖర్చుకూడా పొదుపు అవుతుందన్నారు.ఇప్పటికే తిరుమలలో టిటిడి అధికారులు ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్రవాహనాలు, చివరకు భక్తులను తిరుమలకు, తిరుపతికి చేరవేయడానికి ఆర్టీసి అధికారులు కూడా 40వరకు ఎలక్ట్రిక్ బస్సులను వినియోగిస్తూ సత్ఫలితాలు పొందుతున్నారు. త్వరలో ఉచిత బస్సులు కొండపై ఎలక్ట్రిక్‌తో నడిచేవి రానుం డటంతో భక్తులకు శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యం నుంచి పూర్తిగా రక్షించినట్లేనని చెబుతున్నారు.

# సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేయాలి

### దొడ్డుబియ్యం పంపుతున్నారంటూ అధికారులపై పౌర సరఫరాల శాఖ కమిషనర్‌కు జాజుల ఫిర్యాదు

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నటువంటి కళాశాల వసతిగృహాలు, బిసిగురుకులాల్లో సన్నబియ్యం పేరుతో గతంలో మాదిరిగానే మళ్ళీ దొడ్డుబియ్యం సరఫరా చేస్తున్నారని ,దొడ్డు బియ్యంలో మెరిగెలు,రాళ్ల రావడంతో విద్యార్థులు దొడ్డు బియ్యం తినలేక అర్థాకలితో పస్తులు ఉంటున్నారని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శుక్రవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను కలిసి సంక్షేమహాస్టళ్లకు అందిస్తున్న బియ్యంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో కళాశాల వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లల్లో ,బిసి గురుకులాల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్తుంటే పౌరసరఫరాలశాఖ అధికారులు మాత్రం దొడ్డు బియ్యం, మెరుగులు, రాళ్లు ఉన్నటువంటి బియ్యాన్ని సరఫరా చస్తున్నారని ఈబియ్యంతో వండిన అన్నం ముద్దలు ముద్దలుగా ఉండటంతో విద్యార్థులు అవి తిని తరచూ అనారోగ్యంపాలు అవుతున్నారన్నారు. పౌరసరఫరాల కమిషనర్ అనిల్ కుమార్ వెంటనే స్పందించి అన్ని జిల్లాల డిప్యూటీ జనరల్ మేనేజర్లతో మాట్లాడి సంక్షేమ హాస్టళ్లలో,బిసి గురుకులాల్లో వేసేటువంటి బియ్యాన్ని ఏవిధంగా ఉన్నాయో తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదేశించినట్లు శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

# పోటీ చేయడం ఖాయం.. గెలవడం పక్కా

### సర్వే పేరుతో జిమ్మిక్కులను మానుకోవాలి: మాజీ మంత్రి నాగం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 3, ప్రభాతవార్త:** కొందరు రాజకీయ నేతలు ప్రజలను మోసం చేసేం దుకు రాజకీయ జిమ్మి క్కులతో సర్వేల పేరుతో తనపై దుష్ప్రచారం చేస్తు న్నారని, వెంటనే వాటిని మానుకోవాలని, రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడం ఖాయమని, గెలువడం పక్కా అని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు తప్పుడు సర్వేలను సృష్టించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం తగదని, ఆరు పర్యాయాలు ఎమ్మెల్యే గెలుపొందిన తనకు ఎన్నికల్లో అనుసరించాలి ్సన వ్యూహాలపై ఎంతో పట్టు ఉందని, 15 సంవత్సరాలుగా వైద్య సేవలు, 30 సంవత్సరాలకు పైగా రాజకీయ సేవలు అందించిన తనను గెలిపించడం ఖాయమని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఊయ్యాలవాడ సమీపంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను తప్పుద్రోవ పట్టించి మోసపు హామీలను ప్రకటించి ఎన్నికల రోజున రైతుబంధు వేయడం వల్లే తాను ఓటమి చెందానని, రాబోవు ఎన్నికల్లో తన సత్తా చాటుతానన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి, జెడ్పీటీసీ సుమిత్ర బాలయ్య, మున్సిపాలిటి అధ్యక్షులు తిమ్మాజిపేట పాండు, నాయకులు నారాయణగౌడ్, అహ్మద్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



డిఎస్సీ 2008 అభ్యర్థుల ధర్నాకు మద్దతు తెలుపుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

# డిఎస్సీ-2008 బిఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 3, ప్రభాతవార్త:** డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ అభ్యర్థులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 33 జిల్లాల డీఎస్సీ 2008 బీ.ఎడ్ మెరిట్ క్యాండిడేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సాంబశివరావు మద్దతు తెలిపి మాట్లాడుతూ డీఎస్సీ 2008 అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా న్యాయం జరగక పోవటం విచారకరమని అన్నారు. తక్షణమే డీఎస్సీ 2008 అభ్యర్థు లకు న్యాయం చేయాలని, వారికి న్యాయం జరిగేవరకు సీపీఐ అండగా ఉంటుం దని హామీ ఇచ్చారు. ఓయూ జేఏసీ ఛైర్మన్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ 2009 నుండి డీఎస్సీ అభ్యర్థులు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. గత సెప్టెంబరులో హైకోర్టు కూడా తీర్పు ఇచ్చినప్పటికీ ఇంత వరకు ప్రభుత్వం స్పందించకపోవటం అన్యాయమని అన్నారు. అసోసియేషన్ అధ్యక్ష ఎల్.రవి, ప్రధాన కార్యదర్శి మహ్మాద్ ఫరీద్ మాట్లాడుతూ 2016లో మాకు ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఆ హామీని అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ 2008 ఆంధ్రా అభ్యర్థులకు అక్కడ ఉద్యోగాలు వచ్చాయి కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, హైకోర్టు తీర్పును అమలుపరచాలని, డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ నాయక్, ఉపాధ్య క్షులు ఎం.భాస్కర్, 33 జిల్లాల డీఎస్సీ 2008 అభ్యర్థులు పాల్గొన్నారు.

### లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు

# 33శాతం రిజర్వేషన్ అంటూ ఎమ్మెల్సీ కవిత కొత్తరాగం

● వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి బిడ్డ మహిళలకు 33శాతం రిజర్వేషన్ కొత్త రాగం అందుకోవడం విడ్డూరంగా ఉందని వైఎస్సా ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. బంగారం పోయిందని దొంగలే ధర్నా చేసిందన్నారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన మీరు, మహిళలకు 33శాతం సీట్లు ఎందుకు కేటాయించలేదన్నారు. 2014 ఎన్నికల్లో మహిళలకు ఇచ్చింది ఆరు సీట్లు అంటే 5.88శాతం అని, ఇదేనా మహిళలకు మీరు ఇచ్చే గౌరవం అన్నారు. 2018లో మహిళలకు నాలుగు సీట్లు అంటే 3.36శాతం ఇచ్చారని, శాసన మండలిలో 34 మంది సభ్యులు అంటే మూడు సీట్లు అన్నారు. అంటే 8.82శాతం ఇదేనా మహిళల పట్ల మీకు ఉన్న చిత్తశుద్ధి అన్నారు. 17 పార్లమెంటు స్థానాలకు మహిళలకు రెండు సీట్లు అంటే 11.76శాతం అన్నారు. తెలంగాణలో తొలి కేబినెట్‌లో మహిళలకు చోటు లేదని, ఇప్పుడు ఇద్దరు ఉన్నారన్నారు. మహిళలకు రిజర్వేషన్ అమలు చేయడంలో మీ తండ్రికి వచ్చిన అడ్డంకి ఏమిటని ప్రశ్నించారు. మీరు దీక్ష చేయాల్సింది ఢిల్లీలో కాదు, ప్రగతిభవన్ ముందు, ఫాంహౌజ్ ముందు అన్నారు. బతకమ్మ ఆడుతూ లిక్కర్ స్కాంకు పాల్పడిన మీరు మహిళలకే తలవంపులు తెచ్చారన్నారు. ఇప్పుడు ఆ స్కాంను పక్కదారి పట్టించేందుకు ఈ కొత్త డ్రామాలు ఆడుతున్నారన్నారు.

### ప్రాణాలకు తెగించి పోరాడిన అప్పటి మెయిన్‌సెంట్రీ వెంకట్‌రెడ్డికి

# రాచకొండ సిపి చౌహాన్ అభినందనలు



గతంలో సెంట్రీగా విధులు నిర్వహించిన వెంకట్‌రెడ్డిని అభినందిస్తున్న సిపి పిఎస్ చౌహాన్

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), మార్చి 3, ప్రభాతవార్త:** అలనాటి బొమ్మల రామారం పోలీస్ స్టేషన్‌పై సాయుధ నక్సలైట్ దాడిని గుర్తు చేసుకుని అప్పుడు విధుల్లో ఉన్న గుత్త వెంకట్ రెడ్డిని రాచకొండ సీపీ పీఎస్ చౌహాన్ అభినందించారు. 1999 వ సంవత్సరంలో తను నల్గొండ ఏఎస్‌పిగా పనిచేస్తున్న సమయంలో బొమ్మలరామారం పోలీస్ స్టేషన్ మీద జరిగిన నక్సలైట్ ధాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ గుత్త వెంకట్ రెడ్డిని శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని తన ఆఫీస్‌కు పిలిపించుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని వారిని అభినందించారు. 1999 జనవరి 30న అర్థరాత్రి హఠాత్తుగా జరిగిన సాయుధ నక్సలైట్ దాడిలో ప్రాణాలకు తెగించి ఎదుర్కొన్న ఏడుగురు పోలీస్ సిబ్బందిలో ఒకరైన వెంకట్ రెడ్డి అర్థరాత్రి నుంచి తెల్లవారు జాము వరకు జరిగిన నలబై మందికి పైగా పాల్గొన్న ధాడిలో అప్పుడు మెయిన్ సెంట్రీగా భాధ్యతలు నిర్వర్తిసున్న కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి తన తోటి ఆరుగురు సిబ్బందితో కలిసి ప్రాణాలను లెక్క చేయకుండా ఒక కాలులో బుల్లెట్ దిగినప్పటికి పోరాడి దాన్ని లెక్క చేయకుండా నక్సలైట్ ల దాడి నుంచి స్టేషన్‌ను, సిబ్బందిని రక్షించారు. ఈ దాడిలో పోలీసులకు ఎలాంటి ప్రాణా నష్టం జరుగలేదు.

ఇద్దరు నక్సలైట్‌లు ప్రాణాలు కోల్పోయారు. ఆదాడిలో పోరాడిన పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తగిన గుర్తింపు ఇస్తుందని సీపీ తెలిపారు. ఎప్పుడు ఏ ఆపద ఉన్నా తనను సంప్రదించాలని సీపీ చౌహాన్ వెంకట్ రెడ్డికి ధైర్యం చెప్పారు. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వెంకట్ రెడ్డి కూతరు స్నేహ రెడ్డిని సీపీ అభినందించారు. ప్రిపరేషన్‌కు అవసరమైన గైడెన్స్, ప్రోత్సాహం అందిస్తామని సీపీ పేర్కొన్నారు.

# ప్రేమించడమే పాపమైంది..

### ప్రియురాలి ముందే ప్రియుడి దారుణహత్య

### పోలీసుల అదుపులో నిందితులు



మృతుడు హరీశ్ (ఫైల్)

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** చెల్లిని ప్రేమించాడనే అక్కసుతో అన్న తన క్రూరత్వానికి పని చెప్పాడు. తను ప్రేమించిన అమ్మాయి తనకు కాకుండా పోతుందనే ఉద్దేశంతో అమ్మాయి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు భయపడి నగరశివారులో తన ప్రేయసితో తలదాచుకున్నాడు. పరువు కోసం పాకులాడే అమ్మాయి కుటుంబసభ్యులు వీరిద్దరి ప్రేమను తిరస్కరించి అమ్మాయికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఆ అమ్మాయి తన ప్రేమికుడి కోసం ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధమైంది. కొద్ది రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకొని ఎవరి ఇంట్లో వారు నివసిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా వీరిరువురు కలుసుకుంటు న్నారు. పది రోజుల క్రితం నగరశివారులోని దూలపల్లిలో ఒక గదిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అన్న స్నేహితులతో కలిసి చెల్లెలి ప్రియుడిని తన కళ్లముందే కత్తులతో విచక్షణారహితంగా పొడిచి హత్యచేసి పరారయ్యారు. ఈ సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు లు ముందుగా గుర్తుతెలియనివ్యక్తి దారుణహత్యగా భావించారు. గురువారం క్లూస్ టీంతో పోలీసులు దర్యాప్తు చేయగా చెల్లిని ప్రేమించినందుకు అన్న ప్రతీకారంతో హత్య చేసి పరారైన సంఘటనగా భావించారు. వివరాల్లోకి వెళితే.. పేట్‌బషీరా బాద్ సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం హరీష్(28) డ్రైవర్, డీజే ఆపరేటర్‌గా పని చేసుకుంటూ ఎల్లారెడ్డిగూడలో నివాసం ఉండేవాడు. అయితే కొద్ది రోజుల క్రితం అమ్మాయి,తల్లిదండ్రులు, హరీష్ షిరిడీ దర్శనానికి విడి విడిగా వెళ్ళారు. షిర్డీలో అమ్మాయికి,హరీష్‌కు పరిచయం ఏర్పడి ప్రేమకు దారితీసింది. వీరి ప్రేమ వ్యవహారం ముదిరిపోవడంతో అమ్మాయి తల్లిదండ్రులు హరీష్‌పై నిఘా పెట్టారు. దీంతో హరీష్ ఆరు నెలల క్రితం సూరారంలోని తన తల్లి నివాసానికి మకాం మార్చాడు. 10 రోజుల క్రితం అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ నివాసాని వచ్చి గొడవకు దిగారని సమాచారం? విసుగు చెందిన హరీష్ నాలుగు రోజుల క్రితం తను ప్రేమించిన అమ్మాయిని వివాహం చేసుకొని దూలపల్లిలో ఉంటున్న తన అక్క ఇంటి వద్ద అద్దెకు తీసుకొని కాపురం ప్రారంభిం చాడు. వివాహం చేసుకున్నారని తెలుసుకున్న అమ్మాయి కుటుంబసభ్యులు హరీష్ అడ్డు తొలగించాలని పథకం వేశారు. ఈ క్రమంలో అమ్మాయి అన్న దీనదయాల్ హరీశ్ కదలికలపై నిఘా పెట్టి అదును కోసం ఎదురు చూశాడు. హరీశ్ దూలపల్లి ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో అడ్డగించి దీనదయాల్ తన స్నేహితులతో అమ్మాయి కళ్ళముందే నిర్ధాక్షిణ్యంగా కత్తులతో దాడిచేసి హత్య చేసిన అనంతరం తన చెల్లిని తీసుకెళ్లిపోయాడు. కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్ష్యతోనే తమ కుమారుడిన హత్య చేశారని హరీష్ కుటుంబ సభ్యులు పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అమ్మాయి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# 5న 'పోలవరం'పై కీలక సమావేశం

≫ కీలకమైన డయాఫ్రంవాల్ భవిష్యత్తును సమావేశంలో నిర్ణయిస్తారు.జాతీయ హైడ్రో పవర్ కార్పొరేషన్ ప్రతినిధులు ఇప్పటికే వీలైనంత మేర డయాఫ్రం వాల్ సామర్థ్యం తేల్చే పరీక్షలు పూర్తి చేసారు.వారు తమ నివేదికను తీసుకొని నేరుగా సమావేశానికి హాజరవుతారని తెలుస్తోంది.దీనికి సంబంధించి ఫవర్ పాయింట్ ప్రజంటేషన్‌కుడా ఇచ్చే అవకాశం ఉంది,వారి నివేదిక ఆధారంగా డయాఫ్రం వాల్ ధ్వంసమైనంత వరక నిర్మించడమా? లేక తిరిగి కొత్తది పూర్తిగా నిర్మించడమా! అన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు వెల్లడించే అవకాశం ఉంది.దీని ఆదారంగానే తదుపరి పనులు చేపట్టేందుకు వీలుంటుంది.అదే విధంగా జలవిద్యుత్తు పరిశోధక సంస్ద ప్రతినిధులు ఇచ్చే నివేదికపై కుడా చరి ్చంచనున్నారు.ప్రధాన డ్యాం నిర్యించాల్సిన ప్రాంతంలో భారీ వరదలతో నదీ గర్భంలో ఇసుక బాగా కోసుకుని పోయింది,అక్కడ సాధారణ భూభౌతిక పరిస్ధితులు లేకపోవడంతో కోత ప్రాంతంలో తిరిగి అదే గట్టిదనం తీసుకునిరావడానికి అధికారులు నిర్ణయించి చర్యలు తీసుకున్నారు..అదే విధంగా పూడ్చివేసేందుకు అనేక చర్యలు తీసుకున్నారు.ఇవి ఎంత వరకు ఫలితాన్ని ఇచ్చాయన్న దానిపై రకరకాలు పరీక్షలు చేసారు,కోతపడిన ప్రాంతంలో తీసుకోవాల్సిన చర్యలపైన నిర్ణయాలు ఉంటాయి,నదీ మార్గాన్ని స్పిల్‌వే వైపు మళ్ళించేందుకు అప్రోచ్ ఛానల తవ్వుతు న్నారు.550 మీటర్ల వెడల్పుతో ఈ పనులు పూర్తయ్యాయి.ఈ క్రమంలో అధ్యయనాలు,పరిశీలనలో తేలిన సాంకేతిక అంశాలపై చర్చిస్తారు,స్పిల్‌వే నిర్మాణానికి సంబంధించి కొన్ని పియర్లలో లోపాలు,వాటిని సరి ద్దిన అంశాలకు సంబంధించి చెన్నయికి చెందిన స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ రీసెర్చి సెంటర్ పరిశీలించి సిఫార్సులు చేసింది,వారి నివేదికలపై చర్చ జరిగే అవకాశం ఉంది.ఏపీ జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఇటీవల ప్రాజెక్టును క్షేత్రస్దాయిలో పరిశీలించారు.సాంకేతిక అధికారుల నుంచి సమాచారాన్ని తీసుకు న్నారు.ప్రాజెక్టు పరిస్ధితులపై సీఎం జగన్‌కుడా పూర్తిస్థాయి దృష్టి కేంద్రీకరించి ఉన్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,నిధులు విడుదల ఇతర అనేక కీలకాంశాలపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఈ నెల 5వ తేదిన సమావేశం జరుగతున్న నేపథ్యంలో నిర్మాణం ఏ నిర్ధిష్టవ్యవధిలో పూర్తవుతుందనే అంశంపైన అవగా హనకు వచ్చే అవకాశం ఉంది.ప్రస్తుతం పోలవరం నిర్మాణపనులు ఆయా విభాగాల్లో జరుగుతూనే ఉన్నాయి.

# హోంగార్డు అభ్యర్థులకు ఎపి హైకోర్టులో ఊరట

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి,పోలీసు నియామక బోర్డు చైర్మన్,డీజీపీకి నోటీసులు జారీ చేసింది.కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. పోలీసు కానిస్టేబుల్ నియామక ప్రక్రియలో తమను ప్రత్యేక క్యాటగిరిగా పరిగణించకపోవడాన్ని సవాలు చేస్తూ సిహెచ్ గోపి, మరో ముగ్గ ్గరు హోంగార్డులు హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు.వారి తరపున న్యాయవాది శీనకుమార్ హైకోర్టులో వాదనలు విన్పించారు.కటాఫ్ మార్కులతో సంబంధం లేకుండా తమను దేహ దారుఢ్య పరీక్షకు అర్హులుగా గుర్తించాలని హోంగార్డులు హైకోర్టులో వాదించారు. కానిస్టేబుల్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరి పరిగణించి,ప్రాథమిక రాత పరీక్ష,మెరిట్ కార్డు ఆధారంగా దేహదారుఢ్య పరీక్షకు అనుమతించాలని పోలీసు నియామక బోర్డును ఏపీ హైకోర్టు ఆదేశించింది.

### బాలికపై అత్యాచారం చేసిన నిందితునికి యావజ్జీవం

**గుంటూరు లీగల్, మార్చి 3,ప్రభాతవార్త :** 12సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి యావజ్జీవ కారాగారశిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం బాలిక తన తల్లితో కలసి దుర్గి మండలం లోని ఓ గ్రామంలో నివశిస్తుంది.మూడో తరగతి వరకు మాత్రమే చదువుకొని అనారోగ్యరీత్యా ఇంటివద్దనే ఉంటుంది.2018 మే 12న బాలిక ఇంట్లో పనులు చేయలేక అస్వస్థతతో ఉండగా బాలిక తల్లిమందలించింది.దీంతో అప్పటికి రెండు నెలల క్రితం తనపై జరిగిన అత్యాచారం గురించి తల్లికి వివరించింది.రెండు నెలల క్రితం దుర్గిలో ఉంటున్న తన అత్త ఇంటికి వెళ్ళే క్రమంలో ఆటో డ్రైవర్ కామ రామాంజీ ఆటోలో బాలిక ప్రయాణం చేసింది.

# రైసు మిల్లర్ల నుంచి బియ్యం సేకరణకు విజిలెన్స్ బృందాలు

### ధాన్యం అమ్ముకున్న మిల్లర్లపై క్రిమినల్ కేసులు

### రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు షురూ

### పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్ మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా రైసు మిల్లర్ల నుంచి(కస్టమ్ మిల్లింగ్ రైస్) సేకరణ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో సంస్థ ఎండి అనిల్‌కుమార్‌తో కలిసి చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సిఎంఆర్ సేకరణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి యుద్ధ ప్రాతిపదికన భారత ఆహార సంస్థ(ఎఫ్‌సిఐ) బియ్యాన్ని అప్పగించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి 25 మంది పౌరసరఫరాల సంస్థ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పౌరసరఫరాల సంస్థ ఉన్నత అధికారులతోన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బృందాలు శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైసు మిల్లులలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తాయన్నారు.

ముందుకు సిఎంఆర్ పెండింగ్‌లో ఉన్న జిల్లాల నుంచి తనిఖీలు ప్రారంభించేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యం రైసు మిల్లులో ఉందా లేదా? గడువు ప్రకారం సిఎంఆర్ అప్పగించారా? పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ ఎంత? వంటి అంశాలతో పాటు కరెంటు బిల్లులు, ఎంబి రిజిస్ట్రర్‌లను తనిఖీ చేయాలని సూచించారు. ప్రభుత్వం కేటాయించిన బియ్యాన్ని అమ్ముకున్న రైసు మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎంఆర్‌లో జాప్యం చేస్తున్న మిల్లుల నుంచి ధాన్యాన్ని ఇతర మిల్లులకు షిప్టింగ్ చేయలన్నారు.

ప్రజాపంపిణీ కోసం అవసరమైన బియ్యాన్ని మిల్లర్ల నుంచి పౌరసరఫరాల సంస్థ ఇప్పటికే సేకరించడం జరిగిందని, ఇక నుంచి ప్రతి బియ్యం గింజను ఎఫ్‌సిఐకి అప్పగించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పౌరసరఫరాల సంస్థ తీసుకోబోదని స్పష్టం చేశారు. సిఎంఆర్ అప్పగింతో ఎంత జాప్యం జరిగితే కార్పోరేషన్‌పై అంత ఆర్థిక భారం పడుతుందన్నారు .ఈ విషయాన్ని గుర్తించి అధికారులు మరింత క్రియాశీలకంగా వ్యవహరిం చాలన్నారు.

2021-22లో రెండు సీటజన్‌లలో గడువులోగా రైస్‌మిల్లర్ల నుంచి బియ్యం తీసుకోక పోవడంతో కొంతవరకు ఎఫ్ఐసి కారణం అయితే కొంత పౌరసరఫరాల సంస్థ అధికారుల అలసత్వం కూడా ఉందన్నారు.

ప్రత్యేక బృందాలకు ఆయా జిల్లాల అధికారులు సహకరించాలని, ఏ మాత్రం సహాయ నిరాకరణ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌సిఐ సిఎంఆర్ ఇవ్వకపోతే ఆ బియ్యానికి బదులుగా 25శాతం జరిమానాతో నగదు రూపంలో వసూలు చేస్తామే తప్ప బియ్యాన్ని మాత్రం తీసుకో బోమన్నారు. ఇదే విషయాన్ని మిల్లర్లకు కూడా తెలియజేయాలన్నారు. 2019-20కి సంబంధించి 118 మంది మిల్లర్లపై విధించిన 25శాతం జరిమానాను వసూలు చేయాలన్నారు. అదేవిధంగా మార్చి 25వ తేదిలోగా ఆయా జిల్లా అధికారులు ఎఫ్‌సిఐకి బిల్స్ సబ్‌మిట్ చేయాలని, ఈ రెండు అంశాలను కూడా ప్రత్యేక బృందాలు తమ తనిఖీల్లో ఆదేశించారు.

# సామాజిక అభివృద్ధిలో మహిళలు కీలకం



నేడు మహిళలు అనేక రంగాలలో ముందుటున్నారు. వారి చోదక శక్తి గణనీయమైనది. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో వారు తమదైన శైలి చూపుతున్నారు. దేశ, విదేశాలలో సైతం తమ ప్రజ్ఞా పాటవాలు వెలుగులోకి తెస్తున్నారు. ఇక రాజకీయ రంగంలో ఒక అగ్రదేశానికి, ఉపాధ్యక్ష పదవి నిర్వహించటం ఆషా, మాషి కాదు. అదే తరుణంలో 2024లో జరిగే అధ్యక్ష పదవికి పోటీ చేయడం కూడా ప్రశంశించ దగ్గదే. ఇలా ఏ రంగం తీసుకున్న వారు అద్భుతంగా ముందుకు సాగుతున్నారు. కుటుంబంలో వారు నిర్వర్తిస్తున్న బాధ్యతలు చేపడుతున్న పొదుపు చర్యలు వారి పరిణితికి నిదర్శనం. చాలా వరకు ఈ రోజుల్లో భార్య భర్త ఇరువురు ఉద్యోగాలలో తమ విధులు నిర్వహిస్తున్నారు. ఉదయం లేచింది మొదలు ఒక యంత్రంలా వారు పనులు చేయడం చూస్తుంటే ఆశ్చర్యం అనిపించక మానదు. ఒంట్లో నలతగా వున్నా సరే ఆ బాధలను చూపించక ఎంతో పొద్దికగా తమ, తమ పనులు, కుటుంబ పనులు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఎవరి మీద ఆధారపడక ముందుకు సాగడం వారికే చెల్లింది. ప్రతి స్త్రీ చదువు కుంటేనే ఎలా కుటుంబ బాధ్యతలు నెరవేర్చుతుందో, సంసార రథాన్ని ఎలా నడుపుకోస్తుందనే మాట అపోవా మాత్రమే. చదువుకోని స్త్రీ కూడా కుటుంబాన్ని చాకచక్యంగా నడిపించి ముందుకు సాగుతున్నారు. ఇక్కడ చదువు అనేది ముఖ్యం కాదు. ఎలా నేర్పుగా కుటుంబ రథాన్ని లాగుకోస్తున్నారనేదే ప్రశ్న. చాలా కుటుంబాలలో ఈ సమస్య ఉన్నా. ఇరుగు, పొరుగు వారి మాటలలో, తర్వాత ఆమె ఆసక్తి, అభిరుచిని బట్టి చదువుకోవడానికి అవకాశాలు కల్పించాలి. అంతే కాని ఎవరో, ఏదో అన్నారు అని కాదు. ఈ రోజుల్లో చదువుకున్న వారి కంటే, అక్షర జ్ఞానం లేని వాళ్ల ఎంతో ప్రజ్ఞతో ముందుకు సాగుతున్నారు. చదువు లేని వారు అనే వివక్షత ఇక్కడ కూడదు. ఒక స్త్రీ ఎంత వరకు తమకున్న సమస్యలను పరిష్కరించుకుంటుందో ఆమె నిజమైన నాయిక. అయితే నేడు మహిళలు కొన్ని విషయాలలో ఏదో ఆకర్షనకులోనై, ప్రేమకు తలవంచి, ఒక్కోసారి ప్రేమను మరువలేక కట్టుకున్న భర్తను, ప్రియుని సహకారంతో హతమారుస్తున్నారు. మరి దీనికి సమాధానం? ఈ కోవలోనే చాలా మంది విద్యావంతులు అయిన స్త్రీలు ఉండటం కలవర పరుస్తుంది. ఒక వ్యక్తి ప్రాణాలు తీయటం ఎంత ఘోరమో ఇది



తెలియపరుస్తోంది. అదే దశలో వివాహం అయి అక్రమ సంబంధం పెట్టుకోవడం నీచతినియమైన, హేయమైన చర్య, వీళ్ల లీలలు ఏవైయినా ఉండని అసలు వారి పిల్లలు ఏమి కావాలి? అదేమీ ఇరువురు కూడా ఆలోచించడం లేదు. ఎవరో కొద్ది మంది మాత్రమే కుటుంబం, భర్త, పిల్లలు కావాలని ఇప్పటికి కోరుకుంటున్నారు అయితే ఆశించిన మార్పు రావడం లేదు.

వైవాహిక జీవితంలో నేటి స్త్రీ విఫలం అయిదని చెప్పవచ్చు. అదే తరుణంలో కొంత మంది స్త్రీలు కుటుంబం, భర్త, పిల్లలు కోసం పోరాడుతున్నారు. న్యాయస్థానాల మెట్లు ఎక్కుతున్నారు. ఇది నేటి స్త్రీ ఎదుర్కొంటున్న పరిణామం, మహిళలు అందురు ఇలా ఉండరు కొద్ది మంది మాత్రమే ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. వీటికి చరమ గీతం పాడాలంటే స్త్రీ చైతన్యం పొందాలి. పోరాడాలి. న్యాయం వచ్చేంత వరకు పోరాటం చేయాల్సిందే. సమాజం ఏమనుకుంటుందో అని వెరవ కూడదు. సమాజానికి తెలియాలి అనే విధంగా స్త్రీలు పోరాటం చేయాలి. మగ అహంకారం, పెత్తనం తగ్గాలంటే, వారి పైశాచిక చర్యలకు, నడవడికకు బ్రేక్ పడాలి అంటే మహిళలు పోరుబాట పట్టక తప్పదు. మా కేమిలే, ఎలా పోతే మాకు వచ్చింది. ఏమిలే అనుకుంటే వాళ్ల ఆగడాలకు అంతు ఉండదు. అందుకనే స్త్రీ పోరాడాలి. వారి సమస్యలకు పరిష్కారం వారే చూసుకోవాలి. మహిళా పోరాడితేనే చాలా వరకు సమస్యలు ఉండవు. ఇక్కడ ప్రతి స్త్రీ ధైర్యం, తెగువ చూపాలి. అదే వారికి మనోధైర్యం ఇస్తుంది. స్త్రీ తమ సమస్యల కొరకు పోరాడక పోతే మాత్రం ఏ సమస్యలు పరిష్కారం కావు. ప్రతి విషయంలో మహిళలు కీలకం అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. నేడు చదువుకున్న స్త్రీ కావచ్చు. అక్షర జ్ఞానం లేని స్త్రీ కావచ్చు. ఏదైనా సమస్య ఒక్కటే. కాబట్టి మహిళలు సంఘటితంగా పోరాడాలి. పోరాడితేనే స్త్రీ శక్తికి బలం వస్తుంది. సమాజం వేలెత్తి చూపుతుందేమోనని భయం వద్దు. ఆ సమాజం మన సమస్య పరిష్కరించదు కదా. సమాజానికి మనమే స్ఫూర్తి కావాలి. తమ సమస్యల కొరకు పోరాడే స్త్రీకి అండగా నిలబడాలి. న్యాయం కోసం ఫలితం వచ్చే వరకు అవిరళ పోరాటం చేస్తే స్త్రీకి తగిన న్యాయం లభిస్తుంది. తద్వారా పురుషులు ఆరాచకాలు వారు చేస్తున్న ఆగడాలు అంతం అవుతాయి. ఇటువంటి స్త్రీకోసం ఐద్వా అనే సంస్థ ఏర్పడింది. (ఎ,ఐ.డి.డబ్లు.ఎ) ఐద్వా అంటే అల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్. ఇది మహిళలు సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమిస్తుంది. ప్రజాస్వామ్య రీతిలో పోరాటం చేస్తూ మహిళలకు అండగా ఉంటుంది. ఇటువంటి సంస్థలు నేడు రావలసివుంది. ఉట్టినే సంస్థలు ఏర్పడితే లాభం లేదు. స్త్రీ సమస్యలకొరకు పోరాడాలి. విజయం సాధించాలి. అప్పుడే సంస్థలకు సార్థకత. ఆ దిశలో ప్రతి సంస్థ పోరాడాలి. అప్పుడే మహిళలు కీలకం అనే విషయం విశ్వానికి తెలుస్తుంది.

**- కనుమ ఎల్లారెడ్డి**

# ఈ ఆహారంతో వృద్ధాప్య ఛాయలు దూరం..



ముఖంపై ముడతలతో త్వరగా కొందరిలో వృద్ధాప్యఛాయలు కనిపిస్తాయి. కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకుంటే ఈ ప్రమాదానికి దూరంగా ఉండొచ్చంటున్నారు ని

**క్యాబేజీ..** ఎసిడి విటమిన్లతోపాటు ఇండోల్-3 కార్బినోల్, యాంటీ ఆక్సి డెంట్స్ ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఏజింగ్ సమస్యను దరి చేరనివ్వవు. క్యాబేజీలోని బీటా కెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా మెరిపిస్తుంది.

**ద్రాక్ష:** వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ద్రాక్షను రోజూ తీసుకోండి. ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మకణాలను నిత్యం ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయి. మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడి చర్మానికి సాగే గుణాన్నిస్తాయి.

**టొమాటో..** సి విటమిన్, లైకోపిన్ సహా యాంటీఆక్సిడెంట్స్ ఇందులో నిండుగా ఉంటాయి. ఇవి ముఖంపై ముడతలు, గీతలను త్వరగా రానివ్వవు. ముఖచర్మాన్ని పొడారనివ్వకుండా ఆరోగ్యంగా, తేమగా ఉంచుతాయి. యాంటీ ఏజింగ్‌కు టొమాటో ఔషధంలా పనిచేస్తుంది.

**బ్లూబెర్రీ...** యాంటీ ఆక్సిడెంట్స్, సి, ఇ విటమిన్లు మెండుగా ఉండే ఈ పండ్లు ముఖచర్మానికి మృదుత్వాన్ని అందిస్తాయి. వాతావరణ కాలుష్యం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని సంరక్షించడమే కాకుండా, హైపర్ పిగ్మెంటేషన్ సమస్యను దరిచేరనివ్వవు. సాల్సిలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉండి, చర్మంలోని మృతకణాలను బయటకు పంపుతుంది. ఈ పండ్లలోని సి విటమిన్, యాంతోసయానిన్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడి చర్మానికి సాగే గుణాన్ని అందిస్తుంది.

**వీటిలోనూ..** చేపలు, గుడ్లు, వెల్లుల్లి, సిట్రస్ ఫలాలను రోజూ ఆహారంలో తీసుకుంటే వీటిలో పుష్కలంగా ఉండే కొల్లాజెన్ చర్మానికి సాగే గుణాన్నిస్తుంది. ఆకుకూరల్లో నీటిశాతం ఎక్కువగా ఉండటంతో ఇవి చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. తాజాగా మెరిసేలా చేసి ముందస్తు వృద్ధాప్యఛాయలను నిరోధిస్తాయి. ❑

# ఫ్లోరల్ డిజైనర్ వేర్







ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెట్ టు గెదర్ కాన్సెప్టు గెట్ రెడీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.

**చెలి చిట్కా**

లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.

**ఆరోగ్య భాగ్యం**

# ఎడినాయిడ్స్-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

వ్యాధి **లక్షణాలు :** నోరు, పెదవులు తడారిపోఇయ పగిలినట్లుండడం, ముక్కుకారడం, నాసల్ కంజేషన్, ముక్కులు మూసుకొని పోవడం, ముక్కుతో మాట్లాడినట్లుండడం, ముక్కు, నోరు దుర్వాసన, నోరు తెరుచుకొని ఉండడం, నోటి ద్వారా గాలి పీల్చడం, నిద్రలో అస్థిమితం, ఉలిక్కిపడి లేవడం, నిద్రలో మూత్ర విసర్జన చేయడం, శ్వాస పీల్చుకోవడం కష్టంగా ఉండడం, గురక శ్వాస శబ్దంతో ఉడడం, గొంతు నొప్పి, చెవిలో చీము, ముక్కునుండి పసుపు పచ్చని ప్రావాలుకావడం, చెవిలో శబ్దాలు, చెవులు సరిగా వినిపించకపోవడం, ముక్కు నొక్కి పట్టినట్లు మాట్లాడడం, మెడలో, గొంతులో గ్రంథులు వాయడం, వల్ల శ్వాస పాము బుసలాగా ఉంటుంది. ఉదయం పూట దుర్వాసన ఎక్కువగా ఉంటుంది.



**రిస్క్ ఫ్యాక్టర్స్ :** ముక్కు, చెవి, గొంతు ఇన్ఫెక్షన్స్, పోషకాహార లోపం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో, ఫుడ్ ఎలర్జీ ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** మధ్య చెవి ఇన్ఫెక్షన్స్, చెవి నొప్పి, చెవిలో అన్య పదార్థం (మైనం లాంటిది) చేరడం, చెవుడు, సైనసైటిస్, తలభారం, రాత్రిళ్ళు కఫం ఎక్కువై, ఉదయం పూట వాంతులు, టాన్సిలైటిస్ ఛాతీనొప్పి, న్యూమోనియా, బ్రాంకైటిస్, ఛాతీ అంటువ్యాధులు, ఆహారం సరిగా తీసుకోలేకపోవడం, నలతగా ఉండడం, ఎదుగుదల లోపం, బరువు ఎత్తు వయస్సుకి తగినట్లు ఉండరు. నీరసం, అలసట, ఎడినాయిడ్ ఫేసిస్, అరుదుగా ఎడినాయిడ్ సిస్టిక్ కార్సినోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**వ్యాధి నిర్ధారణ:** నాసల్ ఎండోస్కోపీ, సిటి, ఎమ్ ఆర్ఐ స్కానింగ్, ఎక్స్‌రే, రక్త పరీక్షలు, ఎలర్జీ టెస్ట్, ఫిజికల్ ఎగ్జామినేషన్ ద్వారా వ్యాధిని గుర్తించవచ్చు.

**జాగ్రత్తలు:** చికిత్స : ఐస్‌క్రీమ్, కూల్‌డ్రింక్స్ జంక్‌ఫుడ్ ఇవ్వరాదు.

ఫుడ్ ఎలర్జీ ఉన్నవారు గ్రుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకి దూరంగా ఉండాలి. ఉప్పు నీళ్లతో పుక్కిలించాలి. పాలలో పసుపు వేసి త్రాగించాలి. వాపు తగ్గడానికి ఆహారంలో తేనె, అల్లం, టమోటాలు, వెల్లుల్లి, ఆపిల్, దానిమ్మ తులసి, పుదీనా వాడాలి. కారం, చిక్కగా, చల్లగా, పుల్లగా ఉన్న ఆహారం ఇవ్వరాదు. డీ హైడ్రేషన్ లేకుండా చూసుకోవాలి. వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండేలా కాడ్ లివర్ ఆయిల్ బి, డి విటమిన్స్ ఇవ్వాలి నాసల్ స్ప్రేలు వాడాలి. ఎడినాయిడ్స్‌ని శస్త్ర చికిత్స చేసి తీసివేయడాన్ని ఎడినాయిడెక్టమీ అంటారు. వీటిని పూర్తిగా తీయకపోతే ఎడినాయిడ్స్ మళ్లీ తిరిగి పెరుగుతాయి. ఆపరేషన్ అయిన 2-3 రోజుల్లో సైడ్‌ఎఫెక్ట్స్ తగ్గిపోతాయి. హోమియోలో కాల్కేరియా కార్బ్, మెర్క్‌సాల్, కాలీ సల్ఫ్, బ్రోమిన్, ఎగ్రాఫిస్ న్యూట్రాన్స్ 30 పొటెన్సీలో వాడితే సాధ్యమైనంత వరకు ఆపరేషన్ లేకుండా ఎడినాయిడ్స్‌ని నయం చేయవచ్చు. ❑

# ఆఫీసులో అనుబంధాలు !



కాలేజీ రోజులు ఆనందంగా గడిచి పోతాయి. చదువయ్యాక త్వరత్వరగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడదామని కోరుకోవడం సహజమే! తీరా చేరాక అందరూ ఎలా ఉంటారా అన్న భయం ప్రతి అమ్మాయి లోనూ ఉంటుంది. ఆఫీసులోనూ అనుబంధాలు కావాలా.. వీటిని అనుసరించేయండి.


● **ఎలా మాట్లాడు తున్నారు?** వినే విధానం, సంభాషణ కొనసాగించే తీరు.. పనిచేసే చోట ఇతరులు మనతో ఎలా ఉండాలన్నది నిర్ణయిస్తాయట. కాబట్టి..ఎదుటివారు మీతో నేరుగా మాట్లాడనంత వరకూ నెగెటివ్‌గా ఊహించుకొని వాళ్లపై ఓ అభిప్రాయానికి వచ్చేయొద్దు. మాట, చేత ఎలా ఉన్నాయన్నదే ప్రధానం. పక్కవారు ఏదో అనుకుంటున్నారని ఊహించుకోవడం దాన్ని వేరేవాళ్ల వద్ద వ్యక్తం చేసే తత్వం ఎవరికీ మిమ్మల్ని దగ్గర చేయదు.

● ఎవరైనా ఏదైనా చెబితే వినండి. ఇతరుల గురించి చెప్పిన విషయాలను మాత్రం నిజమనుకొని అభిప్రాయాలు పెంచేసుకోవద్దు. వాటి ఆధారంగా అవతలి వాళ్లని ఊహించుకోవడం, దూరంగా ఉంచడం మీకే చేటు. మిమ్మల్ని ముందుకు తీసుకెళ్లే సలహాలు నిరభ్యంతరంగా పాటించండి. చెడు దోవ పట్టించేవైతే ఒకటికి రెండుసార్లు తరచి చూసుకోవడం తప్పనిసరి.

● ప్రతి ఒక్కరిపై ఏదోక అభిప్రాయం సహజమే! అయితే దాన్నే పట్టుకొని వేలాడొద్దు. ఒక్కక్కరు ఒక్కో సందర్భంలో ఒక్కోలా ప్రవర్తిస్తారు. అంతమాత్రాన వారిపై ఒక నిర్ణయానికి రావొద్దు. వాళ్లెవరైనా సలహా ఇచ్చినా, ఏ విషయంలోనైనా సరిచేసినా కోపమొద్దు. ఆ తీరు వాళ్లనే కాదు. ఇతరులనీ దూరం చేయగలదు. చర్చలకు తావివ్వనీయండి. పని విషయంలో సలహాలు తీసుకోండి. మీతో పనిచేయడానికి ఎంతమంది ఇష్టపడతారో మీరే గమనిస్తారు.

● ఏదైనా చేస్తా అని ఒప్పుకొంటే పూర్తిచేయండి. అదీ సకాలంలో చేస్తా అని ముందుకు రావడం సులువే. దాన్ని ఇతరుల జోక్యం అవసరం లేకుండా పూర్తి చేయడమే గొప్ప. ఆ లక్షణాన్ని అలవాటు చేసుకోండి. ఈ నియమాలను అలవాటుగా మలచు కోగలి2గితే పని ప్రదేశంలో స్నేహితులు, మీరు పక్కనుంటే బాగుంటుందని కోరుకునేవారే ఉంటారప్పుడు. ❑

# శ్రీకృష్ణార్జునులు



అభయం, చిత్తశుద్ధి, జ్ఞాన యోగం లో నెల కొనడం, దానం, దమం, యజ్ఞం, వేదాధ్యయనం, తపస్సు, సరళత్వం, అహింస, క్రోధరా హిత్యం, త్యాగం, శాంతి, చాడీలు చెప్పకపోవడం, సర్వప్రాణుల యందు దయ కలిగి ఉండడం, విషయ. వాంఛలు లేకపోవడం, మృదుత్వం, బిడియం, చపల త్వం లేకపోవడం, ద్రోహబుద్ధి, దురభి మానం లేకుండడం, తేజస్సు, క్షమాగుణం, శుచిత్వం మొదలైన సద్గుణాలు. దైవీ సంపత్తితో మూర్తీభవించి ఉంటాయి అని శ్రీ కృష్ణపరమాత్మ అర్జునుడికి చెప్పాడు. ఈ సద్గుణాలు కేవలం. అర్జునునకోలేక అవసరమే. ఎన్ని అధునాతన సాధన సంపత్తి వున్నా మానవుడు ప్రశాంత జీవితాన్ని గడపలేక పోతున్నాడు. ఎటు చూసినా హింస, క్రౌర్యం, అసంతృప్తి పెచ్చు పెరుగుతున్నాయి. మానవతా విలువలు లేని వ్యక్తి అభివృద్ధి చెందడం అసాధ్యం. ఆత్మ నిగ్రహం లేనివాడు ఉన్నతమైన జీవితాన్ని పొందలేడు. క్షణభంగురమైన ఇంద్రియ సుఖాల కోసం పరుగులు తీస్తూ తన పతనానికి తానే కారణమౌతున్నాడు. మనిషి జీవిత ధ్యేయం ఇంద్రియ సుఖానుభవం కాదు. ఇంద్రియాలను ఎప్పటికీ తృప్తి పరచ లేము. అగ్నిలో ఆజ్యం పోసినట్లు సుఖాలు అను భవించే కొద్దీ మరిన్ని కోరికల పుడతాయి. కాని మనిషి తృప్తి చెందడు. మానవ జీవితానికి ఉన్నతమైన లక్ష్యం ఉండాలి. అలా కాని పక్షంలో మానవుడు సర్వావస్థ లయందు అసంతృప్తి కలిగే ఉం టాడు. మనిషిలో జ్ఞాన కాంక్ష పెరిగే కొద్దీ అతడు ఉన్నతంగా తీర్చబడతాడు. మన ఆలోచన రీతిని బట్టే మన ఆచరణ ఉంటుంది. ఇతరులను సంతో షపెట్టినప్పుడే మనిషికి నిజమైన శాంతి. 'పరోపకారంఃపుణ్యాయ పాపాయ పరపీడనం' ఎదుటి వాడికి ఉపకారం చేయడం పుణ్యం అపకారం చేయడం పాపమని మన సనాతన ధర్మం నొక్కి వక్కాణించింది. ❑

**ఆధ్యాత్మికం**

# మెంతులతో అందం




రెండు చెంచాల మెంతులను శుభ్రం చేసి రాత్రంతా గ్లాసు నీటిలో నాననివ్వాలి. ఆ తర్వాత మిక్సీలో పేస్టులా చేసి వడకట్టగా వచ్చిన నీటిని ఓ గిన్నెలో తీసుకోవాలి. ఇందులో చెంచా మొక్కజొన్న పొడి వేసి ఉండల్లేకుండా బాగా కలిపి పొయ్యిపై ఉంచి దగ్గరపడే వరకు ఉడికించాలి. చల్లార్చిన ఈ మిశ్రమంలో చెంచా చొప్పున కలబంద గుజ్జు, బాదం నూనె, విటమిన్ ఈ నూనె వేసి కలపాలి. దీన్ని పొడి సీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరుచుకుంటే వారంరోజులు నిల్వ ఉంటుంది. రాత్రి నిద్రపోయే ముందు ఈ క్రీంను ముఖానికి అప్లై చేసి ఆరనిచ్చి, తెల్లవారిన తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రపరచుకుంటే మచ్చలు, మొటిమలు దూరం అవుతాయి. ఇది యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేసి ముఖంపై ముడతలను పోగొడు తుంది. జిడ్డు దూరం.

మెంతులను కడిగి ఆరబెట్టి, మిక్సీలో పొడిగా చేసి మృదువైన వస్త్రంతో జల్లించాలి. చెంచా మెంతిపొడికి సరిపడా పాలు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి ఆరనిచ్చి కడిగితే చర్మం మృదువుగా మారుతుంది. క్లెన్సర్‌గా పనిచేసి చర్మంలోని మురికిని ఇది బయటకు పంపుతుంది. అలాగే మెంతులను నానబెట్టిన నీటిలో ముంచిన దూదితో ముఖాన్ని మృదువుగా రుద్దినా చాలు. చర్మరంధ్రాల్లోని జిడ్డు దూరమై, మొటిమలు రాకుండా చేస్తుంది.

**పొడారకుండా..** ఆరేడుగంటలు నీటిలో నానబెట్టిన రెండు చెంచాల మెంతులను పేస్ట్‌లా చేసి రెండు చెంచాల పెరుగు, చెంచా తేనె కలిపిన మిశ్రమాన్ని ముఖానికి ప్యాక్‌లా వేసి పావుగంట అరనిచ్చి కడిగితే చాలు. ఇది చర్మానికి మాయిశ్చరైజర్ లా పనిచేసి పొడారకుండా సంరక్షిస్తుంది. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ముఖచర్మాన్ని నిత్యం ఆరోగ్యంగా ఉంచుతాయి.

**టోనర్‌గా..** రాత్రంతా అరకప్పు నీటిలో రెండు చెంచాల మెంతులను నానబెట్టాలి. ఉదయాన్నే నీటిని వడకట్టి స్ప్రే సీసాలో నింపి భద్రపరచుకోవాలి. ముఖానికి మాయిశ్చరైజర్ రాశాక ఈ నీటిని స్ప్రే చేసుకుంటే టోనర్‌గా పనిచేసి, మెరుపునందిస్తుంది. అలాగే నానబెట్టిన మెంతులను పేస్ట్‌లా చేసి స్క్రబ్బింగ్‌గా వినియోగించినా చాలు. ముఖంపై మృత కణాలు తొలగుతాయకి. చర్మరంధ్రాల్లో నిల్వ ఉండే నూనె బయటకు పోతుంది. దీంతో మొటిమలు,మచ్చల సమస్యకు దూరంగా ఉండొచ్చు. ❑

# ఒలింపిక్స్ రికార్డు బ్రేక్ చేసిన ఇండియన్ అథ్లెట్!




**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ జంప్స్ 2023 పోటీల్లో తమిళనాడు లాంగ్ జంపర్ జెస్విన్ ఆల్డ్రీన్ సరికొత్త రికార్డు సృష్టించాడు. కర్ణాటకలోని బళ్లారి వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో ఆల్డ్రీన్ 8.42 మీటర్ల దూరం దూకి నేషనల్‌తో పాటు వరల్డ్ రికార్డు నమోదు చేశాడు. తొలి ప్రయత్నంలో 8.05 మీటర్లు, రెండో ప్రయత్నంలో 8.26 మీటర్లు దూకిన జెస్విన్ ఆల్డ్రీన్, మూడో ప్రయత్నంలో 8.42 మీటర్లు దూకాడు. ఇది ఆసియా చరిత్రలో అయిదో రికార్డు కాగా వరల్డ్ లాడర్‌లోనూ చోటు దక్కించుకుంది. అంతేకాకుండా టోక్యో ఒలింపిక్స్‌లో లాంగ్ జంప్ పోటీల్లో స్వర్ణం సాధించిన గ్రీకు లాంగ్ జంపర్ మిల్టీయాడిస్ టంటోగ్లో రికార్డును కూడా జెస్విన్ అధిగమించాడు.

ఒలింపిక్స్‌లో గ్రీకు లాంగ్ జంపర్ 8.41 మీటర్లు దూకి స్వర్ణం సాధించాడు. ఈ ఘనతను తమిళనాడు లాంగ్ జంపర్ 8.42 మీటర్లతో అధిగమించాడు. 2019 తర్వాత 8.40 మీటర్లు అందుకున్న మొట్టమొదటి ఆసియా అథ్లెట్‌గా జెస్విన్ ఆల్డ్రీన్ గుర్తింపు పొందాడు. గత మూడేళ్లలో 8.40 మీటర్ల దూరాన్ని దూకిన అయిదో అథ్లెట్‌గా కూడా నిలిచాడు. 7.85 మీటర్లు దూకిన మహ్మద్ యెహియా సిల్వర్ మెడల్ దక్కగా 7.77 మీటర్ల దూరం దూకి మూడో స్థానంలో నిలిచిన రిషబ్ రిషీశ్వర్ బ్రాంజ్ మెడల్ అందుకున్నాడు. ఇక గతేడాదే నేషనల్ రికార్డు బ్రేక్ చేయాలని అనుకున్నానని జెస్విన్ తెలిపాడు. అప్పుడు సాధ్యం కాకపోవడంతో మరింత కసిగా ప్రిపేర్ అయి ఇప్పుడు అధిగమించానని తెలిపాడు.

ఈ ఘనతను అందుకోవడం సంతోషంగా ఉందని చెప్పుకొచ్చాడు. 2022 ఫెడరేషన్ కప్ ఈవెంట్‌లో 8.36 మీటర్లు దూకిన మురళీ శ్రీశంకర్, లాంగ్ జంప్ ఈవెంట్స్‌లో నేషనల్ రికార్డు నెలకొల్పాడు. ఆ రికార్డును 0.5 మీటర్ల తేడాతో జెస్విన్ ఆల్డ్రీన్ బ్రేక్ చేశాడు. కజకిస్థాన్‌లో జరిగిన 2023 ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో 7.97 మీటర్లు దూకి రజతం గెలిచిన జెస్విన్ ఆల్డ్రీన్, ఆ తర్వాత వరుసగా విఫలమై కామన్వెల్త్ గేమ్స్ 2022 జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.




# రేపటి నుంచి ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** భారత్ గడ్డపై శనివారం నుంచే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2023 మ్యాచ్‌లు ప్రారంభం కాబోతున్నాయి. టోర్నీలో మొత్తం అయిదు జట్లు పోటీపడుతుండగా మార్చి 4 నుంచి మార్చి 26 వరకు మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత కాలమాన ప్రకారం మ్యాచ్‌లు మధ్యాహ్నం 3:30 గంటలకు, రాత్రి 7:30 గంటలకు మొదలవుతాయి. అన్ని మ్యాచ్‌లను ముంబయిలోనే భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహించబోతోంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ 18 రోజులపాటు జరగనుండగా మొత్తం 22 మ్యాచ్‌లు ఉన్నాయి. ఇందులో డబుల్ హెడర్ మ్యాచ్‌లు నాలుగు మాత్రమే. మార్చి 4 నుంచి మార్చి 21 వరకు లీగ్ దశ మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం మార్చి 24న ఎలిమినేటర్, మార్చి 26న ఫైనల్‌తో టోర్నీ ముగియనుంది. ముంబయిలోని డివై పాటిల్, బ్రబౌర్న్ స్టేడియంలోనే మ్యాచ్‌లన్నీ జరగనున్నాయి. టోర్నీలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, యుపి వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రూపంలో అయిదు జట్లు పోటీ పడబోతున్నాయి. ప్రతి జట్టు లీగ్ దశలో ఎనిమిదేసి మ్యాచ్‌లను ఆడుతుంది. పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కి వెళ్లనుండగా రెండు, మూడో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆడతాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్లో పోటీపడుతుంది. ముంబయి ఇండియన్స్ టీమ్‌ని కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్ నడిపించనుండగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్‌కి కెప్టెన్‌గా స్మృతి మంధాన ఎంపికైంది. అలానే ఢిల్లీ క్యాపిటల్స్‌కి మెక్‌లానింగ్, గుజరాత్ టైటాన్స్‌కి బెత్ మూనీ, యుపి వారియర్స్‌కి హీలీ కెప్టెన్‌గా సెలెక్ట్ అయ్యారు. శనివారం జరిగే ఫస్ట్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, ముంబయి ఇండియన్స్ జట్లు ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరగనుంది. డబ్ల్యుపిఎల్ 2023 సీజన్ మ్యాచ్‌లు వయాకామ్ 18 ఛానల్‌లో ప్రసారం కానున్నాయి.

# ఇండోర్ టెస్ట్‌లో రోహిత్ శర్మకు ఘోర అవమానం!




**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఘోర అవమానం జరిగింది. సొంత అభిమానులే రోహిత్ శర్మపై నోరుపారేసుకున్నారు. బాడీ షేమింగ్ కామెంట్స్ చేశారు. మూడో టెస్ట్‌లో భారత్ ఓడిపోవడాన్ని తట్టుకోలేకపోయిన అభిమానులు వడాపావ్ అంటూ గట్టిగా నినాదాలు చేశారు. ఈ వ్యాఖ్యలు స్టంప్ మైక్‌లో రికార్డవ్వడంతో వైరల్‌గామారింది. టీమిండియా కెప్టెన్ అయిన రోహిత్‌ను అవమానించడాన్ని క్రికెట్ అభిమానులు తప్పుబడుతున్నారు. ఈ తరహా వ్యాఖ్యలతో మనల్ని మనమే కించపరుచుకోవడమని మండిపడుతున్నారు. మూడో టెస్ట్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్సీలోనూ విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో కుహ్నామన్ బౌలింగ్‌లో స్టంపౌటైన రోహిత్ రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. అయితే తొలి టెస్ట్‌లో రోహిత్ శర్మతో పాటు మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. చతేశ్వర్ పుజారా ఒక్కడే హాఫ్ సెంచరీతో ఒంటరిపోరాటం చేయగా అతనికి అండగా ఎవరూ నిలవలేకపోయారు. ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోవడాన్ని సహించలేకపోయిన అభిమానులు రోహిత్ శర్మపై నోరు పారేసుకున్నారు. ఇక రోహిత్‌ను ఫ్యాన్స్ బాడీ షేమింగ్ చేయడం ఇదే తొలిసారి. గతంలోనూ అనేకసార్లు అతన్ని వడపావ్ అంటూ ట్రోల్ చేశారు. ఫిట్‌నెస్ విషయంలో కాస్త కేర్‌లెస్‌గా ఉండే రోహిత్ తనకు ఇష్టమైన వడాపావ్‌ను బాగా తింటాడనే ఉద్దేశంతో కామెంట్స్ చేశారు. 76 పరుగుల లక్ష్యంతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 18.5 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 78 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా సిల్వర్ డక్‌గా వెనుదిరిగినా ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్ అటాకింగ్ గేమ్‌తో విజయ లాంఛనాన్ని పూర్తి చేశారు. భారత బౌలర్లలో అశ్విన్ ఒక్కడే ఒక వికెట్ తీసాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా 109 పరుగులకే కుప్పకూలింది. అనంతరం ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి 88 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. రెండో ఇన్నింగ్స్‌లోనూ విఫలమైన భారత్ 163 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ మాథ్యూ కుహ్నేమన్ అయిదు వికెట్లతో భారత్‌ను దెబ్బతీస్తే రెండో ఇన్నింగ్స్‌లో నాథన్ లయర్ 8 వికెట్లతో పతనాన్ని శాసించాడు.

# పిచ్‌ల విషయాన్ని భారత్ మరిచిపోయినట్లుంది

## ఇండోర్ పిచ్‌పై ఆసీస్ లెజెండ్ చురకలు

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ తయారుచేస్తున్న పిచ్‌లపై మరోసారి చర్చ మొదలైంది. ఇండోర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పిచ్ స్పిన్‌కు చాలా సహకారం అందించింది. దానికితోడు ఒక ప్యాటర్న్ లేని బౌన్స్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెట్టింది. దీనిపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ ఛాపెల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశాడు. భారత్ ఇంత భయంకరమైన స్పిన్ పిచ్‌లు తయారుచేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. అలాగే మూడో టెస్టులో ఆసీస్ విజయంలో కీలక పాత్ర పోషించిన ట్రావిస్ హెడ్ గురించి కూడా మాట్లాడాడు. తొలి టెస్టులో ఆసీస్ మేనేజ్‌మెంట్ అతన్ని పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. నాగ్‌పూర్ టెస్టులో ట్రావిస్ హెడ్‌ను పక్కన పెట్టడం వెర్రి పని. అది నాన్ సెలెక్షన్ స్టుపిడిటీ. అయితే ఆ తర్వాత కనీసం తమ పొరపాటు గుర్తించి తప్పు సరిదిద్దుకున్నారు. భారత్ కూడా తమ విధానాల్లో పొరపాటును గుర్తించాలి. అదే వాళ్లకు అనుకూలంగా ఉండే పిచ్‌లు తయారుచేసుకోవడం. ఈ తప్పును కూడా సరిదిద్దుకుంటే బాగుంటుంది అని చాపెల్ అన్నాడు. తొలి రెండు టెస్టుల్లో అద్భుతంగా ఆడిన భారత జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని రిటైన్ చేసుకుంది. అయితే తాము పన్నిన స్పిన్ ఉచ్చులో తామే పడ్డ టీమిండియా మూడో టెస్టులో దారుణంగా ఓడింది. ఇప్పటి వరకు ఈ సిరీస్‌లో జరిగిన మూడు టెస్టులు రెండున్నర రోజుల్లోనే ముగిశాయి. దీంతో అభిమానులు కూడా సంతోషంగా లేరు. దీనిపై మాట్లాడిన ఛాపెల్ ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు టెస్టు సిరీస్‌లు గెలిచామని వాళ్లు మర్చిపోయారా? క్యురేటర్ తప్ప మిగతా అడ్మినిస్ట్రేటర్లు, ఆటగాళ్లు, కోచ్‌లు ఏం చేస్తున్నారు. పిచ్ ఎలా ఉండాలో వాళ్లు ఎందుకు చెప్తున్నారు? అని ప్రశ్నించాడు. భారత్‌లో మరీ దారుణంగా స్పిన్ అయ్యే పిచ్‌లు తయారుచేస్తుండటంపై క్రీడాభిమానులు కూడా అంత సంతోషంగా లేరు. అయిదు రోజులకు టికెట్ కొనుక్కుని వస్తే మ్యాచ్‌లు కనీసం మూడు రోజులు కూడా జరగకపోవడంపై వాళ్లు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. ఇండోర్ స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన కొందరు అభిమానులు ఇదే విషయాన్ని ప్రశ్నిస్తూ ప్లకార్డులు పట్టుకున్నారు. నాలుగు, అయిదు రోజుల టికెట్లు ఎందుకు అమ్ముతున్నావ్ బిసిసిఐ? వాటిని అమ్మడం ఆపెయ్ అని రాసి ఉన్న ఆ ప్లకార్డులు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చివరిదైన అహ్మదాబాద్ టెస్టులో అయినా పిచ్ మారుస్తారా? లేక అది కూడా ఇంతేనా? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.


# 'ఆ నోబాల్ కొంప ముంచింది'!



**న్యూఢిల్లీ:** స్వదేశంలో టీమిండియా టెస్టుల్లో ఓడిపోవడం అరుదైన విషయం. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో భారత్ ఓటమిపాలైంది. టీమిండియా టెస్టు చరిత్రలో అత్యంత ఘోర పరాజయాల్లో ఇండోర్ టెస్టు కూడా ఒకటిగా నిలిచిపోతుంది. ఈ టెస్టులో టర్నింగ్ పాయింట్ ఏమిటన్నది క్రికెట్ దిగ్గజం, వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ వివరించాడు. జడేజా విసిరిన ఓ నోబాల్ కొంపముంచిందని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ ఆడేటప్పుడు మార్నస్ లబుషేన్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు ఖాతా తెరవకముందే జడేజా బౌలింగ్‌లో అవుటైనా, జడేజా విసిరింది నోబాల్‌అని టీవి అంపైర్ తేల్చాడు. దాంతో లబుషేన్ బతికిపోయాడు. అతడు వ్యక్తిగతంగా 31 పరుగులు చేయడంతో పాటు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాతో కలిసి ఎంతో విలువైన 96 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. మ్యాచ్‌లో టీమిండియా పట్టు కోల్పోయింది ఇక్కడే. ఆ బంతి గనుక నోబాల్ కాకపోయుంటే లబుషేన్ సున్నా పరుగులకే అవుటై ఉండేవాడు. అందుకే జడేజా విసిరిన ఆ నోబాల్ టీమిండియా ఓటమికి కారణమైందని చెబుతాను అని గవాస్కర్ వివరించారు. ఇండోర్ టెస్టులో టాస్ గెలిచిన టీమిండియా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే అనూహ్యరీతిలో తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులు చేసి కీలక ఆధిక్యాన్ని పొందింది. రెండో ఇన్నింగ్స్‌లో పుజారా అర్ధసెంచరీ సాయంతో టీమిండియా 163 పరుగులు చేయగలిగింది. ఆసీస్ ముందు 76 పరుగుల స్వల్ప లక్ష్యం నిలవగా 1 వికెట్ నష్టానికి ఛేధించిన ఆసీస్ 9 వికెట్లతేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది.

# 5 మిలియన్లకు చేరిన టాటా మోటార్స్ ఉత్పత్తి


**న్యూఢిల్లీ, మార్చి 3:** భారతీయ వాహన తయారీ దిగ్గజం టాటా మోటార్స్ 1998 నుంచి, ఇప్పటి వరకు కూడా అధిక ప్రజాదరణ పొందుతూ మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. ఇటీవల కంపెనీ ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో ఒక కొత్త మైలురాయిని చేరుకుంది. దీనికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని కంపెనీ శుక్రవారం వెల్లడించింది. టాటామోటార్స్ 1998 నుంచి ఇప్పటి వరకు ప్యాసింజర్ వాహనాల ఉత్పత్తిలో 5 మిలియన్లకు చేరుకుంది. గత 2.5 సంవత్సరాలలో ఒక మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసినట్లు, ఆ తర్వాత 2004లో ఒక మిలియన్, 2010లో రెండవ మిలియన్‌ను సాధించి, 2015లో 3 మిలియన్ల మార్కును చేరుకుంది. 2020 నాటికి కంపెనీ 4 మిలియన్ వాహనాలను ఉత్పత్తి చేసింది. మొత్తం ప్యాసింజర్ కార్ల ఉత్పత్తిలో ఎట్టకేలకు 5 మిలియన్ మార్కుని చేరుకుంది. టాటా మోటార్స్ చరిత్రలో ఈ రోజు మరచిపోలేనిది. కంపెనీ ఇలాంటి గొప్ప రికార్డ్స్ సాధించడంలో ఎప్పుడు ముందు ఉంటుందని, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ అండ్ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు.




గత కొంత కాలంలో ప్రపంచం కరోనా మహమ్మారి కోరల్లో నలుగుతున్న సమయంలో, సెమీకండక్టర్ చిప్ కొరత ఉన్నప్పటికీ కంపెనీ ఈ 5 మిలియన్ ప్రొడక్షన్ రికార్డ్ కైవసం చేసుకుంది. ఈ రికార్డ్ సృష్టించడానికి కారకులైన ఉద్యోగులకు, కష్టమర్లకు కంపెనీ కృతజ్ఞతలు తెలిపింది. 5 మిలియన్ల ఉత్పత్తి మైలురాయిని చేరుకున్న సందర్భంగా టాటా మోటార్స్ భారతదేశంలోని కస్టమర్‌లు, ఉద్యోగుల కోసం ఒక వేడుక ప్రచారాన్ని ప్రారంభించనుంది. ఇందులో భాగంగానే కంపెనీ తమ తయారీ ప్రదేశాలు, ప్రాంతీయ కార్యాలయాల్లో నెలరోజుల పాటు వేడుకలను కొనసాగిస్తుంది.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ పెట్టుబడులు!

**బెంగళూరు, మార్చి 3:** భాగస్వామి ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ స్థానిక ఉత్పత్తిని పెంచడానికి భారతదేశంలో ఒక కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా సుమారు 700 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని భావిస్తోంది. వాషింగ్టన్–బీజింగ్ ఉద్రిక్తతలు పెరిగే కొద్దీ చైనా నుంచి తమ ప్లాంట్లను ఇతర ప్రాంతాలకు తరలించడానికి ఆపిల్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కర్ణాటక రాజధాని బెంగళూరులోని విమానాశ్రయానికి సమీపంలోని 300 ఎకరాల స్థలంలో ఐఫోన్ విడిభాగాలను తయారు చేయడానికి ప్లాంట్‌ను నిర్మించాలని ఫాక్స్‌కాన్ యోచిస్తోంది. ఈ ప్లాంట్‌లో ఆపిల్ హ్యాండ్‌సెట్‌లను తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఫాక్స్‌కాన్ ఎలక్ట్రిక్ వాహనాల వ్యాపారం కోసం కొన్ని భాగాలను ఉత్పత్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఫాక్స్‌కాన్ భారత్‌లో ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తే, ప్రపంచంలోనే ఇది అతిపెద్ద ప్లాంట్ అయ్యే అవకాశం ఉంది. ప్రపంచంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిదారుగా చైనా తన హోదాను కోల్పోయే అవకాశం ఉంది. ఆపిల్, ఇతర యుఎస్ బ్రాండ్‌లు భారత్, వియత్నాం వంటి ప్రత్యామ్నాయలో కోసం అన్వేషిస్తున్నాయి. బెంగళూరులో ఫాక్స్‌కాన్ ప్లాంట్ ఏర్పాటుతో




సుమారు లక్ష ఉద్యోగాలు వస్తాయని భావిస్తున్నారు. చైనాలోని జెంగ్‌జౌలో కంపెనీలోని విశాలమైన ఐఫోన్ అసెంబ్లీ కాంప్లెక్స్ ప్రస్తుతం రెండు లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కొవిడ్‌తో ఈ కాంప్లెక్స్ చాలారోజులు మూతపడింది. దీంతో కంపెనీ ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో చైనాలో కాకుండా ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్‌కాన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# ఏ ఒక్క ఉద్యోగినీ వదులుకోబోం: ఇన్ఫోసిస్

**ముంబై, మార్చి 3:** ఇన్ఫోసిస్ ఇప్పటివరకు జారీచేసిన 1,500 ఫ్రెష్ ఆఫర్లను గౌరవిస్తామని సంస్థ ఫౌండర్ నారాయణ మూర్తి ప్రకటించారు. ఏ ఒక్కరినీ వదులుకోవాలని చూడడం లేదని చెప్పారు. ఇందుకోసం కంపెనీ డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌ల వేతనాల్లో పెద్దఎత్తున కోత విధించనున్నట్లు నాస్కామ్ టెక్నాలజీ, లీడర్‌షిప్ ఫోరంలో వెల్లడించారు. ఈ విషయంపై సంబంధిత సిబ్బందితో మాట్లాడినట్లు, అందరూ కలిసి అంగీకారానికి వచ్చామని తెలిపారు.




అయితే ఇలా చేసిన ఏకైక సంస్థ తమదేనని, అందుకు తాను గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. 'భవిష్యత్తులో మాంద్యం ముంచుకురానున్నట్లు వస్తున్న వార్తలపై నేను ఆందోళన చెందడం లేదు. దేశీయ కంపెనీలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ సంస్థలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమెరికాలో తిరోగమన పరిస్థితి ఉన్నప్పుడు తమ వ్యయంలో కోత విధించుకుంటూ, మెరుగైన సేవలు పొందడంపై వారు దృష్టిపెడతారు. అలా చూస్తే భారతీయ టెక్ సంస్థలు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన సేవలు అందించడంలో ముందున్నాయి. కాబట్టి ఇతర ప్రపంచ దేశాలతో పోలిస్తే ఇండియన్ కంపెనీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి' అని నారాయణ మూర్తి అభిప్రాయపడ్డారు. తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఐటి కంపెనీలు ఆన్ బోర్డింగ్‌ను వాయిదా వేస్తూ వస్తున్నాయి. గతంలో ఫ్రెషర్లకు రిలీజ్ చేసిన ఆఫర్ లెటర్లలోని వేతనాల్లో దాదాపు 46 శాతం కోత విధింపులకు అంగీకరిస్తే త్వరలో ఆన్ బోర్డ్ చేస్తామని విప్రో పేర్కొన్నట్లు కూడా వార్తలు వచ్చాయి. పలు టెక్ కంపెనీటల సిఇఒలు, ఫ్రెషర్ల మధ్య వేతనాల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలిసింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు మార్కెట్ల దూకుడుకు మద్దతుగా నిలిచాయి. దీనికి దేశీయంగా దిగ్గజ కంపెనీల షేర్లు లాభాల్లో కొనసాగడం కూడా సూచీలకు కలిసొచ్చింది. అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు మూడో రోజూ కూడా భారీగా ర్యాలీచేశాయి. మరోవైపు సేవల రంగంలో కార్యకలాపాలు ఫిబ్రవరిలో 12 యేళ్ల గరిష్టానికి చేరుకోవడం కూడా సూచీల సెంటిమెంటును పెంచింది. దీంతో రెండు ప్రధాన సూచీలు నాలుగు వారాల్లోనే అతిపెద్ద ఒకరోజు లాభాన్ని నమోదు చేశాయి. ఉదయం సెన్సెక్స్ 59,241.20 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 59,967.04 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 899.62 పాయింట్ల లాభంతో 59,808.97 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 17,451.25 పాయింట్ల వద్ద ప్రారంభమై, చివరికి నిఫ్టీ 272.45 పాయింట్లు పెరిగి 17,594.35పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద స్థిరపడింది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా,



భారతీఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు,టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టైటాన్‌కంపెనీ, కోటాక్‌మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అమెరికా ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జీక్యూజీ పార్టనర్స్‌కు తన నాలుగు నమోదిత సంస్థల్లో మైనార్టీ వాటాలను రూ.15,446 కోట్లకు విక్రయించినట్లు ప్రకటించిన నేపథ్యంలో అదానీ గ్రూప్ కంపెనీ షేర్లు వరుసగా మూడో రోజు ర్యాలీ చేయశాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఏకంగా 16.60 శాతం పెరిగి రూ.1,874 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ గత 23 నెలల్లోనే అతిపెద్ద ఒక రోజు లాభాన్ని నమోదుచేసింది. అదానీ విల్మర్, అదానీ పవర్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ట్రాన్స్‌మిషన్ గత మూడు రోజుల తరహాలోనే అప్పర్ సర్క్యూట్ అయ్యాయి.


## వాణిజ్యం

# క్లౌడ్ కిచెన్ వ్యాపారానికి స్విగ్గీ స్వస్తి

**న్యూఢిల్లీ, మార్చి 3:** వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఫుడ్ డెలివరీ వేదిక స్విగ్గీ కీలక నిర్ణయం తీసుకుంది. తమ క్లౌడ్‌కిచెన్ వ్యాపారం స్విగ్గీయాక్సెస్‌ను కిచెన్స్@కు విక్రయించినట్లు వెల్లడించింది. ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా స్విగ్గీ ఇప్పటికే 380మంది ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే. తమ అంచనాలకు అనుగుణంగా వ్యాపార వృద్ధి కొనసాగడంలేదని స్విగ్గీ సిఇఒ, సహ వ్యవస్థాపకుడు శ్రీహర్ష తెలిపారు. ఈ నేపథ్యంలో లాభదాయకతపై ప్రభావం చూపుతున్న పరోక్ష ఖర్చులను సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఆఫీసు స్థలాలు, సదుపాయాల విషయం లో ఖర్చులను నియంత్రించే చర్యల్ని చేపట్టినట్లు గుర్తుచేశారు. స్విగ్గీ యాక్సెస్ 2017లో ప్రారంభమైంది. ఫుడ్ డెలివరీకి గిరాకీఉండి రెస్టారెంట్లు లేని ప్రాంతాల్లో ప్రత్యేకంగా డెలివరీ కేంద్రాలను ఏర్పాటు చేయడమే ఈ వ్యాపార లక్ష్యం. ఈ కేంద్రాల్లో ఆయా రెస్టారెంట్లు తమ కిచెన్‌లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశంఉంటుంది. తద్వారా రెస్టారెంట్లకు కూడా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు అవకాశమేర్పడింది. 2017-19మధ్య స్విగ్గీ ఈ వ్యాపారంపై రూ.175కోట్లు పెట్టుబడిపెట్టింది. మరో రూ.75కోట్ల పెట్టుబడులకు ప్రణాళికలు ప్రకటించింది. అలాగే 14 నగరాల్లో దాదాపు 10 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని కూడా కొనుగోలు చేసింది. కానీ కరోనా సంక్షోభంతో ప్రణాళికలన్నీ తలకిందులయ్యాయి. ప్రస్తుతం కేవలం 4నగరాల్లో మాత్రమే స్విగ్గీ యాక్సెస్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

# 12యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మార్చి 3:** భారత్ సేవల రంగం ఈ యేడాది ఫిబ్రవరిలో బలమైన వృద్ధిని నమోదు చేసింది. కొత్త ఆర్డర్లు ఊపందుకోవడం, వ్యాపార కార్యకలాపాల్లో వేగవంతమైన పెరుగుదల ఇందుకు దోహదం చేసింది. దాంతో ఎస్‌అండ్‌పిగ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పిఎంఐ) గత నెలలో ఏకంగా 12 యేళ్ల గరిష్టంతో 59.4పాయింట్లకు పెరిగింది. అంతకుముందు జనవరిలో సర్వీసెస్ పిఎంఐ 57.2 పాయింట్లుగా నమోదైంది. ఫిబ్రవరి నమోదైన సూచీ 2011, ఫిబ్రవరి తర్వాత అత్యధికం కావడం విశేషం. కొత్త పనులకు గిరాకీ పుంజుకోవడం కలిసొచ్చింది. అంతేకాకుండా 2021, ఆగస్టు తర్వాత వరుసగా 19వ నెలా సేవల రంగం వృద్ధిని సాధించింది. సాధారణంగా పిఎంఐ సూచీ 50కి కింద నమోదైతే క్షీణతగానూ, 50 పాయింట్లకుపైన ఉంటే వృద్ధిగానూ పరిగణిస్తారనే సంగతి విదితమే. జనవరిలో స్వల్పంగా నెమ్మదించిన సేవల రంగం వృద్ధి తిరిగి గాడిన పడింది. డిమాండ్, ధరలు స్థిరంగా ఉండడంతో వ్యాపార కార్యకలాపాలు 11 యేళ్లలోనే వేగవంతమైన వృద్ధిని సాధించాయని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా చెప్పారు.




# మరోసారి ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, మార్చి 3:** ఆర్థిక మాంద్యం భయాలతో దిగ్గజ కంపెనీలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగుల్ని తొలగిస్తూ ఖర్చుల్ని తగ్గించుకుంటున్నాయి. తాజా ఆల్ఫాబెట్ ఉద్యోగుల్ని ఇంటికి పంపించింది. ప్రపంచ దేశాల్లో టెక్ సంస్థల్లో ఉద్యోగుల తొలగింపులు ముమ్మరం కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యలో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ 'వేమో' పేరుతో సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల ప్రాజెక్ట్‌పై పనిచేస్తుంది. అయితే కాస్ట్ కటింగ్‌లో భాగంగా ఆల్ఫాబెట్ వేమోలో 8శాతం వర్క్ ఫోర్స్‌ను తగ్గించేందుకు సిద్ధమైంది. 2వ విడత ఉద్యోగుల లేఆఫ్స్‌తో ఆ సంస్థలో 137 మంది ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం పడనుంది. కమర్షియల్ అంశాలపై దృష్టిసారించిన ఆల్ఫాబెట్ ఈ యేడాది ఇప్పటివరకు వేమోకు చెందిన 209 మంది ఉద్యోగులపై వేటు వేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# మార్చి 5న కలగంపూడి వస్తున్న ముఖ్యమంత్రి జగన్





నరసాపురం.మార్చి 02 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి మార్చి 05 వ తేదీ యలమంచిలి మండలం కలగంపూడి పర్యటన సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి సంబంధించిన అధికారులను ఆదేశించారు. గురువారం నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జిల్లా యస్ పి యు.రవి ప్రకాష్ తో కలసి జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ముఖ్యమంత్రి పర్యటన పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 05 వ తేదీ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి యలమంచిలి మండలం కలగంపూడి రానున్న సందర్భంగా ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చెయ్యాలని ఆమె అన్నారు. శాఖలు వారీగా కేటాయించిన పనులు ఎక్కడ లోటు పాట్లు లేకుండా చూడాలని ఆమె అన్నారు.హెలిప్యాడ్ పరిశీలించి అధికారులకు జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి , జిల్లా యస్ పి యు.రవి ప్రకాష్ లు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్చి జాయింటు కలెక్టరు ఎం. సూర్య తేజ, జిల్లా ఆర్ & బి శాఖ అధికారి యస్.లోకేశ్వర రావు, డి ఎమ్ అండ్ హెచ్ ఓ డా డి.మహేశ్వరరావు , విద్యుత్ శాఖ ఇ ఇ ఫీర్ అహ్మద్ ఖాన్, సి పి ఓ కె.శ్రీనివాసరావు డి యస్ పి కె .రవి మనోహర ఆచారి, వివిధ శాఖల అధికారులు,తది తరులు పాల్గొన్నారు

# 18నుంచి కే జీ ఆర్ ఎల్ లో వర్క్‌షాప్



భీమవరం మార్చి 2 ప్రభాతవార్త : స్థానిక ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు డెవలప్మెంట్స్ ఆఫ్ అప్లికేషన్ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతి రాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన టెక్నాలజీని అధ్యయనం చేయటం కొత్త కొత్త సాఫ్ట్వేర్లతో అప్లికేషన్స్ డెవలప్ చేయటం తదితర అంశాలతో వర్క్ షాప్ ఉంటుందని చెప్పారు. దీంతోపాటు ఈనెల 23వ తేదీన ప్రారంభమయ్యే నీవిరామంగా 24 గంటల పాటు నిర్వహించే హక్తాన్ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీటిలో పాల్గొనేందుకు దేశం నలుమూలల నుండి పలు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా డాక్టర్ జి మహేష్ డాక్టర్ జి ఎన్ వి శిరీష వ్యవహరిస్తున్నారన్నారు, విద్యార్థి కోఆర్డినేటర్స్ గా ఎం వంశీ కె చైతన్య ఎస్ కే జాఫీర్న్ వ్యవహరిస్తున్నారని అని చెప్పారు.

# ప్రపంచ మహిళా దినోత్సవ బ్రోచర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రశాంతి



భీమవరం మార్చి 2ప్రభాతవార్త : ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి, అధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకల బ్రోచర్ ను కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆవిష్కరించారు. మహిళా సంపూర్ణ సాధికారితతోనే సమాజ ప్రగతి అని, మహిళలు కూడా స్వాతంత్ర్యఉద్యమంలో మహోన్నత పోరాటం సాగించారని, 34 ఏళ్లుగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను వారోత్సవాలుగా భీమవరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ వారోత్సవాల్లో మహిళలంతా పాల్గొనాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 3న చినరంగనింపాలెం మున్సిపల్ హైస్కూల్లో ఈ వేడుకలను ప్రారంభిస్తున్నామని, 4 నుంచి 7 వరకు వివిధ పాఠశాలలు, కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలపై సదస్సు, బాలికలకు వివిధ పోటీలను నిర్వహించి 8 న ముగింపు రోజున బహుమతులు, ప్రశంసాపత్రాలను, సత్కారాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కంతేటి వెంకటరాజు, ఇందుకూరి ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

# పోలీస్ యంత్రాంగానికి తక్కువ వైద్య సేవలు అందిస్తాం : గుడ్ సమరిటన్ హాస్పిటల్ యాజమాన్యం వెల్లడి



**ప్రభాతవార్త–ఏలూరు** : జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం మరియు కుటుంబ సభ్యులకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సదుపాయాలు అందిస్తామని ఏలూరు వంగాయిగూడెం లో ఉన్న గుడ్ సమర్టన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు జనరల్ హాస్పిటల్ యాజమాన్యం అంగీకరించారు. ఈ మేరకు గురువారం ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మను ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలోని ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పీని గుడ్ సమర్టన్ హాస్పిటల్ పిఆర్ఒ వినీల్ కలిసి యాజమాన్య అంగీకార పత్రాన్ని అందించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ యంత్రాంగానికి గుడ్ సమర్టన్ క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ వర్గీస్, సీఈఓ ఫాదర్ అజోలు తక్కువ ఖర్చుతో వైద్య సదుపాయం అందించడం శుభపరిణామం అని గుడ్ సమర్టన్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగేశ్వరావు పాల్గొన్నారు.

# రామ రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు డిమాండ్

**ప్రభాతవార్త–ఏలూరు** : ఏలూరు చోడిదిబ్బ శ్రీ రామ రైస్ మిల్లులో పనిచేసే ముఠా వర్కరు కంపరం వెంకట సత్యనారాయణ ప్రమాదానికి కారణమైన రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య డిమాండ్ చేశారు. చోడిదిబ్బ శ్రీ రామా రైస్ మిల్లులో పనిచేస్తున్న ముఠావర్కర్ వెంకట సత్యనారాయణ గురువారం మిషన్ బెల్టులో పడి కాలు, చేయి విరిగి తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. ఆయనను తక్షణమే 108 అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అతన్ని విజయవాడ జనరల్ ఆస్పత్రికి తరలించారు. కంపరం వెంకట సత్యనారాయణ పరిస్థితి ప్రమాదకరంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంకట సత్యనారాయణ ప్రమాదానికి కారణం రైస్ మిల్లు యజమానిదే పూర్తి బాధ్యత అని సోమయ్య ఆరోపించారు. 72 సంవత్సరాల వయసు గల అతనితో మిల్లు యజమాని పని చేయించుకోవడం దుర్మార్గమని అన్నారు. కంపరం వెంకట సత్యనారాయణకు అన్ని రకాల వైద్య సహాయాలు చేయాలని, అతన్ని ప్రాణాపాయం నుండి కాపాడాలని, దానికి అయ్యే ఖర్చులన్నీ కూడా రైస్ మిల్లు యజమానే భరించాలని ఆయన కోరారు. కార్మిక శాఖ అధికారులు, ఫ్యాక్టరీస్ శాఖ అధికారులు తక్షణమే రైస్ మిల్ వర్కర్ ప్రమాదంపై తనిఖీలు నిర్వహించి, నిర్లక్ష్యంగాను, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన యజమానిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు బి సోమయ్య, మరియు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.గోపి రైస్ మిల్లుకు మరియు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి బాధితుడిని పరామర్శించారు.

# గంజాయి ముఠా తొమ్మిది మంది అరెస్టు



నరసాపురం – ప్రభాతవార్త : యువతకు గంజాయిని సరఫరా చేస్తున్న ముఠాను నరసాపురం పోలీసులు ఎస్పీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్నారు. తొమ్మిది మందిని అరెస్టుచేసి 24కిలోల గంజాయిని, రెండు బైక్‌లను, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనంచేసుకున్నారు. ఈ ముఠా కొంతమంది కళాశాల విద్యార్థులకు రహస్యంగా గంజాయిని విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి చర్యలు చేపట్టామని ఎస్పీ రవి ప్రకాష్ తెలిపారు. గత నాలుగు నెలలుగా గంజాయి విక్రయిస్తున్న వారిపై దృష్టిపెట్టి నిఘా దళాలను నియమించి 96 మందిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నరసాపురం జంగం వారి వీధిలో ఈ ముఠాను అరెస్టుచేసామని వారినుంచి రూ.2.50 లక్షలు ఖరీదు చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. డిఎస్పీ మనోహరాచారి, సి.ఐ. సురేష్‌బాబు, ఎస్.ఐ. సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. నిందితులను రిమాండ్‌కు పంపించారు. ఈ కేసులో షేక్ హుస్సేన్, బందెల రోహిత్, ఇ. ఆనంద్ కుమార్, రషీద్ తదితరులను అరెస్టుచేసారు. వీరితోపాటు ఇంకెవరైనా ఉన్నారా ఎవరెవరికి గంజాయి విక్రయిస్తున్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

# తక్కువ రేటు కే సిమెంట్ ఐరన్ ఇప్పిస్తానని లక్షల రూపాయల టోపీ

టి. నర్సాపురం మార్చి 2 ప్రభాతవార్త తక్కువ రేటుకే సిమెంటు ఐరన్ ఇప్పిస్తానని లక్షలాది రూపాయలు వసూలు చేసి ఆ తర్వాత పరారైపోయి మోసం చేసిన ఓ ఘటన టీ నర్సాపురం మండలంలో వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఏపిగుంట గ్రామానికి చెందినకొండపల్లి మాధవరావు రాఘవులు అను వ్యక్తి తనకు సిమెంటు, ఐరన్ కంపెనీలో డీలర్ షిప్ ఉందని క్రొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకుంటున్న వారి వద్దకు వెళ్లి తక్కువ రేటుకి సిమెంటు , ఐరన్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసాడని పలువురు ఫిర్యాదు చేశారని తెలిపారు. చింతలపూడి మండలం బట్టువారిగూడెం గ్రామానికి చెందిన అమృతలూరి సుధాకర స్వామీ అనే శివశక్తి సుధాకర స్వామీ వద్ద 13 లక్షల రూపాయలు, ముత్యాలమ్మ పేటకు చెందిన వేముల సాయి దగ్గర 5 లక్షల రూపాయలు తీసుకున్నాడనితెల్పారు . వీరిద్దరి దగ్గర మాత్రమె కాకుండా టి .నరసాపురం చింతలపూడి మండలాలలోను, చుట్టుప్రక్కల గ్రామాలలో చాలామందిని మోసం చేసి డబ్బులు తీసుకుని కొండపల్లి మాధవరావు పరారైపోయినట్లు పోలీసులు తెలుపుతున్నారు టి.నరసాపురం పోలీస్ స్టేషన్ లో పలువురు ఫిర్యాదు చేయగా ఎస్ ఐసతీస్ కుమార్ కేసు నమోదు జేశారు. జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే టీ నర్సాపురం చింతలపూడి చుట్టుపక్కల మండలాలలో దాదాపుగా 50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు సిమెంట్ ఐరన్ ఇప్పిస్తానని వసూలు చేసి మాధవరావు పరారైనట్లుగా తెలుస్తోంది. అనేకమంది పేద అమాయకప్రజలు కూడా ఇతనికి డబ్బులు ఇచ్చి ఏమి చేయలేక ఇళ్లు కట్టడానికి డబ్బులు లేకఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది



# గోగులమ్మ ఆశీస్సులతో నందమూరు సుభిక్షం

## సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు

తాడేపల్లిగూడెం,మార్చి02,ప్రభాతవార్త : గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ గోగులమ్మ అమ్మ వారి ఆశీస్సులతో తమ నందమూరు గ్రామం సుభిక్షంగా ఉంటుందని ఆ గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు అన్నారు. అమ్మ వారి జాతర మహోత్సవాలు ముగిసాయి. వారం రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాల్లో సేవ, బలిచేట వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతీ రోజు అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిగాయి. జాతర ముగింపు రోజున గ్రామంలో ప్రతీ ఇంట బంధు,మిత్రులకు జాతర భోజనాలతో నందమూరు గ్రామం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు మాట్లాడుతూ తమ గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ గోగులమ్మ అమ్మ వారి ఆశీస్సులతో గ్రామంలోను ప్రతీ ఇల్లు, ప్రతీ కుటుంబం, ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వార్యలతో ఆనందకరమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. ప్రతీ ఐదేళ్లకొకసారి వచ్చే జాతర ఎంతో ఘనంగా నిర్వహించుకుంటామని, ఎక్కడెక్కడో ఉన్న బంధు మిత్రులంతా వచ్చి గ్రామం అంతా జాతర పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. ఆడపడుచుల రాకతో ప్రతీ ఇల్లు కళకళలాడుతుందన్నారు. శ్రీశ్రీశ్రీ గోగులమ్మ అమ్మ వారికి బోయిడి వారు పుట్టినిల్లు కాగా దేవులపల్లి వారు మెట్టినింటి వారని సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు తెలియజేసారు. తరతరాలుగా ఎంతో సాంప్రదాయబద్ధంగా అమ్మ వారి జాతర మహోత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు. గ్రామంలో పంటలు బాగా పండి, ప్రతీ ఒక్కరూ చేసుకునే పని దిగ్విజయం కావాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని కోరుకున్నామన్నారు. పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, మాజీ ఎంపిపి పరిమి రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు హాజరై గ్రామస్తులకు జాతర శుభాకాంక్షలు తెలియజేసి విందు స్వీకరించారు.



# నేడు విజయదుర్గమ్మవారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో శుక్రవారం ఉదయం 7.22 గంటలకు విజయదుర్గమ్మవారు, పంచభూత మరకత లింగేశ్వరస్వామి, తొమ్మిది దేవీ దేవతల విగ్రహాల ప్రతిష్ఠ ఏక కాలంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జరుగుతాయని ఆలయ నిర్మాన అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ గురువారం విలేఖర్లకు తెలిపారు. గుంటూరు జిల్లా తాళ్ళాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి విచ్చేసి ప్రథమ దర్శనం చేసుకున్న అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి భక్తులకు దర్శనం లభిస్తుందని, తర్వాత 11 గంటల నుంచి జరిగే మహాన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన భక్తులను కోరారు. ఆధ్యాత్మిక వేత్త ఈమని శశికుమార్ మాట్లాడుతూ వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరీ పీఠం వ్యవస్థాపకులు గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి ధార్మిక మార్గ నిర్దేశకత్వంలో ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా ఆలయ నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో జరుగుతాయని వివరించారు. శుక్రవారం జరిగే ప్రతిష్ఠా కార్యక్రమానికి ఆలయ నిర్మాణ కమిటి విశేష ఏర్పాట్లు చేసింది. గురువారం వివిధ పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా రుత్వికులు నిర్వహించారు. ఆలయ నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో ఈమని శశికుమార్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కొవ్వూరు ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం విశ్రాంత ప్రధానాధికారి దోర్భల ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో ధాన్యాధివాసం, పుష్పాధివాసం, వస్త్రాధివాసం నిర్వహించడంలో పంచశయ్యాధివాసం సంపూర్ణమయ్యాయి. విశేష హోమాలతో రెండవ రోజు కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ యకమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కందులపాటి శ్రీనివాసరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, గుడిమెట్ల యుగంధర్, కందులపాటి సురేష్, గుడిమెట్ల సత్యనారాయణ (జీఎస్), కర్పూరం మహేశ్వరరావు, గెడ్డం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# నరసాపురంలో హోరెత్తిన ...

## రాములోరి రథం లాగిన సీతమ్మలు - ఆకట్టుకున్న కళాకృతులు



నరసాపురం – ప్రభాతవార్త : నరసాపురం కోదండరాముని ఆలయ పున:ప్రతిష్టాపనా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోంది. గురువారం శ్రీరాములోరి విగ్రహాలను పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. రథోత్సవం కన్నులు మిరుమిట్లు గొలిపేలా ఏర్పాటుచేసారు. సీతారాములు లక్ష్మణుడు ఆంజనేయస్వామి వార్ల విగ్రహాలను రథంలోవుంచి పురంలో ఊరేగించారు. రథాన్ని మొత్తం అటు ఇటు కూడా తాళ్లు పట్టుకుని మహిళలే లాగడం ఆకట్టుకుంది. రకరకాల వాయిద్యాలు గుర్రాలు ఏనుగు అంబారీ ఆంబోతు బళ్లు ఏర్పాటుచేసారు. పట్టణమంతా పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. మార్కెట్ నుండి మెయిన్‌రోడ్డు, స్టీమర్‌రోడ్డు, రైతుబజార్‌రోడ్డు, కాలేజిరోడ్డు పాతబజారు మీదుగా రథోత్సవం సాగింది. బుట్టబొమ్మలు, రకరకాల మారువేషాలు, హరిదాసులు గంగిరెద్దులు ఒకటేమిటి అనేక రకాల కళాకృతులను ఏర్పాటుచేసారు. కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ యతిరాజ రామ్మోహన్‌రావ్ నాయుడు ఆధ్వర్యంలో కోదండ రామాలయం వారి కమిటి నేతృత్వంలో రామభక్త జనావళి జైశ్రీరామ్ అంటూ నినదిస్తూ సింధూర జెండాలతో ఊరంతా కోలాహలంగా స్వామివారి గ్రామోత్సవం సాగింది. కాగా సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక ప్రవచన ధార్మికోపాన్యాస వాచస్పతి చాగంటి కోటేశ్వరరావు ప్రవచనం అందరిని అలరించింది. ఉదయంవేళ శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి అనుగ్రహ భాషణం జరిగింది. చిరంజీవి కొవ్వలి కార్తీకనాయుడు ఆధ్వర్యంలో స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రముఖులు ఈ రథోత్సవంలో పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనా కార్యక్రమం జరుగుతుంది.





## సిద్ధార్థ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కొత్తపల్లి రమేష్ రాజు



ఉండి, మార్చి 2. ప్రభాతవార్త : రాష్ట్ర క్రీడల కార్పొరేషన్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి కి ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ రాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు .సిద్ధార్థ రెడ్డిని దుస్సులు వా,పూల బొకే తో సన్మానించారు ఈ సందర్భంగా రమేష్ రాజు విలేకరులతో మాట్లాడుతూ సిద్ధార్థ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు .సిద్ధార్థ రెడ్డి రాజకీయాల్లో ఉండవలసిన నాయకుడు అన్నారు.క్రీడలకు నిధులు ఎన్నిన్నా ఎందరో క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు .సరైన వ్యక్తికి సరైన పదవి జగన్మోహన్ రెడ్డి ఇచ్చారని గుర్తు చేశారు.పదవికి వన్నెతెచ్చిన ఘనత సిద్ధార్థ రెడ్డికి దక్కుతుందన్నారు .రానున్న రోజుల్లో సిద్ధార్థ రెడ్డి మరింత ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు .

## జగనన్న ఇళ్ళ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** లక్కవరం మేజర్ పంచాయతీలో జగనన్న ఇళ్ళ లబ్ధిదారులు త్వరితగతిని ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించి సత్వరమే పూర్తి చేయాలని జంగారెడ్డిగూడెం ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ అనానరు. గురువారం మండలంలోని లక్కవరం సచివాలయంలో గృహ నిర్మాణ సిబ్బంది, ఏపీఎం, డ్వాక్రా గ్రూపు మహిళలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా ఎంపీడీవో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించామని, రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని, ఇళ్ళ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం ఝాన్సీ, ఈవోపీఆర్‌డీ సునీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి పగడం నాగేశ్వరరావు, డ్వాక్రా సంఘాల సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## గొర్తి సుబ్రహ్మణ్య శాస్త్రికి సత్కారం




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం విజయదుర్గమ్మ ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం లో భాగంగా ఈటీవీ ప్రవచనకర్త గొర్తి సుబ్రహ్మణ్య శాస్త్రికి గురువారం స్థానిక బ్రాహ్మణ పరిషత్ వారు ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు, కార్యదర్శి కూచిభొట్ల రాము పూలమాలలు, శాలువాతో సత్కరించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి మాట్లాడుతూ ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆధ్యాత్మిక, సామాజిక, పలు సంక్షేమ కార్యక్రమాల ఫలితాలు అద్భుతమైనవని కొనియాడారు. అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు మాట్లాడుతూ సుబ్రహ్మణ్య శాస్త్రి ప్రవచనాలు విలువ కట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా సలహాదారు లంకా నాగకుమార్, మహిళా సభ్యురాలు కృష్ణప్రియ, బిల్డింగ్ కమిటి ఉప కోశాధికారి గననవరపు మాధవరావు, ప్రయాగమూర్తి, భోగరాజు తులసీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగం, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్‌క్రాస్, ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాదరావు శిబిరానిన ప్రారంభించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావుతో పాటు విద్యార్థులు 18మంది రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఏలూరు పీఆర్వో, సిబ్బంది కళాశాలలో విద్యార్థుల నుంచి సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ వి.హనుమంతరావు, సభ్యులు డాక్టర్ వెంకటలాల్, ఝాన్సీరాణి, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీఐ రామకృష్ణ అరెస్టు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని ఆ పార్టీ మండల కార్యదర్శి జెవి.రమణరాజు విమర్శించారు. జగనన్న ఇళ్ళ లబ్ధిదారుల కోసం విజయవాడలో మహాధర్నా జరగకుండా పోలీసులతో అడ్డుకని, రామకృష్ణను అరెస్టు చేశారన్నారు. తనను కూడా స్థానిక పోలీసులు బుధవారం రాత్రి హౌస్ అరెస్టు చేసి, విజయవాడకు వెళ్ళకుండా నిరోధించారన్నారు. సీపీఐ నాయకులు అరెస్టుకు నిరసనగా ఏలూరు రోడ్డులో మండల కార్యదర్శి కుంచే వసంతరావు నాయకత్వంలో కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు.

## పార్టీ ఆశయం మేరకు అన్నదానం కొనసాగిస్తున్నాం

అత్తిలి - ప్రభాత వార్త :ప్రభుత్వం రద్దు చేసినా పేదవాడి ఆకలితీర్చాలనే తెలుగుదేశం పార్టీ ఆశయం మేరకు,తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తణుకు ,అత్తిలి లో అన్న కాంటీన్ ల నిర్వహిస్తున్నారని అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఉనాల ఆదినారాయణరావు అన్నారు. అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద అన్న కాంటీన్ నందు 170 వ రోజు నందం తాతయ్య కుమారుడు నందం జగదీష్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో అన్న దానం నిర్వహించారు. పార్టీ నాయకులు కొరిపల్లి హరి,బోడపాటి సూర్య చంద్రరావు,పోలిశెట్టి రంగారావు,బలుసు వెంకటేశ్వరరావు,కొరిపల్లి ప్రసాద్,కాసా వీరభద్రుడు,కొరిపల్లి ప్రసాద్,వర్రీ శ్రీను,చల్లా వెంకటరమణ,చేబూరి రవి,దాసరి నాగరాజు,శీలబోయిన దామోదర్, చిట్టాల పార్వతి ,జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను ప్రోత్సహించనుంది

అత్తిలి - ప్రభాత వార్త ::లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని అత్తిలి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి ఆర్ .సురేష్ అన్నారు .అత్తిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే 5 సంవత్సరాలు జైలు శిక్షతో పాటు లక్షరూపాయలు జరిమానా విధిస్తారన్నారు .ఆడపిల్లలను రక్షించు , ఆడపిల్లలను చదివించు కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు .ఇంచార్జి ప్రిన్సిపాల్ గుమ్మడి హరీనాథ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి ప్రతీ ఒక్కరి జీవితంలో ఆనందానికి అమ్మాయిలే అని అన్నారు .సిహెచ్ ఓ . డి .మురళి హెచ్ ఈ కెవిఎస్సెన్ ప్రసన్న ఎంఎల్ హెచ్ పి .ఎస్ .సుధారాణి డి .సూర్య రేఖ హెల్త్ అసిస్టెంట్ జేఎస్ గనిరాజు సీహెచ్ భాను , విజయకుమారి ఆరోగ్యకార్యకర్తలు పాల్గొన్నారు .

## పెన్షనర్లు ఇకెవైసి తప్పనిసరి


అత్తిలి - ప్రభాత వార్త ::పెన్షనర్లు ఇకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలని మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు పమ్మి గోపాలకృష్ణమూర్తి కోరారు .అత్తిలి పెన్షనర్ల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జీవన ప్రమాణం సమర్పించిన వారు ఇకెవైసి అయినట్లు భావిస్తున్నారని అన్నారు .మండలం లో ఇంకా 130 మంది పెన్షనర్లు ఇకెవైసి చేయించుకోవాల్సి ఉందన్నారు .రిటైర్డ్ ఎంఇఓ శీతల వెంకటనారాయణ మాట్లాడుతూ పెన్షనర్లు విధిగా ఫోన్ నంబర్లు మార్చుకోవద్దని కోరారు .ఫోన్ నెంబర్ ట్రెజరీ లోను ఆధార్ లోను బ్యాంకు లోను ఒకే నెంబర్ ఉండటం వల్ల సమస్యలు ఉండవన్నారు .ఈ నెల 22 న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పెన్షనర్ల భవనానికి రానున్నారని తెలిపారు. సభ్యులు తప్పనిసరిగా ఆ రోజు రావాలని కోరారు. భవన పై అంతస్తుకు మంత్రి 2.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు .సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచండి



తణుకు - ప్రభాత వార్త :స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు పి.వాసు అధ్యక్షతన జరిగింది . జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతామని ప్రకటన చేశారని వాస్తవంగా మార్కెట్లో ఉన్న రేట్లకి ప్రభుత్వం పెంచుతున్న రేట్లకి సంబంధం లేదని చెప్పారు. మార్కెట్లో రేట్లు కు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పాలీసెట్ ,ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని అన్నారు.మార్చి నెల చివర వారంలో ఎస్ఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సమావేశాలు తణుకు పట్టణంలో నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు టి.ప్రసాద్, సహాయ కార్యదర్శి కె.మణికంఠ,ఎండి.జాన్,జిల్లా కమిటీ సభ్యులు సాయి,కృష్ణ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గోపాలస్వామి,మాధవ స్వామివార్ల కళ్యాణం మహోత్సవం





పెనుగొండ, మార్చి 2 ప్రభాతవార్త: పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామంలో వేంచేసియున్న ద్వారకాపురాధిసులు శ్రీ విజయ గోపాలస్వామి, జగన్మాతలు రుక్మిణి సత్యభామలను, మరియు వైకుంఠ పురాదీసులు శ్రీ మాధవ స్వామి, జగన్మాతలు శ్రీదేవి- భూదేవిలవార్ల కళ్యాణం బుధవారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీమాన్ ఖండవల్లి రామకృష్ణాచార్యులు, శ్రీమాన్ ఖండవల్లి హనుమంతు ఆచార్యులు ఆధ్వర్యంలో వైఖానస ఆగమన విధానముగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బలువు కేదారేశ్వరుడు, శ్రీమతి పద్మ దంపతులచే వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి స్వామివార్లకు విశేష అభిషేకాలు అమ్మవార్లకు కుంకుమార్చనలు, ధ్వజారోహణ, అంకురార్పణ, బలిహరణలు నిర్వహించారు. కల్యాణోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం రాత్రి శ్రీ స్వామివార్లను గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు ఆలయ కార్యనిర్వాహణాధికారి ముత్యాల సత్యనారాయణ కళ్యాణాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును గోప్యతతో వినియోగానికి ఏర్పాట్లు చేయండి : జేసీ అరుణ్




ప్రభాతవార్త-ఏలూరు : ఓటర్లు తమ ఓటుహక్కును గోప్యతతో వినియోగించుకునేలా ఎన్నికల పోలింగ్ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ అధికారి పి.అరుణ్ బాబు ఆదేశించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ అరుణ్ బాబు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియపై సిబ్బంది పూర్తి స్థాయిలో శిక్షణ పొంది ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా టేబుల్స్ ఏర్పాటు చేయాలనీ, ఓటరు తమ ఓటు హక్కును గోప్యతతో వినియోగించుకునేలా బ్యాలెట్ బాక్స్ ప్లాటుఫారం చుట్టూ ఎన్నికల నియమావళిలో సూచించిన విధంగా ఏర్పటు చేయాలన్నారు. పోలింగ్ ముందు రోజే పోలింగ్ మెటీరియల్ ను ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ సిబ్బంది తీసుకుని, పోలింగ్ స్టేషన్ కు చేరుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే పరిశీలించుకోవాలని, ఎన్నికల సమయంలో వెబ్ కాస్టింగ్ లో ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ అనంతరం పోలైన బ్యాలెట్ బాక్స్ లను వాటిని భద్రపరిచే కేంద్రాలకు తరలించి అక్కడ సిబ్బందికి అందించే వరకు పోలింగ్ సిబ్బందిదే బాధ్యతని జేసీ చెప్పారు. పోలింగ్ ప్రక్రియపై అందిస్తున్న శిక్షణను పూర్తిగా అర్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ విజయరాజు, ఆర్డీఓ లు పెంచల్ కిశోర్ , ఝాన్సీరాణి, డి.ఎస్.రాజు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బేటీ బచావో - బేటీ పఢావో నినాదాలు..

పెనుగొండ మార్చి 2 ప్రభాతవార్త: పెనుగొండ మండలం పెనుగొండ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్తేరు క్వీనీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్తేరు క్వీనీ మాట్లాడుతూ కడుపులో ఆడపిల్ల ఉంది అని తెలిస్తే కొంతమంది కడుపులోనే చంపేస్తున్నారు, పుట్టిన తర్వాత వయసుతో సంబంధం లేకుండా మానవ మృగాలు అత్యాచారం చేస్తున్నారు , చదువుకునే వయసులో విద్య చెప్పవలసిన ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు , ఇలా అడుగడుగునా ఆడపిల్లలను ఆట బొమ్మల కన్నా హీనంగా చూస్తున్నారు, ప్రపంచం అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్న ఆడవారికి మాత్రం రక్షణ లేదు , ఆడపిల్లలను రక్షించుకోవాలని ఆడవారికి కనీస గౌరవం ఇవ్వాలని అని ఆమె తెలిపారు, అంతేకాకుండా ఆడపిల్లలను చదివించాలని కూతురు అంటే టెన్షన్ కాదు పదిమంది కొడుకులతో సమానం, ఆడపిల్లలను విద్య వైపు ఒక చిన్న అడుగు వెయ్యనివ్వండి ఆమె దేశానికి గర్వకారణంగా నిలుస్తుంది, ఆడపిల్లను పాఠశాలకు పంపండి విద్యను ఆమె సాధనంగా మార్చుకుంటుంది,భ్రూణహత్యల నుండి వారిని రక్షించండి,ఆడబిడ్డను రక్షించండి, ఆడపిల్లను గౌరవించండి.బాలికలకు సమాన హక్కులు ఉన్నాయి వారిని రక్షించండి, "బేటీ బచావో, బేటీ పఢావో, ఇండియా కో స్వర్గ్ బనావో"ఆడపిల్లలను పుట్టకముందే చంపినట్లయితే ప్రపంచం త్వరలో కరువుతో చనిపోతుంది. "బేటీ బచావో, బేటీ పఢావో, ఇండియా కో ఏజ్ బాధావో"ఆడబిడ్డను రక్షించండి, మానవ జాతిని రక్షించండి.భారతదేశాన్ని అభివృద్ధి చేయడానికి ఆడపిల్లలను రక్షించండి మరియు ఆడపిల్లలను చదివించండి. ఆడపిల్లలే మానవ జాతికి మూలం.ఆడపిల్లలు,ఒక కుమార్తె రేపటి తల్లి, కాబట్టి ఆమెను ఎప్పుడూ చంపవద్దు.ఆడపిల్లని చంపితే రేపటి తల్లిని చంపేస్తారు. తల్లి కడుపులో ఉన్న ఆడపిల్లను చంపవద్దు,ఆమె ప్రపంచాన్ని చూడనివ్వండి.ఒక ఆడపిల్ల బ్రతకనివ్వండి మరియు ఊపిరి పీల్చుకోండి, అని నినాదాలు చేస్తూ పెనుగొండ నగరం వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పెనుగొండ నిర్మల సి.హెచ్.ఓ మరియు సిబ్బంది గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## హామీలు అమలు చేశామనటం హాస్యాస్పదం

తణుకు - ప్రభాత వార్త ::వైఎస్ఆర్సిపి అధికారం లోనికి వచ్చిన తర్వాత మేనిఫెస్టోలో 88.5 శాతం హామీలన్నీ అమలు చేశానని జగన్మోహన్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదంగా ఉందని టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చుక్కా సాయిబాబు అన్నారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో ఏ హామీలు నెరవేర్చారో చెప్పాలని కోరారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెచ్చారా అని ప్రశ్నించారు . సిపిఎస్ రద్దు హామీ ఏమైందని ప్రశ్నించారు . ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేసారా అన్నారు . పార్టీ సీనియర్ నాయకులు కాసగాని రామకృష్ణ, జట్టు బోయిన నాగేశ్వరరావు, మల్లిపూడిశివ, పొలగోరు రాజేష్, పితాని మోహన్ శివకృష్ణ, సాయిరాం, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంక్షేమానికి బేటీ బచావో-బేటీ పఢావో పథకం దోహదం : డిఎంహెచ్ ఓ ఆశ వెల్లడి

**ప్రభాతవార్త-ఏలూరు :** బేటీ బచావో బేటీ పఢావో (ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లలకు చదువు చెప్పండి) అనేది భారత దేశంలోని బాలికల సంక్షేమం కోసం వారి చదువుల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. డి.ఆశ తెలిపారు. గురువారం స్థానిక కస్తూరిభా నగరపాలక బాలికోన్నత పాఠశాల నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో%--%బేటీ పఢావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ డా. డి.ఆశ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలను రక్షించడం, ఆడపిల్లలను చదివించడం కోసం ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. ఆడపిల్ల మనుగడ మరియు భద్రతను నిర్ధారించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పథకం ఆడపిల్లల విద్యాభ్యాసానకి కూడా తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. గర్భిణి స్త్రీలకు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వెల్లడించడం చట్టప్రకారం నేరమని వీటిపై స్కానింగ్ సెంటర్లలో ప్రజలకు అవగాహన కల్పించడానికి పోస్టర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, స్కానింగ్ సెంటర్ల యాజమాన్యం చట్టాన్ని ఉల్లంఘించినట్లైతే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. ఈ పథకం పొందడానికి 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ఆడపిల్లలతో ఉన్న కుటుంబం, ఆడపిల్లల పేరుతో ఏ బ్యాంకులోనైనా సుకన్య సమృద్ధిఖాతా (ఎస్ఎస్ఎ) ఖాతాను తెరిపించాలని తెలిపారు. ఈ పథకానికి ఆడపిల్ల భారతీయురాలైయుండాలని చెప్పారు. ఎన్ సిడి మరియు ఆర్బిఎస్ కె ప్రాజెక్ట్ అధికారిణి డా. సిహెచ్ మానస మాట్లాడూ బేటీ బచావో%--%బేటీ పఢావో పథకం బాలికలకు ఒక వరం లాంటిదన్నారు. ఈ పథకంపై బాలికలు అవగాహన తెచ్చుకొని వారి తల్లిదండ్రులకు పథకం ప్రయోజనాలను వివరించి సుకన్య సమృద్ధి ఖాతా తెరిపించుకోవాలని తెలిపారు.

## ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణం



ద్వారకాతిరుమల ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయ ఉపఆలయమైన శేషాచల కొండపై కొలువైన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఆలయ అర్చకులు రాఘవస్వామి వేద పండితులు శివపార్వతుల కళ్యాణాన్ని వేద మంత్రాలతో నిర్వహించారు.ముందుగా ఆలయ పరిసరాలను శుభ్రపరిచి మామిడి తోరణాలు, అరటి బోధలు, విశేష పుష్ప మాలికలతో అలంకరణలు చేశారు.అనంతరం ముందుగా ఏర్పాటు చేసిన సింహాసనంపై శివ పార్వతిలను ఉంచి కళ్యాణ తంతును నిర్వహించారు. సుమూర్త సమయానికి జీల్లకర బెల్లం ధరించి మాంగల్య ధారణ చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాని వీక్షించారు.ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ క్రమంలో మెట్టపల్లి సురేష్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

## జయమంగళ వెంకట రమణకు ఎమ్మెల్సీ సీటు కేటాయించటం ఎంతో గర్వకారణం



కైకలూరు, మార్చి 2(ప్రభాతవార్త) రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారని,బీసీ సామాజిక వర్గానికి చెందిన జయమంగల వెంకట రమణ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేస్తూ కొల్లేటి ప్రజల పక్షపాతిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు మరోసారి తన చిత్తశుద్ధి ని చాటుకున్నారు అని మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు ఆళ్ల నాని అన్నారు. ఏలూరులోని మాజీ డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు ఆళ్ల నానిని కొల్లేరు నాయకులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే, తాజా ఎమ్మెల్సీ అభ్యర్థి జయ మంగళ వెంకట రమణ గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆళ్ల నాని మాట్లాడుతూ కొల్లేరులో ఉప్పుటేరు సమస్యను పరిష్కరిస్తూ "స్వచ్ఛ కొల్లేరు" దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సర్కారు చారిత్రాత్మక అడుగులు వేస్తుందని అన్నారు. కొల్లేరు వాసుల కష్టాలు తీర్చటంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో ఉన్నారని, కొల్లేరు ప్రజల ఉప్పునీటి సమస్య మొదలుకొని పేదల ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు సహా ప్రతి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆళ్ల నాని తెలిపారు. కొల్లేరువాసులకు ఎన్నో దశాబ్దాలుగా కలగా ఉన్న రెగ్యులేటర్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రీన్సిగ్నల్ ఇవ్వడంతో పనులు చకచకా జరుగుతున్నాయని అన్నారు. కైకలూరు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అభ్యర్థి జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ "కొల్లేటి ప్రాంతానికి చెందిన బీసీ నేతగా తనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆళ్ల నానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్ సిపి ని కొల్లేటి గ్రామాల్లో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో కైకలూరు నియోజకవర్గ వైఎస్సార్ సిపి నాయకులు కొండ బాబు తదితరులు పాల్గొన్నారు

## బిసి జన గణన పై ఉద్యమం తీవ్రతరం



అత్తిలి - ప్రభాత వార్త ::అత్తిలి మండల అత్తిలి గ్రామంలో లైన్స్ క్లబ్ హాల్ నందు బీసీ ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ జన గణన లో సమగ్ర కుల గణన అనే అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధి గా పాల్గొన్నా గూడూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన పై రౌండ్ టేబుల్ సమావేశం లో చర్చించి అన్ని బీసీ కులాలు,అన్ని రాష్ట్ర ల నాయకులను కలుపుకొని కేంద్ర మీద పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ, అత్తిలి మండల బీసీ సెల్ వ్యవస్థపాక అధ్యక్షులు వర్రీ శ్రీనివాస్, సెక్రటరీ పోలవరపు వెంకట సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చిటికన వెంకట్రావు, రంభ సూరిబాబు, దాసరి నాగరాజు, మన్యం దానయ్య, కోరిపల్లి హరి, కేతా నాగేశ్వరరావు, కసగాని చిన్న అబ్బులు, వివిధ మండలాల నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ఏసుబాబు కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే జయమంగళ పరామర్శ



మండవల్లి,మార్చి,2( ప్రభాత వార్త): మండవల్లి మండలంలోని మనుగులూరులంక గ్రామానికి చెందిన పొట్ల ఏసుబాబు కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గురువారం జరిగిన ఏసుబాబు సంతాపం సభలో ఆయన పాల్గొన్నారు. ఏసుబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో సయ్యపురాజు గుర్రాజు, మాజీ సర్పంచులు, పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## నాటు సారా అమ్ముతూ పట్టుపడ్డ గ్రామ వాలంటీర్

ద్వారక తిరుమల ప్రభాతవార్త : మండలంలోని సత్తాల పంచాయతీ సంగ్రగుంట గ్రామంలో నాటు సారా అమ్ముతూ పట్టుబడ్డ గ్రామ వాలంటీర్ పెండ్యాల రాము ను సెబ్ పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఈ నేపద్యంలోనే వాలంటరీ నుండి రెండు లీటర్ల నాటసార సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో ఆధారపరచగా 14 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని సబ్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు.

## రాముని మార్గాన్ని అనుసరించాలి

### - త్రిదండి రామానుజ జీయర్ స్వామి



నరసాపురం ప్రభాతవార్త : భగవంతుడినే కాదు భక్తులను కూడా గౌరవించాలి త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి అన్నారు. నర్సాపురం 7 వార్డులో కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలలో బాగంగా కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో గురు సహస్ర అవధాని కడిమిళ్ల వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి మాట్లాడారు. రామునితో పాటు ఆయన సోదరులు కూడా ధర్మాన్ని నిలబెట్టిన వారేనని అన్నారు. రాముని పూజించడం కాదు, ఆయన మార్గాన్ని అనుసరించాలన్నారు. ధర్మాన్ని ఆచరించకపోతే రాముడు ఎన్ని పూజలు చేసిన మెచ్చుకోరని అన్నారు. సత్యము, ధర్మం రెండు కల్లులాంటివని, రెండింటినీ జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు సమాజంలో చేస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కిలాంబి వెంకటాచార్యులు, వంగల వెంకటాచార్యులు, పేరాల మోహన్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి గుమ్మంపాడులో నరసింహస్వామివారి కల్యాణోత్సవాలు

అత్తిలి -ప్రభాత వార్త : అత్తిలి మండలం గుమ్మంపాడు శ్రీహరి ప్రహ్లాదపురం లో గల సుబ్రహ్మణ్యేశ్వర గోమాహాలక్ష్మి సమేత నారికేళ వరాహ లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం శుక్రవారం రాత్రి జరుగుతుందని ఆలయ ప్రతినిధి పూలవర్తి రవీంద్ర ఫణి గోపాల్ తెలిపారు .ఉదయం సుప్రభాత సేవ ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు .కల్యాణోత్సవాలు సందర్భంగా ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసారు .ఆలయ కమిటీ చైర్మన్ పులవర్తి గిరిజ అధ్యక్షుడు వెంకట రామ సుబ్రహ్మణ్యం , కార్యదర్శి పి . పూర్ణిమ కోశాధికారి రవీంద్ర ఫణిగోపాల్ , అర్చకుడు శ్రీహరి గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు .

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం బైనేరు 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు బైనేరు టౌన్ ఫీడర్ 33 11 కేవీ జంగారెడ్డిగూడెం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేఎం.అంబేద్కర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు, పెయింటింగ్, కొమ్మలు కటింగ్ జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని కేవీ ఫీడర్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఈఈ అంబేద్కర్ కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు టిడిపి మద్దతు



భీమవరం మార్చి 2 ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల స్థానికసంస్థల శాసనమండలి సభ్యుల ఎన్నికలలో ఏపీ పంచాయతీ ఛాంబర్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు ఉమ్మడి జిల్లాల తెలుగుదేశంపార్టీ మద్దతు తెలుపుతుందని ప.గో.జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి తెలిపారు. ఏలూరు టిడిపి కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక సంస్థల నిధులను దారిమళ్లించి అభివృద్ధిని నిర్వీరం చేస్తున్నందున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జడ్పీటీసీలు ఎంపీటీసీలు, ఎంపీపీలు, నగర కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్ఞతతో ఆలోచించి విజ్ఞావంతుడు స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఈనెల 13వతేదీన జరగనున్న స్థానికసంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి వీరవల్లి చంద్రశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించి శాసనమండలిసభకు పంపించాలని స్థానిక సంస్థల ఓటర మహాశయులను కోరారు. రాజమండ్రి పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కే.జోహార్ మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామ సీమలన్నీ అందకారంలోకి వెళ్లిపోయాయని అనేక సంస్థల నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేస్తున్న జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే టిడిపి మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి విజ్ఞాని ప్రజా సేవకుడు మాజీ ఎంపీపీ వీరవల్లి చంద్రశేఖర్ నకు అన్ని రాజకీయపార్టీలు మద్దతు తెలుపుతూ గెలిపించాలని మనవి చేశారు. ఈసమావేశంలో ఏలూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాజీ జెడ్పిటిసి కరణం పెద్దిరాజు రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం



పెనుమంట్ర, మార్చి-02, ప్రభాతవార్త: మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో వ్యవసాయంపై శిక్షణ మరియు సందర్శన కార్యక్రమం ఇంచార్జ్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీఛార్జ్ డాక్టర్ కె ఎం దక్షిణామూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి తణుకు డివిజన్. వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ సమన్వయకర్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ జిల్లాలో సాగుచేస్తున్న వరి పంట ప్రస్తుతం పిలకలు కట్టే దశలో ఉన్నదని తెలిపారు. చాలా ప్రాంతాలలో ఈ పంటపైన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత, కొన్ని చోట్ల బాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగుళ్ళ ఆశిస్తున్నట్టుగా గుర్తించడం జరిగిందని అన్నారు. బొండాల వంటి రకాలలో జింక్ ధాతు లోపం కూడా ఆసిస్తున్నట్టుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. కావునా మండల స్థాయి వ్యవసాయ అధికారులు తగిన సమయంలో రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చి అధిక దిగుబడులు సాధించడంలో సహాయపడాలని కోరారు. పంట పొలాలో అవసరానికి మించి రసాయన ఎరువులు వాడటం వల్ల మరియు ఆ పోషకాలతో కలిసిన నీరు డ్రైనేజ్ లలోనికి, పంట కాలువలలోనికి పోవడం వల్ల నీటి జాతికి చెందిన గుర్రపుడెక్క, తూటికాడ వంటి కలుపు కాలువలలో విపరీతంగా పెరిగిపోతున్నదని తెలిపారు. తదుపరి శ్రీ. రమేష్ వ్యవసాయ సహాయ సంచాలకులు, తణుకు డివిజన్ వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి డివిజన్ లోనూ దాదాపు 90 % విస్తీర్ణంలో దాళ్వా వరి నాట్లు పూర్తియినవి అని, బోర్ల కింద సాగుచేసే వరి పంట పూత దశల నుండి పాలుపోసుకునే దశలో ఉన్నదని తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో సుమారు 90% విస్తీర్ణంలో ఎం.టి.యు 1121 రకాన్ని సాగుచేసారని, మిగిలిన విస్తీర్ణం లో ఎం.టి.యు 1153, ఎం.టి.యు 6, ఎం.టి.యు 3626, పి.ఆర్. 126 మరియు ఎస్.ఎల్ 10 వంటి రకాలు సాగుచేయడం జరిగిందని తెలిపారు.. శాస్త్రవేత్తలు డా. ఎ. ఆనంద్ కుమార్, డా. ఎం. రామభద్ర రాజు, డా. ఎన్. శ్రీనివాసరావు తదితరులు ప్రస్తుతం వరి పంటలో చేపట్టవలసిన పురుగులు, తెగుళ్ళు మరియు ఎలుకల యాజమాన్యం వంటి అంశాలపై పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా.ఎం. వి. కృష్ణాజీ, ప్రధాన శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) వారు సమన్వయ కర్తగా వ్యవహరించి కార్యక్రమాన్ని ముందుకు

## దయచేసి వంతెన నిర్మించండి- దూరం తగ్గుతుంది

### రైతులు, ప్రజలు విన్నపం



టి. నరసాపురం, మార్చి-02, ప్రభాతవార్త: మండలంలోని ఏపీ గుంట పంచాయితీ శ్రీరామవరం గ్రామం మరియు టి. నర్సాపురం పంచాయతీ రుద్రకోట రాజు గూడెం గ్రామాలమధ్యలో ఉన్న ఎర్రకాల్వ పై చింతల రేవు (మద్ది కొయ్య రేవు ) వద్ద వంతెన నిర్మించాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు .వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీరామవరం గ్రామానికి చెందిన అనేకమంది రైతులకు ఎర్రకాలువ అవతల పొలాలు ఉండటంతో వర్షాకాలంలో అటువైపు వెళ్లలేక టీ నర్సాపురం మీదుగా చుట్టు తిరిగి పది కిలోమీటర్ల వరకు తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలుపుతున్నారు. అదే విధంగా ఏపీ గుంట పంచాయతీ కన్నప్పగూడెం బచ్చులేటి గూడెం, రామన్నగూడెం, తిరుమల దేవి పేట పంచాయతీ మల్లప్పగూడెం తదితర కోయ గ్రామాల ప్రజలు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి వారి కుటుంబాలకు చెందిన బంధువులను కలిసేందుకు జంగారెడ్డిగూడెం మీదుగా లేదా టి.నరసాపురం మీదుగా ప్రస్తుతం వెళ్లాల్సి వస్తుంది. ఇక్కడ వంతెన నిర్మిస్తే దూరం చాలా దగ్గరవుతుందనివారు అంటున్నారు .ఇక్కడ ఎర్ర కాల్వ పై వంతెన నిర్మించడం వల్ల మండలంలోని మర్రిగూడెం, లంకలపల్లి గట్టు గూడెం వంటి గిరిజన గ్రామాలకు దూరం తగ్గుతుందని వారు తెలుపుతున్నారు . అదేవిధంగా మక్కెన వారి గూడెం, అప్పలరాజు గూడెం, బండి వారి గూడెం గ్రామాలు శ్రీరామవరం గ్రామానికి చాలా దగ్గర అవుతాయని రైతులు అంటున్నారు .జీలుగుమిల్లి మండలం 20కిలోమీటర్ల పరిధిలోకి వచ్చేస్తుందని వారు పేర్కొంటున్నారు. అదే విధంగా వంతెన నిర్మాణంతో పాటు శ్రీరామవరం నుండి పుట్రేపు వరకు నాలుగు కిలోమీటర్లు చింతల రేవు మీదుగా గ్రావెల్ రోడ్డు నిర్మించాలని శ్రీరామవరం గ్రామానికి చెందిన రైతులు సహకార సంఘం అధ్యక్షులు కాల్నీడి సుబ్బారావు నులకాని నరసింహారావు ఉప్పల సుబ్బారావు నులగాని జగన్ రుద్రకోట రాజు గూడెం గ్రామానికి చెందిన అర్జసాగర్ గుల్లపూడి గంగాధరరావు తదితరులు ప్రభాతవార్తకు తెలిపారు. ప్రస్తుతం మట్టి రోడ్డు అయినప్పటికీని చింతల రేవు మీదుగా ప్రతినిత్యం వందలాదిమంది ప్రజలు తిరుగుతూనే ఉంటారని వారు పేర్కొంటున్నారు .ప్రభుత్వం స్పందించి చింతలరేవు వద్ద బ్రిడ్జి నిర్మించి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరచాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు .

## దాతృత్వానికి దర్శినికులు వేంకటపతి రాజు ..



భీమవరం మార్చి 2 ప్రభాతవార్త : దాతృత్వానికి దర్శినికులు మంతెన వేంకటపతిరాజు అని, తాను చేసిన దాతృత్వాన్ని మరొకరికి తెలియకుండా అనేక గ్రామాల్లో అనేక సంస్థలకు నిర్మాణాలకు భూ విరాళాలు ఇచ్చిన వెంకటపతిరాజు చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గుప్తాదాత వేంకటపతిరాజు జీవన యాత్ర పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. వేంకటపతి రాజు తక్కువ కాలం జీవించిన విద్య వైద్య ప్రకృతి వైద్య సహకార రంగం భుదానోద్యమంలకు భూ విరాళం అందించడం గొప్ప విశేషమని అన్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా వెంకటపతిరాజు ఆశయాలను అనుగుణంగా నడుచుకోవడం అభినందనీయమని అన్నారు. కుటుంబ సభ్యులు మంతెన రామ్ కుమార్ రాజు, ప్రముఖ పిల్లల వైద్యులు వెంపాడు రామకృష్ణంరాజు మాట్లాడుతూ వారి అడుగు జాడల్లో మా కుటుంబ సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, శ్వేత, వి రవికుమార్ రాజు, జి పెదబాబు, కే మేఘచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి జనసేన కృషి



ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 2, ప్రభాతవార్త : ప్రజాసమస్యలను పరిష్కరించడానికి జనసేన ముందుంటుందని ఆ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. ఉంగుటూరు శివారు శాటిపేటలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయాన్ని ధర్మరాజు దృష్టికి గ్రామానికి చెందిన జనసైనికులు సూరత్తుల అయ్యప్ప తీసుకెళ్ళడంతో గత 12 రోజులుగా లక్ష్మీనారాయణ ఫౌండేషన్ సౌజన్యంతో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ధర్మరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. జనసైనికులు ఈ కార్యక్రమానికి సహకరించారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మార్చి 9 నుండి ఉద్యమానికి సిద్ధం : ఏపీజేఏసి చైర్మన్ బొప్పరాజు వెల్లడి



**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 9వ తేదీ నుండి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమైనట్లు ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పెడచెవిన కారణంగా ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు. గురువారం ఏలూరు రెవిన్యూ భవన్ లో ఏలూరు/పశ్చిమగోదావరి జిల్లాల ఉద్యోగులను ఉద్యమానికి సిద్ధం చేసేందుకు జిల్లా, డివిజన్ స్థాయి అన్నీ శాఖల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారిరువురూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, రిటైర్డు కాంట్రాక్టు %ఽ% ఔట్ సోర్సింగు ఉద్యోగుల దీర్ఘకాలిక ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి గత ఏడాది ఫిబ్రవరి నెలలో 11వ పిఆర్సి అమలులో భాగంగా జరిగిన ఉద్యమం సందర్భంగా ముఖ్యమంత్రి జగన్, హామీల అమలుకై మంత్రివర్గ ఉపసంఘం అంగీకరించిన డిమాండ్లు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి తో జాప్యం చేస్తుందని విమర్శించారు. ఇందులో భాగంగానే మార్చి 9 నుండి ఏప్రిల్ 3 వరకు దశల వారిగా ఉద్యమానికి సిద్ధమై ఆందోళణ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. ఇది ప్రభుత్వానికి వ్యతిరేక పోరాటం కాదని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు సాదన కోసం చేపడుతున్న పోరాటమని వెంకటేశ్వర్లు, దామోదరరావులు చెప్పారు. ఈ ఉద్యమం వలన ప్రజలకు ఎటువంటీ అసౌకర్యం కలిగినా దానికి ఉద్యోగులు బాద్యులు కాదని, దీనికి పూర్తిగా ప్రభుత్వమే భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగులపై ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్యమే ఉద్యోగులు రోడ్డెక్కి ఉద్యమం చేపట్టడానికి ప్రధాన కారణమైందని అన్నారు. ఈ సందర్భంగా ఏపిపిటిడి (ఆర్టీసి) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఏపిజెఏసి అమరావతి మాజీ సెక్రటరీ జెనరల్ వైవీ.రావు అకాల మరణానికి చింతిస్తూ ఏలూరు జిల్లా ఆర్టీసి ఎంప్లాయిస్ నాయకులు ఏర్పాటుచేసిన సంతాపసభలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో ఏపీ జెఎసి అమరావతి ఏలూరు జిల్లా చైర్మన్ కే.రమేష్, ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు, పశ్చిమ గోదావరి జిల్లా చైర్మన్ ఎస్.శివ శంకర్, ప్రధాన కార్యదర్శి కె.ఫణికుమార్ ఏపిజెఏసి అమరావతి రాష్ట్ర నాయకులు యస్.మల్లేశ్వరరావు, ఎ.సాంబశివరావుతో పాటు అధిక సంఖ్యలో వివిధ డిపార్టుమెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సుందర రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం



పెనుమంట్ర, మార్చి-02, ప్రభాతవార్త: : మండలంలోని నెగ్గిపూడి గ్రామ వాస్తవ్యులు సుందరి రాజు భార్య సుందర దేవి అకాల మరణం చెందారు. వారికి అల్లం చిన్నబ్బాయి సత్యవతి గార్ల జ్ఞాపకార్థం వారి కుమారులు అల్లంబుల్లి రెడ్డి అల్లం భాస్కర్ రెడ్డి గారు వారికి 25 కేజీల బియ్యం నాలుగు వేల రూపాయల నగదు ఆర్థిక సహాయం చేసినారు. ఈ కార్యక్రమంలో కంబాల కుమార్ సత్తి పరమేశ్వర్ రెడ్డి సెక్యూరిటీ శంకరం గార్లు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వెళ్ళి పింఛన్ పంపిణీ



నిడమర్రు, మార్చి 2, ప్రభాతవార్త : నిడమర్రు మండలం అడవికొలను సచివాలయం-2 పరిధిలోని మోతే సత్యనారాయణ అనే వ్యక్తి పక్షవాతంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని తన కుమారుని వద్ద ఉంటున్నాడు. అతనికి మార్చి నెల పింఛన్‌ను వలంటీర్ శ్యామ్‌బాబు గురువారం హైదరాబాద్ వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా శ్యాంబాబు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## లోకేష్ అడుగులో అడుగు వేస్తూ పాదయాత్రలో పాల్గొన్న కుందుల



నిడదవోలు, మార్చి-2 ప్రభాతవార్త : రాష్ట్రంలో జగన్ పాలనకు చమర గీతం పాడాలని తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలనె జయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న పాదయాత్ర యువగళం లో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆయన అనుచరులు నారా లోకేష్ అడుగులో అడుగు వేస్తూ తమ మద్దతు సంఘీభావం తెలుపుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. నిడదవోలు నియోజకవర్గం నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్రకు వచ్చిన కుందుల సత్యనారాయణ బుధవారం నాడు గాదంకి టోల్ గేట్ వద్ద విడిది కేంద్రంలో లోకేష్ ను కలిసి అభినందించారు. అక్కడ నుండి ఆయనతో కలిసి నేంద్రగుంట, ఇర్రంగారి పల్లి వరకూ లోకేష్ వెంట పాదయాత్రలో కుందుల పాల్గొన్నారు. భోజన విరామ సమయంలో ఇర్రంగారిపల్లిలో లోకేష్ బస చేసిన బస్సులోకి వెళ్ళిన కుందుల ఆయనతో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. అనంతరం పాకాల మీదుగా గుమ్మడివారి ఇండ్లు వద్ద విడిది కేంద్రం వరకూ లోకేష్ వెంట పాదయాత్రలో కుందుల పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు వాకలపూడి వెంకటరత్నం మద్దుకూరి రాధా తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వాసుబాబు



ఉంగుటూరు (నిడమర్రు), మార్చి 2, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం రాచూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారిని గురువారం ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి, రుక్మిణీ సత్యభామ సమేత మాధవస్వామి కళ్యాణాలను నిర్వహించారు. తొలుత స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి కళ్యాణాలను తిలకించారు.

## కళాకారుడు మామిళ్ళపల్లి మృతి తీరని లోటు



టి.నరసాపురం, మార్చి- 02, ప్రభాతవార్త: మండలంలోని బొర్రంపాలెం గ్రామంలో గురువారం భజన కేసరి మామిళ్ళపల్లి సుబ్బారావు సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో మామిడిపల్లిసుబ్బారావు మృతి ఆయన శిష్యులకు తీరని లోటని ప్రముఖ బురకథ కళాకారులు వీరమల్ల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మామిళ్ళపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా భజన పాటలు, బుర్రకథ ఆలపించారు. సత్యనారాయణ మాట్లాడుతూ గురువు సుబ్బారావు ఎంతో ఓపికతో నేర్పుతో కళను అవపోషణ చేయడానికి కృషి చేసేవారన్నారు. జానపద కళలను బ్రతికించాలనే తపనతో వందలాది భజన బృందాలను బురకథ బృందాలను తయారుచేసిన ఘనత మామిళ్ళపల్లి కి దక్కుతుందన్నారు. గుంటూరు, మాచర్ల, గురుజివోలు, ద్వారకాతిరుమల, తిమ్మాపురం, జంగారెడ్డిగూడెం, చింతలపూడి ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు మామిళ్ళపల్లి కి నివాళులర్పిస్తూ గానాలాపన చేశారు . ఈ కార్యక్రమంలో కళాకారులు బచ్చు నందకుమార్ ఎల్ ఆర్ కృష్ణ బాబు, తిప్పర్తి వీర బ్రహ్మాచారి, షేక్ సుభాని, ఎడవల్లి కనకరావు, వీరమల్ల మధు, ఆచంట రాము, వెంకట్రావు, అంజయ్య, అనసూయమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరను సంహరించాలి



నిడదవోలు మార్చి 2 ప్రభాతవార్త : పెంచిన గ్యాస్ ధర 50రూ వెంటనే ఉపసంహరించు. కోవాలని సీపీఎం తూర్పు గోదావరి జిల్లా కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిడదవోలు పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాంబాబు మాట్లాడుతూ బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాత సిలెండర్ 400రూ నుండి 1150రూ కి చేరిందని వ్యాపారస్తులకు. 250రూ పెంచి ప్రజలపై మొయ్యలేని భారం వేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం సంపన్న వర్గాలప్రయోజనాలు కోసమే పనిచేస్తుందని, మోడీ ప్రభుత్వం 8ఏళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదని వెంటనే పెంచిన గ్యాస్ ధర రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %జూ% నాగరాజు ఎం రాము నల్లా దుర్గా ప్రసాద్ దాకే సతీష్ బాబ్జీ ప్రవీణ్ దీపు తది తరులు పాల్గొన్నారు.

## బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి



పెనుమంట్ర, మార్చి- 02, ప్రభాతవార్త: పెనుమంట్రలో వైఎస్ఆర్సిపి యువ నాయకుడు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పెనుమంట్ర వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షుడు తేతలి సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైస్సార్సీపీ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలుగ జరుపుకున్నారు. వృద్ధులుకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బైరెడ్డి సిధ్ధార్థ రెడ్డిని ఫాలో అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఆడప్లిలను చదివించాలి



గణపవరం మార్చి 2 ప్రభాతవార్త. : సమాజంలో ఆడపిల్లలను రక్షించాలని,చదివించాలని గణపవరం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.సంతోష్‌నాయుడు,డా.కిరణ్మయి అన్నారు.గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అదేశాలతో భేటి బచావో భేటి పడావో కార్యక్రం జరిగింది.ఆడపిల్లను చదివించు,రక్షించు అనే నినాదలతో ప్రభుత్వ హస్పటల్ నుండి పోలిస్‌స్టేషన్ వరకు ర్యాలి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ విల్సన్‌బాబు,శ్రీనివాస్,యోహన్,కృష్ణ,శ్రీను,ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా సువర్ణగుండం చెరువు పూడికతీత పనులు



గణపవరం మార్చి 2 ప్రభాతవార్త : గణపవరంలో సువర్ణగుండం చెరువు పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి.గణపవరం పట్టణానికి మంచినీరు అందించే సువర్ణగుండం చెరువులో పూడిక తీసి సుమారు 62 సం.రాల క్రితం 1960 సం.రంలో పూడిక తీసారని సమాచారం మరల ఇప్పుడు పూర్తి స్థాయిలో పూడికతీత పనులు చేస్తున్నారు.వెసవిలో మంచినీటి కోరతను తీర్చడానికి,ఈ పూడిక పూర్తి అయితే మంచినీటి సమస్య ఉండదు.ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) నియోజకవర్గంలో తాగునీటి అవసరాలు తీర్చడానికి మంచినీటి చెరువులు పూడిక పనులు చేయిస్తున్నారు.నియోజకవర్గంలో మంచినీటి అవసరాలకు పెద్దపీట వెస్తున్నారు.ఎమ్మెల్యే వాసుబాబు చొరవతో గణపవరం పట్టణంలో పైపులైన్ మర్చడానికి.నుతనంగా మంచినీటి ట్యాంకు నిర్మాణినికి సుమారు మూడు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించారు.సువర్ణగుండం చెరువు పూర్తి స్థాయిలో పూడిక తీసి వెస్తే మరో దశాబ్దం వరకు మంచినీటికి ఇబ్బందులు ఉండవు,హరిజన పేటలో ఉన్న చెరువును మంచినీటి చెరువు మర్చి ఓవర్‌హేడ్ ట్యాంకు నిర్మాణం చెపట్టనున్నారు.

## ఘనంగా సీతా సమేత శ్రీరామచంద్ర శిఖర ప్రతిష్టా మహోత్సవం



జీలుగుమిల్లి మార్చి-02, ప్రభాతవార్త: : మండలంలోని రాచన్న గూడెం గ్రామంలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర లక్ష్మణ ఆంజనేయ ద్వారపాలక జీవ ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నుల పండుగలా జరిగింది. ఫిబ్రవరి 27, 28, మార్చి-01వ తేదీ అనగా బుధవారం మంగళ తోరణం, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, స్వస్తి పుణ్యా వచనము, గ్రామోత్సవం, మండప దేవత హెూమాలు, చతుర్వేద పారాయణం, తీర్థ ప్రసాద వినియోగం, ప్రధాన దేవతల హెూమాలు, నీరాజన మంత్ర పుష్పాలు, సుప్రభాత సేవ, మంగళ వాయిద్య ఘోష, అదేవిధంగా శిఖర యంత్ర సహిత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అర్చకులు బ్రహ్మశ్రీ కోటి కన్యాదానం రవిచంద్ర ఆచార్య మరియు బ్రహ్మత్వ పర్యవేక్షణలో ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ మహోత్సవానికి పోలవరం మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు విచ్చేసారు. ఈ శిఖర మహోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరల పెరుగుదలపై భగ్గుమన్న ప్రజాసంఘాలు

**ప్రభాతవార్త-ఏలూరు :** కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ, అమిత్షాల ప్రభుత్వం 1వ తేదీ నుంచి గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గురువారం ఏలూరు నగరంలో ర్యాలీ, ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. గృహ వినియోగానికి గ్యాస్ సిలిండర్ పైన 50 రూపాయలు, కమర్షియల్ వినియోగానికి 350 రూపాయలు పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్యాస్ బండతో ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ మరియు ఇతర నిత్యావసర వస్తువులు ధరలు పెంచడం పట్ల మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఏలూరు ఫైర్ ఆఫీస్ సెంటర్ లో ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా, రాస్తా రోకో జరిపారు. వందలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు. వెంకటేశ్వరరావు (యు.వి), జిల్లా నాయకులు బద్దా వెంకట్రావు, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు కె.నానిలు మాట్లాడుతూ మోడీ-షాల ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని రకాల వస్తువుల ధరలు దారుణంగా పెంచారని విమర్శించారు. రోజురోజుకీ నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ మరియు నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగాయని విమర్శించారు. ఒక పక్క సామాన్యుల ఆదాయం సరిపోక కొనుగోలు శక్తి పడిపోతుంటే మరో ప్రక్క ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ వ్యక్తుల ఆస్తులు లక్షల కోట్లు పెరుగుతున్నాయని విమర్శించారు.

## వంట గ్యాస్ ధర పెంచే యోచన విరమించాలి




భీమవరం మార్చి 1 ప్రభాతవార్త : వంట గ్యాస్ సిలీండర్ ధర రూ 50 పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిని తక్షణం విరమించుకోవాలని, రద్దుచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడదుల చేశారు. వంట గ్యాస్ సబ్సిడిని మెల్ల మెల్లగా ఎత్తివేశారు. గ్యాస్ ధర మాత్రం పదిహేను రోజులకు ఒకసారి, నెలకొకసారి పెంచుకుంటూ ప్రస్తుతం 1250 చేశారు. ఇది చాలా దారునం వంట గ్యాస్ సామాన్య ప్రజలకే కాదు మధ్య తరగతి ప్రజలకూడా కొనుగోలు చేసే పరిస్థితిలేకుండా గ్యాస్ ధరను పెంచేసారు. ఒక పక్క నిత్యావసర వస్తువుల ధరలు, ఎరువుల ధరలు పెట్రోలు, డీజిల్ ధరలు, మందుల ధరలు ఈ విదంగా అన్ని ధరలు పెంచుకుంటూ సామాన్య, మద్యతరగతి ప్రజలుకు చాలా అన్యాయం చేస్తోందని బి. బలరాం అన్నారు. ఒక పక్క పేదలపై భారాలు మోపి మోడీగారు పేదల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం పట్టించుకుంటున్నాం ఇది అమృత కాలం అని మోసపూరితమైన మాటలు చెప్పుతున్నారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు.

## టిడిపిలో క్రమశిక్షణ కలిగిన వారికె పదవులు. -తోట సీతారామలక్ష్మి.



భీమవరం మార్చి 1 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీలో క్రమశిక్షణ కలిగి అంకితభావంతో పనిచేసే వారికి పదవులు లభిస్తాయని జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. జిల్లా టిడిపి కార్యాలయంలో భీమవరం పట్టణ తెలుగుదేశపార్టీ నూతన కార్యవర్గ కమిటీ ఎంపికకు నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ భీమవరం పట్టణ సమీప గ్రామాలు చినాఆమీరం రాయలం కొవ్వాడ అన్నవరం తాడేరు భీమవరం మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ కోర్టులో ఉన్నందున ప్రస్తుత 39 వార్డులకు నూతన కమిటీ ఎంపిక జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపికోసం నిబద్ధతతో కష్టించి పనిచేసే వారీని పట్టణ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ పట్టణ కమిటీ అధ్యక్ష స్థానాన్ని ఎక్కువమంది ఆశిస్తున్నందున 39 వార్డు అధ్యక్ష కార్యదర్శులు అధ్యక్షుడను ఎంపిక చేసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ కమిటీలో విలీన గ్రామాలలోని కార్యకర్తలను నాయకులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ కమిటీ కన్వీనర్గా తనకు సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ కమిటీ అధ్యక్ష స్థానానికి మద్దుల రాము చిరుకూరి రామకృష్ణచౌదరి చల్లబోయిన సుబ్బారావు కటికల పల్లారావు ఇందుకూరి సుబ్రహ్మన్యరాజు బొక్క సూరిబాబులు పోటీ చేయడంతో నియోజకవర్గ పరిశీలకుడు దాసరి ఆంజనేయులు 39 వార్డుల అధ్యక్ష కార్యదర్శుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని నివేదికను రాష్ట్ర పార్టీనకు పంపనున్నామని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ టిడిపి నాయకులు మైలాబత్తుల ఐజాక్ బాబు సయ్యద్ నసీమబేగం ఎండి షబీనా బి.పద్మ చల్లబోయిన సుబ్బారావు ఎద్దు ఏసుపాదం గుణపూడి తిరుపాల్ ఎండి నౌషద్ మెంటే గోపి కోంద్రు శ్రీనివాస్ పంతం వెంకటసతీష్ పామర్తి వెంకటరామయ్య కటికల పల్లారావు మద్దుల రాము చిరుకురి రామకృష్ణచౌదరి ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు బొక్క సూరిబాబు కముజు హరిబాబు కోళ్ల నాగబాబు 39 వార్డుల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అనర్థాలంటూ విద్యార్థులతో ర్యాలీ




భీమవరం మార్చి 1 ప్రభాతవార్త : వివాహ బంధం పవిత్రమైనదని, వయసు పరిధి లోపు వివాహాలు చేయడం అనార్థమని సంస్కార్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ అడపా సత్యవతి అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో సంస్కార్ విద్యార్థులతో బాల్య వివాహాలు అనర్థాలంటూ ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. సత్యవతి మాట్లాడుతూ 18 -21 ఏళ్లు నిండిన తరువాతనే వివాహాలని ఒక నిబంధన ఉందని, వాటిని అతిక్రమించి వివాహాలు జరపడం చట్టరీత్య నేరమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ వివాహ బంధ పవిత్రను తెలియని వయసులో వివాహాలు జరిపి వారి జీవితాలను తుంగలోకి తొక్కుతున్నారని, వందేళ్ల వివాహ పంట పండించెలా శాస్త్రం చెబుతుందని, బాల్య వివాహాలతో అటువంటి పవిత్రను పాడుచేయవద్దని అన్నారు. అనంతరం ర్యాలీ ప్రతిజ్ఞ విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి హెచ్ హేమలత, కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

## పందుల పందాలపై పోలీసులు దాడి



జీలుగుమిల్లి, మార్చి-01, ప్రభాతవార్త: మండలంలో పి రాజవరంలో జరిగిన పందుల పందాలపై జీలుగుమిల్లి పోలీసుల బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి నాలుగు పందులను, రూ.1670/- నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి.



ఉండి ,మార్చి1 ప్రభాతవార్త : ఎమ్మెల్యే రామరాజు . మండల పరిధిలోని ఉణుదుర్రు గ్రామం లో ఏం చేసియున్న శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట కార్యక్రమం లో రామరాజు బుధవారం పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ట చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉణుదుర్రు గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు వీర రాఘవులు ,పార్టీ సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవులపల్లిలో రోడ్డు ప్రమాదం - యువకుని మృతి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని దేవులపల్లి గ్రామం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వస్తున్న ఆర్టీసీ బస్సు జంగారెడ్డిగూడెం నుంచి కామవరపుకోట మోటారు సైకిల్పై వెళు ్తన్న ఇరువురిని ఢీకొంది. దీంతో వారికి గాయాలయ్యాయి. గాయపడిన ఆవుల వెంకన్నను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో తడికలపూడి సమీపంలో మృతి చెందాడు. మృతుడు చింతలపూడి పట్టణానికి చెందిన యువకుడు. చితల కొండలరావు గాయపడగా అతనిని జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సమాచారం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు మధ్యాహ్నం 3.30 గంటల నుంచి తమకు న్యాయం జరిగే వరకు నిరసన విరమించమని మృతదేహంతో ఆందోళన చేపట్టారు. జంగారెడ్డిగూడెం ఇన్ఛార్జ్ డీఎస్పీ కేవీ.సత్యనారాయణ ఏలూరు నుంచి, జంగారెడ్డిగూడెం సీఐ బాలసురేష్లు వచ్చి మృతుని కుటుంబ సభ్యులతో చర్చలు జరిపారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేశారు. సుమారు మూడు గంటలకు పైగా ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. బస్ డ్రైవర్ లక్కవరం పోలీస్ స్టేషన్లో లొంగిపాయాడు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆందోళనకారులు తెలిపారు. కాగా, మృతుడు ఏలూరులో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడని తెలిసింది.

## ఘనంగా సీతా సమేత శ్రీరామచంద్ర శిఖర ప్రతిష్టా మహోత్సవం



జీలుగుమిల్లి మార్చి-01, ప్రభాతవార్త:: మండలంలోని రాచన్న గూడెం గ్రామంలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్ర లక్ష్మణ ఆంజనేయ ద్వారపాలక జీవ ధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నుల పండుగలా జరిగింది. ఫిబ్రవరి 27, 28, మార్చి-01వ తేదీ అనగా బుధవారం మంగళ తోరణం, వేద స్వస్తి, విఘ్నేశ్వర పూజ, స్వస్తి పుణ్యా వచనము, గ్రామోత్సవం, మండప దేవత హోమాలు, చతుర్వేద పారాయణం, తీర్థ ప్రసాద వినియోగం, ప్రధాన దేవతల హోమాలు, నీరాజన మంత్ర పుష్పాలు, సుప్రభాత సేవ, మంగళ వాయిద్య ఘోష, అదేవిధంగా శిఖర యంత్ర సహిత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అర్చకులు బ్రహ్మశ్రీ కోటి కన్యాదానం రవిచంద్ర ఆచార్య మరియు బ్రహ్మత్వ పర్యవేక్షణలో ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవం అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ శిఖర మహోత్సవం సందర్భంగా వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదాపై ప్లీనరిలో తీర్మానం



గోపాలపురం మార్చి 01, (ప్రభాతవార్త): ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదాపై జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్లీనరిలో తీర్మానం చేయడం జరిగిందని పీసీసీ కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు తెలిపారు. చత్తీస్ఘడ్ రాష్ట్రంలోని నయా రాయ్పూర్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ విజయవంతమైందని గోపాలపురంలో విలేఖరులకు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీలతో పాటు రైతులు, యువత, మహిళా సాధికారతకు పలు కీలకమైన తీర్మానాలు ఆమోదించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చెయ్యాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు దిశా నిర్దేశం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 6 లక్షల వరకు రుణమాఫీ, పండించిన పంటకు గిట్టుబాటు ధర, రైతుల రుణాల రికవరీ విషయంలో ఎటువంటి కేసులు పెట్టకుండా చూడటం వంటివి విషయాలు కూడా తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చేందుకు విభజన చట్టంలోని హామీలను చేయడంతో పాటు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకెజీ, కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం చేస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేసారని సతీష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు మట్టపర్తి రామ్మోహన్ రావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గన్నిన రామానాయుడు, రాష్ట్ర ఎస్సి సెల్ కన్వీనర్ పిట్టా.రామారావు, సూరిబోయిన.సోమరాజు, పెండ్యాల పరమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## విజయదుర్గ ప్రతిష్టా కార్యక్రమంలో ఎం.పీ శ్రీధర్



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో బుధవారం జరిగిన విజయదుర్గమ్మవారి ప్రతిష్ఠా కార్యక్రమాల్లో ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్బాబు పాల్గొన్నారు. ఈయన ఆలయ నిర్మాణ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్రావులతో కూడిన కమిటి స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక వేత్త ఈమని శశికుమార్, ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమాలను వివరించారు. ఎం.పీ శ్రీధర్కు వేదాశీస్సులు అందించి, అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఎం.పీ వెంట స్థానిక వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శిగా పోతుల అన్నవరం

## సర్పంచ్ నుంచి ఏఎంసి ఛైర్మన్ వరకు...




తాడేపల్లిగూడెం,మార్చి02,ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం రూరల్ మండలం పెదతాడేపల్లి గ్రామ సర్పంచ్ పోతుల అన్నవరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. గత మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్న అన్నవరం అంచెలంచెలుగా ఎదిగారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ నుంచి జడ్పీటీసీ వరకు అనేక పదవులు నిర్వహించారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన నిర్వహించని పదవి అంటూ ఏదీ లేదు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే పదవి తర్వాత స్థానం పదవిగా గుర్తింపు పొందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి కూడా నిర్వర్తించారు. ఇంతవరకు రాజకీయాలలో ఓటమి ఎరుగని నాయకుడుగా గుర్తింపు పొందారు. 1995 లో పెదతాడేపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత పెదతాడేపల్లి నుంచి ఎమ్పీటీసీగా గెలిచి తాడేపల్లిగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పదవి నిర్వర్తించారు. అనంతరం తాడేపల్లిగూడెం మండలం నుంచి జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. ఇలా వరుసగా సర్పంచ్, ఎంపిపి, జడ్పీటీసీ పదవులు నిర్వహించిన అన్నవరం ఆ తర్వాత తాడేపల్లిగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా చేసారు. ఇలా రెండు దశాబ్దాల పాటు అధికారిక పదవుల్లో కొనసాగారు. అనంతరం ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తిరిగి మళ్లీ రెండోసారి పెదతాడేపల్లి గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్గా విజయం సాధించి ప్రస్తుతం ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఎంతో హెూరాహెూరీగా జరిగిన ఆ ఎన్నికల్లో సర్పంచ్గా అన్నవరం సాధించిన విజయం అందరి దృష్టిని ఆకర్షించింది. తాను ఏ పార్టీలో ఉన్నా క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అత్యంత కీలక నాయకుడుగా గుర్తింపు పొందడం పరిపాటి. తొలుత కాంగ్రెస్, తర్వాత బిజెపి, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. మూడు దశాబ్దాలుగా తాడేపల్లిగూడెం రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న పోతుల అన్నవరం ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు కావడం పట్ల పలువురు ఆయనను అభినందించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ఇన్ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు అనేకమంది పాల్గని అన్నవరాన్ని అభినందనలతో ముంచెత్తారు.

## శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు

### సామాన్యులకు పెనుబారంగా మారాయి టిడిపి

జీలుగుమిల్లి మార్చి-01, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి ఉత్సవాలు సామాన్యులకు పెనుబారంగా మారాయని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. బుధవారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ వేలాదిమంది భక్తుల హాజరు అవుతున్న ఈ ఉత్సవాల్లో జెయింట్ వీల్ నుండి కొలంబస్ వరకు అనేక రకాల యంత్రాల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేవని విమర్శించారు. కనీసం రూ.100/- లేనిదే ఏ యంత్రాన్ని ప్రజలు ఎక్కే పరిస్థితి లేదని వాపోయారు. ఈ యంత్రాల నిర్వాహకుల నుండి సుమారు 5 లక్షల రూపాయలు ఉత్సవ కమిటీ వసూలు చేయడం వల్లే వీటి ధరలు విపరీతంగా పెంచేసారని అన్నారు. ఉత్సవాలు దగ్గర ఉండి నిర్వహించాల్సిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు దరిదాపుల్లో కనిపించకపోవడం దారుణం అన్నారు. ఉత్సవాల పేరుతో కమిటీ చేస్తున్న అక్రమాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకంపల్లి సాయి, ఏలూరు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు మాజీ జడ్పిటిసి బాసిన రాజబాబు, పిసా కమిటీ ఛైర్మన్ మొడియం వెంకటకృష్ణ, టిడిపి నాయకులు పద్దం వెంకటకృష్ణ, మాజీ ఎంపీటీసీ చిర్రి వెంకటేశ్వరరావు, గారపాటి శ్రీను తదితరులు ఉన్నారు.

## రెడ్డి డాక్టర్ అంత్యక్రియలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మొట్టమొదటి ఎంబీబీఎస్ డాక్టర్గా సేవలందించి విజయవాడలో మృతి చెందిన డాక్టర్ జంగా బాబూరాజేంద్రప్రసాద్రెడ్డి అంత్యక్రియలు గురువారం రాజమహేంద్రవరంలోని గోదావరి నదీ తీరాన జరిగాయి. ఈయన ద్వితీయ కుమారుడు నారాయణరెడ్డి అమెరికా నుంచి రావడంతో అంత్యక్రియల కార్యక్రమం పూర్తయింది. పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి పలువురు నాయకులు డాక్టర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గురువారం పట్టణంలో జరిగిన రెడ్డి డాక్టర్ అంతిమ యాత్రలో పలువురు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## చంద్రబాబును కలిసిన అనిల్

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఏలూరు జిల్లా చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి ప్రయత్నిస్తున్న అనిల్ బొమ్మాజీ గురువారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్తో పాటు సినీ నిర్మాత అశ్వనిదత్ ఉన్నారు. అనిల్ పూర్వపు రాష్ట్ర సీనియర్ ఐఏఎస్ అధికారి బి.దానం కుమారుడు కావడం విశేషం.

## డిప్యూటీ సిఎం కొట్టు దంపతుల పెళ్లి రోజు వేడుక



తాడేపల్లిగూడెం,మార్చి02,ప్రభాతవార్త: స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతుల పెళ్లి రోజు వేడుక గురువారం జరిగింది. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంకా వివిధ రంగాలకు చెందిన పలువురు కొట్టు దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాల్లో పూజలు నిర్వహించారు. వారి నివాసంలో పార్టీ నాయకులు సమక్షంలో పెళ్లి రోజు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కర్రి భాస్కరరావు, గుండుబోగుల నాగు, వెలిశెట్టి నరేంద్రకుమార్, వెంకటేశ్వరరావు, సిర్రాపు శాంతకుమార్, పాలకోడేటి సురేష్, కోడే శ్రీను, బత్తిన గణేష్, పలువురు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు.

## హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి : బలిశెట్టి



తాడేపల్లిగూడెం,మార్చి02,ప్రభాతవార్త : మత మార్పిడితో హిందూ మతం నశించిపోతోందని, హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి ప్రతీ ఒక్క హిందువు కంకణబద్ధులు కావాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జి బలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కుంచనపల్లి ద్వారకానగర్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, లయన్స్ డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ కోన హనుమాన్బాబు, తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్ లను ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం భక్తులునుద్దేశించి బలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ దేశంలో హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవలసిన పరిస్థితులు రావడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేసారు. సనాతన సాంప్రదాయాలను, హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హిందూ ఆలయాల నిర్మాణానికి విరాళాల కోసం దాతలను అన్వేషించడం దురదృష్టకరమన్నారు. ద్వారకానగర్లో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి ప్రస్తుతానికి తన వంతుకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నానన్నారు. మున్ముందు ఆలయ నిర్మాణం పనులు పూర్తయ్యేవరకు తన సహకారం కొనసాగిస్తూనే ఉంటానని ప్రకటించారు. జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కోన శ్రీనివాసరావు కూడా తన వంతుకు ఆలయం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు. అన్న సమారాధనకు పూర్తి స్థాయిలో సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ దాసరి మల్లిఖార్జునరావు, కార్యదర్శి మర్రి జగదీష్, ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ ఆత్కూరి పవన్కుమార్, కార్యదర్శి తాతా నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గుండు గోపాలకృష్ణ, గ్రామ పెద్ద ఆత్కూరి కామేశ్వరరావు, మల్లిడి కనికిరెడ్డి, కాళ్ళ గోపీకృష్ణ తదితరులు పాల్గన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో వినూత్న ప్రతిభ




గోపాలపురం మార్చి 01, (ప్రభాతవార్త): విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో గోపాలపురం డా.బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన కె.వినూత్న అనే విద్యార్థిని మంచి ప్రతిభ కనబరిచనట్లు ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. సాఫ్ట్వేర్ పేషెంట్ మోనాటరింగ్ సిస్టం అనే విభాగాన్ని తయారు చేసి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 27, 28 తేదీలలో విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో వినూత్న మారల సాఫ్ట్ వేర్ పేషెంట్ మోనటరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో వినూత్న తృతీయ స్థానం పొంది బహుమతులు, ప్రశంస పత్రాలు అందుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థిని వినూత్నను ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీ చైతన్య లో సైన్స్ దినోత్సవ వేడుకలు.



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 28: చింతలపూడి లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. దీని పురస్కరించుకొని సైన్స్ ఎగ్జిబిషన్ విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా చింతలపూడి మండల ప్రెసిడెంట్ గౌరవనీయులైన డాక్టర్" బి రాంబాబు హాజరయ్యారు . సైన్స్ ఎక్స్పోలో ఆయన పిల్లలు చేసిన ప్రాజెక్టు వర్క్ లను వర్కింగ్ నమూనాలను మరియు సైన్స్ కృత్యాలను పరిశీలించి వాటిపై పిల్లలకు సైన్స్ పట్ల ఉన్న అవగాహనను అభినందించారు. .వీటిలో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను నివారణకు ఏర్పాట్లు, నీటి పొదుపు ,హైడ్రాలిక్ మిషన్లు, గుండెకు రక్తప్రసరణ, రసాయన మూలకాల నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆలోచన శక్తిని పెంచుకొని వైజ్ఞానిక వైఖరితో భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా మారాలని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కొనియాడారు . ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ మధుబాబు, ప్రైమరీ ఇన్చార్జ్ ఝాన్సీ మేడం ,ఏవో రవీంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పడమటిపాలెం గ్రామంలో జనసేన పాదయాత్ర బొమ్మిడి నాయకర్

మొగల్తూరు మార్చి 2 ప్రభాతవార్త : ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతున్నయా లేదా అని తీసుకోవలసిన బాధ్యత మనపై ఉందని రాష్ట్ర జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ మేరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో, నియోజకవర్గాల్లో మండలాల్లో భారీగా పాదయాత్ర నిర్వహించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదని అడిగి తెలుసుకుంటున్నారు మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ పరిధి పడమట పాలెం గ్రామంలో గురువారం నరసాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అభిమానులతో కలిసి గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ పొందుపరిచిన మేనిఫెస్టోను ప్రజలుకు నేరుగా అందించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల సరియైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాగునీరు సమస్య ఉందని గ్రామాల్లో దోమల బెడద ఎక్కువగా ఉందని కనీసం బ్లీచింగ్ కూడా చెల్లించకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రతి పేదవాళ్ళకి సొంత ఇల్లు కళ ఏమైందన్నారు జగన్ మోహన్ రెడ్డి పేదలకు ఎన్ని గృహాలు నిర్మించారని చెప్పాలన్నారు రాష్ట్రంలో ఉన్న టిడ్కో ఇల్లు ఇప్పటివరకు పేదలకు ఎందుకు ఇవ్వలేదు సమాధానం చెప్పాలన్నారు రానున్న రోజుల్లో వైయస్సార్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వైఎస్ఆర్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దూది బాబు, ఆకన, చంద్రశేఖ,గోపికృష్ణ, వాతాడి కనకరాజు, నిప్పులేటి తారకరామారావు, గజ్జరపు మురళి, ఉప్పులూరి రాంబాబు, లక్కు బాబి, కూనపరెడ్డి రామకృష్ణ, అయితం చిన్ని, దాసరి నాగరాజు, కత్తుల యుగంధర్, అందే కొండ, కొత్తపల్లి కోటేశ్వరరావు , మాదిరెడ్డి బాలాజీ గురుజు తాతాజీ, పులపర్తి రాంబాబు, కొండేటి తాతాజీ, అడబాల సత్యనారాయణ, నల్లి నాగరాజు రామకోటి జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాదయాత్రలు పాల్గొన్నారు